ప్రజాశక్తి

Vol. 1, no. 280

(Sept. 15, 1946)

బెజవాడ, 1946

Record no. 683

Prajāśakti

Vol. 1, no. 280

(Sept. 15, 1946)

Bejavāḍa, 1946

Record no. 683

Regd. No 4486

16 పెజీలు 3 అణాలు

ప్రజాశక్తి

కమ్యూనిస్టు దిన పత్రిక

సంపుటి 1] బెజవాడ 15-9-46 ఆదివారం [సంచిక 280

ఎస్. ఐ. రైల్వే సమ్మెను భగ్నంచేయడానికి

ప్రధాని ఉపన్యాసం బాగ ఉపయోగిస్తూంది

(మావిలేఖరి)

మద్రాసు, సెప్టెంబరు 13

అసెంబ్లీలో మద్రాసు ప్రధాని పోలీసు చర్యలను సమర్థించాక గోల్డెన్‌రాక్ వాటీ పరిపాలనా పద్ధతుల్ని చవిచూస్తూంది. మలబారు పోలీసులు లారీలలో దొంగకూలీలను పెట్టుకుని కార్మికుల పేటలో యింటింటికి వెళ్ళి, పనిలోకిరావడానికి నిరాకరించినవారిని బాదకొట్టడం ప్రారంభించారు. ఇంట్లో వున్న భార్య, బిడ్డల, తల్లి-దండ్రుల ఎదుట ఈవిధంగా హింసించి, వారివేపునుంచికూడా వత్తిడి తేవడానికై, కార్మికుల్ని నడివీధులలోనే కొట్టసాగారు. కన్నన్‌లాంటి స్థానిక కాంగ్రెస్ నాయకులు స్వచ్ఛందమైన ఖద్దరుదుస్తులు, టోపీలు కాంగ్రెసు బాడ్జీలు తగిలించి నీచాతినీచమైన ఈ కార్యక్రమంలో పోలీసులకు పూర్తి సహాయం ఇస్తూన్నారు. యూనియన్‌లో పనిచేసే వారిని వెతికిచూపడం, దగ్గరవుండి కొట్టించడం, అరెస్టుచేసినవారినికొట్టి, మొగానవుమ్మి వేయడంలాంటి నీచకార్యాలకు కూడా వారు వెనుదియ్యడంలేదు.

రైల్వే మానేజిమెంటు కార్మికులు పనిలోకి రావలసిన తేదీని 4 నుంచి 12 కి మార్చారు. ఆనాడుపనిలోనికి రాని కూలీలను ఇళ్ళలోనుంచితొలగించివేస్తామనీ. సామాన్లు వీధిలో పారవేస్తామనీ ప్రతి అరగంటకి టమ టమా వేయిస్తున్నారు. జవహర్లాల్ ప్రభుత్వం ఏర్పడ్డాక రైల్వేబోర్డు ఇచ్చిన ప్రకటనను, ప్రకాశంగారి అసెంబ్లీ వుపన్యాసమును, బాగా ఉపయోగించుకొని హారిసన్ ఎటువంటి క్రౌర్యాలకూ వెనుదియ్యడంలేదు. కాథలిక్ మతబోధకులను కార్మిక పేటలలోనికి పంపి 12 తేదీన పనిలోనికి రాని క్రిస్టియను కూలీలను ప్రార్థనలకై చర్చిలలోనికి రానివ్వమని ప్రచారంచేయిస్తూన్నారు.

కార్మికులను బలవంతంగా పనులలోకి రప్పించడానికై బహూశా నాజీలు ఇంతకంటె ఘోర పద్ధతులను అవలంబించి వుండరు.

సమ్మె దారులపై పోలీసులు అవలంబిస్తూన్న దారుణ నిర్బంధ విధానంవల్ల, ప్రకాశం మంత్రివర్గం జనరల్ మేనేజరుకు ఇచ్చే సహాయంవల్ల, కాంగ్రెసు నాయకుల సమ్మె వ్యతిరేక పంధావల్ల, కార్మికులు బలవంతంగా పనులలో ప్రవేశించవలసివస్తోంది. ఇంత భయోత్పాతాన్ని కూడా ధిక్కరించి 5000 మందిలో 1500 మందికి పైగా వర్కుషాపుకు పోకుండా విలబడి వున్నారు.

సమ్మెనిధికి వైమానికుల విరాళం

మద్రాసు, సెప్టెంబరు 12

ముప్పయిఐదు మంది భారత వైమానికులు యస్. ఐ. ఆర్. సమ్మెనిధికి రు. 83-13-0 విరాళం పంపుతూ, తమిళనాడు కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శికి ఒకలేఖ పంపారు.

"కార్మిక వర్గంలోవచ్చిన బ్రహ్మాండమైన విప్లవ చైతన్యాన్ని అణచివేయడానికి, భారత కార్మికోద్యమంలోనూ, అఖిలభారత రైల్వే కార్మికోద్యమంలోనూ బలిష్ఠమైన, యస్. ఐ. రైల్వే కార్మికవర్గంపై సామ్రాజ్యవాదులు దాడి ప్రారంభించారు. ఈ పన్నాగాన్ని ప్రజామంత్రివర్గం ప్రోత్సహించడం విచారించవలసిన విషయం" అని భారత వైమానికులు తమలేఖలో వ్రాశారు.

సామ్రాజ్యవాదుల కుట్రను భగ్నంచేసి యస్. ఐ. ఆర్. కార్మికులు విజయం పొందడానికి, సామ్రాజ్యవాదవ్యతిరేకులైనప్రబలందరూతోడ్పడాలనీ, నారివీరోచిత పోరాటానికి భారతీయ వైమానికు లందరూ తమలాగే తోడ్పడాలనీ యీ లేఖలో విజ్ఞప్తి చేశారు.

మధ్యవర్తి పరిష్కారానికి వదలండి

కార్మికనాయకుల విజ్ఞప్తి

బొంబాయి, సెప్టెంబరు 12

డి. ఎస్. వైద్య (జి. ఐ. పి. రైల్వే యూనియను ఉపాధ్యక్షులు). టి. ఎ. ఎస్. స్వామి (బి. బి. సి. ఐ. యూనియన్ సహాయ కార్యదర్శి), శివవిశాలసింగ్ (బి. బి. సి. ఐ. యూనియన్ తాత్కాలికాధ్యక్షుడు) ఘోగ్లే (గిర్నికాంగార్ యూనియన్ అధ్యక్షులు), పాట్కర్ (గిర్నికాంగార్ యూనియన్ కార్యదర్శి) గార్లు అసఫాలీకి తంతిపంపారు. దానిలో ఎస్. ఐ. ఆర్. సమ్మెవల్ల ఏర్పడిన పరిస్థితులను వివరించారు.

"చెప్పుడు మాటలకు మోసపోవద్దు. ఇతర మార్గాలన్నీ విఫలమైనాకనే కార్మికులు సమ్మె చేయవలసివచ్చింది" అని, తగాయిదాను మధ్యవర్తిపరిష్కారానికి పెట్టమని కోరారు.

'సమ్మెకమిటీని ఆలోచించ నివ్వండి'

అసఫాలీకి గురుస్వామి తంతి

మద్రాసు, సెప్టెంబరు 13

అఖిలభారత రైల్వేమెన్స్ ఫెడరేష్ కార్యదర్శి ఎస్. గురుస్వామి; తాత్కాలిక ప్రభుత్వంలో రహదారిశాఖామంత్రి అసఫాలీకి ఈ దిగువ తంతి పంపారు.

"మీసలహాను ఆలోచించే అవకాశం ఎస్. ఐ. ఆర్. సమ్మెకమిటీకి ఇచ్చేటట్లుగా రాష్ట్రప్రభుత్వానికి సలహాఇవ్వండి. వారిలో చాలామంది డిటెయిన్ చేయబడివున్నారు."

సమ్మె కమిటీని విడుదల చేస్తారా?

మద్రాసు, సెప్టెంబరు 14

గురుస్వామిగారి కోరికపై అసఫాలీ మద్రాసు ప్రధానితోనిన్న టెలిఫోనులోమాట్లాడారు. గురుస్వామిగారు కూడా మద్రాసు ప్రధానిని కలుసుకున్నారు.

ఈ సంభాషణల ఫలితంగా అరెస్టయిన సమ్మె కమిటీ సభ్యుల్ని విడుదలచేస్తూ ఇతర సభ్యులపై వారంట్లు రద్దుచేస్తూ మద్రాసు ప్రభుత్వం ఈ వేళ మధ్యాహ్నం ఉత్తరువులు జారీచేయవచ్చునని తెలుస్తూంది.

అసోసియేటెడ్ ప్రెస్ విలేఖరితో మాట్లాడుతూ గురుస్వామిగారు సోమవారం - బుధవారం లోపున సమ్మె పరిష్కారం అవుతుందనే విశ్వాసం వెలిబుచ్చారు.

★

నైజాం రైల్వే కార్మికుల సానుభూతి

సికింద్రాబాద్, సెప్టెంబరు 11

నైజాంస్టేట్ రైల్వే పనివారి సంఘం యొక్క కేంద్ర కార్యనిర్వాహక సమితి నేడు సమావేశమై ఎస్. ఐ. ఆర్. కార్మికులు సాగిస్తూన్న పోరాటం ఎడ సానుభూతి తెలిపారు. సమ్మె పరిష్కారానికై వెంటనే పూనుకోవలసిందని తాత్కాలిక కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

యు. పి. కాంగ్రెసు నాయకుని అరెస్టు

ప్రధానికి కాంగ్రెసు అధ్యక్షుని జాబు

లక్నో, సెప్టెంబరు 13

మునిసిపల్ కార్మికుల సమ్మె సందర్భములో అరెస్టుచేయబడిన శిబన్‌లాల్ సాక్సెనా (యు. పి. రాష్ట్ర కాంగ్రెసు కమిటీ సభ్యుడు) గారి విషయమై రాష్ట్ర కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు దామోదర స్వరూప్‌సేత్ ప్రధాని గోవింద వల్లభపంతుకు ఒక జాబు వ్రాశారు. సాక్సెనా చర్యలు ఆక్షేపణీయ మనుకుంటే క్రిందటి రాష్ట్ర కాంగ్రెసు కమిటీ సమావేశంలోనే ఆయనపై ఆరోపణలు తెలియజేసి యుండవలసిందని ఆ లేఖలో వ్రాశారు. లేదా రాష్ట్ర కాంగ్రెసు కమిటీ అధ్యక్ష, కార్యదర్శులకు తెలియజేస్తే బాగుండేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికీ, రాష్ట్రకాంగ్రెసు కమిటీకి మధ్య సహకార భావం పెంపొందడానికి ఇది మార్గం అని సూచించారు ఇది ప్రధాన పాలనీకి సంబంధించిన సమస్య అనికూడా ఆ లేఖలో వ్రాశారు.

వజీరిస్తాన్ సమస్య

పరిష్కారానికి నెహ్రూ యత్నం

ఢిల్లీ, సెప్టెంబరు 13

వజీరిస్తాన్‌లో బాంబుప్రయోగాలు ఆగిపోయినతర్వాత, అక్కడి ప్రజలపట్ల అవలంబించవలసిన పద్ధతులు సంతృప్తికరంగా ఉంటడానికి, ఎట్టిపాలసీ అవలంబిస్తే బాగుంటుందో ప్రస్తుత ఇండియా ప్రభుత్వం ఆలోచిస్తూంది. ప్రజలసహకారం పొందడానికికూడా ఆలోచనలు జరుగుతున్నాయి.

పండిట్ నెహ్రూ, ఆయన సహచరులు వజీరిస్తాన్ సమస్యను పర్యావలోకనంచేసిన ఫలితంగా, కొత్తపాలసీయొక్క అవసరం ప్రాధాన్యత వహిస్తోంది.

షాబీఖేల్ అనే తెగమీద ఆగస్టు 1వ తేదీని బాంబుప్రయోగం ప్రారంభమైంది. కొన్ని గ్రామాలు పూర్తిగా నాశనమైనట్లు తెలుస్తోంది. కాని, నలుగురైదుగురుకంటె ఎక్కువ మరణించలేదట. ఈ వివరాలు సెప్టెంబరునెల ప్రారంభంలోనే బయటపడ్డాయి. వెంటనే, సంతృప్తికరమైనపద్ధతిలో బాంబు ప్రయోగాలను ఆపుచేసేటందుకు ప్రయత్నాలు ప్రారంభమయాయి. (తాత్కాలిక ప్రభుత్వం సెప్టెంబరు 2 న అధికారం స్వీకరించింది) ఇప్పుడు బాంబు ప్రయోగాలు పూర్తిగా ఆగిపోయాయి.

కొద్దిరోజుల్లోనే, కొత్తప్రభుత్వం వజీరిస్తాన్ సమస్యను పరిష్కరిస్తుందనితెలుస్తోంది.

అబ్దుల్లా కేసు అప్పీలు

వెంటనేచేయమని నెహ్రూసలహా

ఢిల్లీ, సెప్టెంబరు 13

కాశ్మీర్ ప్రజానాయకుడైనషేక్ అబ్దుల్లాకు 3 సం. కఠినశిక్ష, రు. 1500 జుల్మానా విధించినవిషయమై అబ్దుల్లా వకీలు పండిత నెహ్రూకు టెలిగ్రాం ఇస్తూ, సలహాయివ్వవలసిందని కోరాడు. నెహ్రూ ఆయనకు యీ క్రింది టెలిగ్రాం ఇచ్చాడు:

"మీ టెలిగ్రాం అందింది. వెంటనే కేసు అప్పీలుచేయండి. ప్రస్తుతం అబ్దుల్లా ఎక్కడ నిర్బంధించబడి ఉన్నారో నాకు తెలియజేయండి. ఆయన భార్యకు నా అభివందన లందజేయండి. ఆందోళనపడవద్దని ఆమెకు చెప్పండి"

స్వాతంత్ర్య సమరంలో ఒక సాధనంగా ఉండాలి!

తాత్కాలిక ప్రభుత్వాన్ని గూర్చి జయప్రకాశ్

పాట్నా, సెప్టెంబరు 13

కాంగ్రెసు సోషలిస్టుపార్టీ నాయకుడు, జయప్రకాశ నారాయణ పత్రికా విలేఖరులతో క్రింది విధంగా చెప్పారు.

"కేంద్రంలో ఇప్పుడు తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడిందంటే, దాని అర్థం, స్వాతంత్ర్య పోరాటం అఖరైపోయిందని కాదు. అట్టి పోరాటానికి దేశాన్ని తయారు చేయడమే ఇప్పటికి కాంగ్రెసుయొక్క ప్రధాన కర్తవ్యం. మేము బ్రిటిష్ ప్రణాళికను వ్యతిరేకించిన మాటనిజమే. కాని, కాంగ్రెసు ఒకనిర్ణయం చేసి తాత్కాలిక ప్రభుత్వంలో ప్రవేశించిన తర్వాత, దానికి మేము అటంకాలు పెట్టము. స్వాతంత్ర్యసంపాదనకై కాంగ్రెసు అవలంబించే పాలసీని బలపరచడమే మావిధి.

తాత్కాలిక ప్రభుత్వం పెద్దమార్పులు తీసుకురాలేదు

"దేశంలో ఆహార సమస్య, బట్టల సమస్య క్లిష్టరూపం దాల్చినమాట నిజమే. కాని, వెన్వెంటనే తాత్కాలిక ప్రభుత్వం యీసమస్యలను పరిష్కరించడంలో పెద్ద మార్పులుతీసుకొస్తుందని ఆశించడం పొరబాటు. దేశంయొక్క ఆర్థికవ్యవస్థలోతీవ్రమైన మార్పులు రానిదే, ప్రజలకు తగిన సౌకర్యాలు చేయడం సాధ్యంకాదు. అట్టి మార్పులు తీసుకురావడానికి తగిన అధికారం, శక్తి తాత్కాలిక ప్రభుత్వానికిలేవు. నాఅభిప్రాయం ఏమంటే, తాత్కాలిక ప్రభుత్వం యొక్క ప్రధానకర్తవ్యం పరిపాలనను బాగచక్కంగా నిర్వహించడంకాదు; ప్రజలకు సౌకర్యాలు చేయడమూకాదు. దేశాన్ని బ్రిటిష్ పాలకవర్గంనుంచి విముక్తిచేయడమే దాని ప్రధాన కర్తవ్యం. స్వాతంత్ర్య పోరాటంలో అదొక సాధనంగా వినియోగపడాలి. ఇంకా స్పష్టంగా చెప్పాలంటే, ఒక సంవత్సరం తర్వాత మన ఆహారసమస్య ఇలాగే ఉన్నప్పటికీ, బ్రిటిష్ పైప్రాబల్యముయొక్క పెత్తనం పూర్తిగా నిర్మూలనమైతే. ప్రభుత్వం తనవిధిని నెరవేర్చినట్లే నేను భావిస్తాను."

ముస్లింలీగు సామ్రాజ్యవాదుల చేతుల్లో సాధనం

మత సమస్యను గూర్చి జయప్రకాశ్ యిలా చెప్పారు:

"నేడు దేశాన్ని ఎదుర్కొంటూన్న మత సమస్య కేవలం మతసమస్యమాత్రమేకాదు. బ్రిటిష్ సామ్రాజ్యవాదులు భారతస్వాతంత్ర్య సాధనకు అడ్డుతగలడంకోసం అబద్ధ ప్రయత్నంచేస్తున్నారు. ఆ ప్రయత్నంలో జిన్నాను, ముస్లింలీగును ఒక సాధనంగా ఉపయోగించు కుంటున్నారు. నిజాయితీగల ఏవ్యక్తిఅయినా జిన్నాస్థానంలో ఉంటే, చాలాకాలం క్రితమే అతడు కాంగ్రెసులో రాజీ చేసుకొని యుండేవాడు. కాని, జిన్నాకు కావలసింది రాజీకాదు. భారతదేశానికి స్వాతంత్ర్యం లభించకుండా చేయడానికి చర్చిల్ మొదలు అతడు ప్రోత్సాహం వహిస్తున్నారు. ఇన్నాళ్ళూ అతడు బ్రిటిష్ పాలకవర్గంమీద ఎట్టిపోరాటం ప్రకటించలేదు. ఇప్పుడు స్వరాజ్యంఅతిసమీపానికి వచ్చింది. వెంటనే జిన్నా, హత్యలు దోపిడు జరుగుతాయని బెదరిస్తున్నాడు.

"ఐతే, జిన్నాగాని, చర్చిల్‌గాని మన స్వాతంత్ర్య పోరాటాన్ని అడ్డుకోజాలరు.

ప్రజల శ్రేయస్సుకు వ్యతిరేకమైన దొమ్మిలను, కొట్లాటలను అణచడానికి కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు అతి కఠినమైన చర్యలు తీసుకోవలసియుంది. కాని, మహమ్మదీయ ప్రజలు కోరే న్యాయమైన వాంఛలను కాంగ్రెసు తీర్చాలి. ముస్లిం ప్రజా సామాన్యంతో కాంగ్రెసు సన్నిహిత సంబంధం పెట్టుకొని, వారికి తన పాలసీని బోధించడం అవసరం."

వర్కింగ్ కమిటీ సభ్యత్వం

కాంగ్రెసు వర్కింగ్ కమిటీలో తాను ఎందుకు చేరడాని కంగీకరించాడో చెబుతూ, జయప్రకాశ్ ఇలా అన్నాడు.

"కాంగ్రెసుసంస్థలో ఐక్యతఅవసరం అనే విషయాన్ని ఋజువు చేయడానికే, నేను వర్కింగ్ కమిటీ సభ్యత్వాన్ని అంగీకరించాను. కాంగ్రెస్ ఈరోజున అతి క్లిష్టమైన పరిస్థితుల నెదుర్కోవలసివచ్చింది. కాంగ్రెస్ వాదులలో ఎన్ని విభేదాలున్నా, అంతా కలిసి ఈ క్లిష్టపరిస్థితుల్లో పని చేయడం అవసరం. అంతేగాక, వర్కింగ్ కమిటీలో సభ్యులుగా వున్న ముఖ్యులందరు తాత్కాలిక ప్రభుత్వంలో చేరారు. కాంగ్రెస్‌సంస్థయొక్క విప్లవ కార్యక్రమాన్ని నొక్కిచెప్పడంకోసం వర్కింగ్ కమిటీలో చేరడం ఉపయోగకరమని భావించాను"

సోవియటు రష్యాకు లీగురాయబారం

కరాచీ, సెప్టెంబరు 13

పాకిస్తాన్ వాంఛను ప్రచారంచేసి సోవియట్ ప్రజల సహాయాన్ని సంపాదించేటందుకై, సోవియట్ రష్యాకు లీగు రాయబారాన్ని పంపాలని సింధు రాష్ట్రీ ముస్లింలీగు ఒకతీర్మానం చేసింది. ఈరోజు ఈతీర్మానాన్ని విలేఖరుల సభలో వివరిస్తూ, రాష్ట్రీ లీగు కార్యదర్శి ఇలా చెప్పాడు. "రష్యన్ ఆశయాలు, భారత ముస్లిములలో ఇటీవల చాల ప్రచలితమయ్యాయి. ముస్లిముల్లో క్రమంగా సోషలిస్టు దృక్పథం వ్యాపిస్తోంది."

ప్రజాస్వామ్య రీత్యా సమస్యల పరిష్కారం

సోవియట్ వాంఛిస్తుందనిడాంగే

పూనా, సెప్టెంబరు 11

రష్యాకు లీగు రాయబారం పంపే విషయమై. కమ్యూనిస్టుపార్టీ నాయకుడు కామ్రేడ్ డాంగే ఇలా ప్రకటించాడు.

"సోవియట్‌రష్యాలో. ముస్లిములు ఎలా ముస్లిం భూస్వాములను తొలగించివేశారో చూస్తే లీగురాయబారులు చాలా తెలుసుకోవచ్చు. అలాకాక కేవలం పాకిస్తాన్ ఆశయాన్ని ప్రచారం చేసేందుకే అయితే సోవియటురష్యాకు వెళ్ళనక్కరలేదు."

"భారతదేశం తొలుత స్వతంత్రం కావాలని, తర్వాత దేశీయసమస్యలు ప్రజాస్వామ్య పద్ధతిలో స్వయంనిర్ణయసూత్రంపైపరిష్కారం కావాలని సోవియటు ప్రజల అభిప్రాయం. ఇప్పుడు లీగు అనుసరిస్తున్న విధానం. స్వయంనిర్ణయాన్ని గాని, ప్రజాస్వామ్యాన్ని గాని, అంగీకరించడంలేదు పైగా ఈవిధానం బ్రిటిష్ వారిని సానందపెందుకు తగినది కాదు. అనవసరంగా లీగునాయకులు. సోవియట్ పేరును ఈతగాదాలోకి లాగుతున్నారు."

బొంబాయి మతకలహాలలో

కార్మికులు ప్రదర్శిస్తూన్న సోదర ప్రేమ

(మా విలేఖరి)

బొంబాయి. సెప్టెంబరు 13

సెప్టెంబరు 2 నుంచి పదిరోజులపాటు సాగిన దారుణ కల్లోలాలలో మానవుని పశుత్వం, సద్భావం, రెండూ స్పష్టంగా ప్రదర్శింపబడినాయి.

మొత్తంమీద 290 మందివరకు ప్రాణాలు కోల్పోయారు. వర్తకులే తమ యిరుగువారి దుకాణాలను దోచించారు. దేశభక్తులమనుకునేవారే కొందరు హత్యలకు గూండాలను ప్రోత్సహించిన ఘట్టాలున్నాయి. కాంగ్రెసు వలంటీర్ల దుస్తులతో బయలుదేరి "నాయకులను అవమానించారం"టూ ప్రజలను రెచ్చగొట్టడం జరిగింది. లేని అల్లర్లు జరుగుతున్నాయంటూ అబద్ధ ప్రచారంచేసి శాంతంగావున్న ప్రదేశాలను అగ్నిజ్వాలలలో ముంచెత్తారు.

శాంతికై కమ్యూనిస్టుల కృషి

కల్లోలాల సూచనలు కనబడగానే కమ్యూనిస్టు పార్టీ కార్మికుల మధ్య ఐక్యతకై తీవ్ర ప్రచారం ప్రారంభించింది పోలీసులు నిషేధించేవరకూ లౌడ్ స్పీకర్లు అమర్చిన లారీలో వీధులన్నింటా శాంతిస్థాపనకై ప్రచారం చేశారు. కరపత్రాలు వేశారు. అల్లర్లు జరిగే సూచనలు కనబడిన చోటికల్లా ప్రాణాలకు లెక్కచేయకుండా పరుగెత్తి శాంతిని స్థాపించారు. దుండగుల యెత్తులు భంగపరిచారు.

ప్రజల సహన భావం

గూండాల, స్వలాభ పరాయణుల పశుత్వంతో బాటు ప్రజలలో కొందరు ధైర్యసాహసాలు, సోదర ప్రేమ చూపిన ఘట్టాలను వింటే మన దేశపు భవిష్యత్తు విషయమై ఆశాభావం అభివృద్ధి పొందుతుంది. ఇనంవాడి ఎర్ర జెండా పలుకుబడిగలవీధి. ఇక్కడ హిందూ మహమ్మదీయ కార్మికులు కలిసి నివసిస్తారు వారిమధ్య ఐక్యతను చెడగొట్టడానికై దేశభక్తులు కొందరు ప్రయత్నించారు. వారు పుట్టించిన గందరగోళానికి ఫలితంగా ముస్లిములు రేషన్లుతెచ్చుకోలేకపోయారు అప్పుడు హిందూ కార్మికులే వారిరేషన్లుకూడా తెచ్చియిచ్చి గూండాల ఎత్తులు విఫలంచేశారు.

మరొకచోట ఒక మసీదులో తలదాచుకుంటూన్న 8 గురుగల ఒక ముస్లిం కుటుంబాన్ని కొందరు గూండాలు చంపుతూన్నప్పుడు వారిలో ఒక బాలుడు తప్పించుకున్నాడు. ఆ 8 ఏళ్ళబాలుణ్ణి ఒక హిందూ కార్మికుడు తన ప్రాణాలను కూడా లెక్కచేయక రక్షించాడు. ముస్లిములు అధికంగా నివసించే మదన్‌పురాలో అస్పృశ్యులు వుండే ఒకపేట వుంది. ఆపేటలోనికి ముస్లిం గూండాలు ప్రవేశించకుండా పార్టీ సభ్యులయిన ముస్లింలే దళాలుగా ఏర్పడి కావలానిలబడ్డారు.

బేండీబజారు ఎప్పుడూ హిందూ-ముస్లిం కొట్లాటలకు పేరువడ్డ ప్రదేశం. ఆ బేండీబజారుమధ్యనేవున్న ఇమాంవాడీ పేటలోనికి కల్లోలాలు వ్యాపించకుండా ఒక సామాన్య ముస్లింకూలీ అద్భుతమైన కృషిచేశాడు. అతని ప్రయత్నంవలన ముస్లింయువకులు దళాలుగా ఏర్పడి. హిందువుల పేటకు కావలా నిలబడ్డారు వారికి రేషన్లు తెచ్చియిచ్చారు. అన్నివిధాలా తోడ్పడ్డారు.

ఈవిధంగా ఎన్నో ఉదంతాలున్నాయి. ఇటువంటి వీరత్వం ప్రదర్శింపబడిన చోటనే వొళ్ళు గగుర్పొడిచే దారుణాలూ జరిగాయి. కమ్యూనిస్టుపార్టీ చెప్పినట్లు "కాంగ్రెసు-లీగు నాయకులు చిత్తశుద్ధితో కమ్యూనిస్టుపార్టీతో పాటు పనిచేసివుంటే బొంబాయిలో ఈదురంతాలు, హత్యలు జరిగి వుండేవికావు."

కాని, అల్లా జరగలేదు. రెండుపక్షాల నాయకులు ఎంత విషం నూరిపోసినా చలించకుండేటట్లు కమ్యూనిస్టుపార్టీ కార్మికవర్గాన్ని మాత్రమే కాపాడుకోగలిగింది..

కారులోనుండి కాల్పులు

నలుగురి మరణం, 20 మందికి గాయాలు

బొంబాయి, సెప్టెంబరు 14

కాల్బదేవి ప్రాంతంలో హఠాత్తుగా ఒక కారులోపోతూ కొందరు ప్రజలపై కాల్చారు. కారులో ఉన్నవారెవరో తెలీలేదు. మొత్తం 23 గ్గురికి గుండుదెబ్బలు తగిలాయి. వారిని ఆసుపత్రుల్లో చేర్పించారు అందులో నల్గురు ఆసుపత్రుల్లోచనిపోయారు. గాయపడ్డవారిలో 12 ఏళ్ళ అమ్మాయి కూడ ఉంది. చనిపోయినవారిలో 16 ఏళ్ళ అమ్మాయి ఉంది.

కారుపోతుండగానే లోనివారు కనబడ్డవారి నల్లా కాల్చారు. ఒక బాంకు గుమాస్తా అక్కడే చనిపోయాడు. జనం భయభ్రాంతులయ్యారు. అంగళ్ళు మూసివేశారు.

కాల్పులుజరిగిన తావుకు మూడుమైళ్ళలో కారు దొరికింది. లోనివారంతా తప్పించుకుని పారిపోయారు.

సిలోన్ శాసనసభలో భారతీయులకన్యాయం

కొలంబో, సెప్టెంబరు 13

సిలోన్ శాసనసభకు ప్రాతినిధ్యం విషయమై సిఫార్సు చేయడానికి నియమింపబడిన ఉపసంఘంవారు తమ నివేదికను ప్రభుత్వానికందజేశారు. దాని ప్రకారం 95 గురు సభ్యులు ఎన్నుకోబడవలసిన శాసనసభకు భారతీయులు 7 గురు మాత్రమే ఎన్నుకోబడటానికి అవకాశం ఉంది. భారతీయులకు జనసంఖ్యనుబట్టిచూస్తే 10 సీట్లు రావాలనీ, కాని చెదిరిపోయివుండడం వల్ల తక్కువ సీట్లు లభించాయనీ, ఆ ఉపసంఘంవారు తెలియజేశారు.

ఈనివేదికపై సిలోన్ ఇండియన్ కాంగ్రెసు కార్యదర్శి జి. యం. మోతాగారు దిగువ ప్రకటన చేస్తున్నారు.

"జనసంఖ్యనుబట్టిచూస్తే సిలోన్ శాసనసభకు 12 గురు భారతీయులు ఎన్నుకోబడాలి. కాని, ఇప్పుడు ఉపసంఘం వారి సిఫార్సులను బట్టి చూస్తే, 3 గురు కంటె ఎక్కువ ఏపక్షంలోనూ రావడానికి వీలుండదు. తప్పనిసరిగా 6 సీట్లుమాత్రంవస్తాయి. భారతీయ కార్మికులకు న్యాయంగారావలసిన ప్రాతినిధ్యం మెజారిటీజాతికిచెందిన సింహళ ప్రజలకు, ముఖ్యంగా కాండీ ప్రజలకు లభిస్తోంది.

"సిలోన్ భారతీయులకు జరిగిన అపకారం ఏమంటే, వారి వోటింగుహక్కుకు పరిమితు లేర్పరచారు. ఒకే ప్రదేశంలో కొన్ని సంవత్సరాలుగా నివసించినా తప్ప వోటింగుహక్కు లభించదు. రిజిస్ట్రేషన్‌లో అనేక అన్యాయాలు జరుగుతున్నాయి.

పోలీసుల తప్పుడు రిపోర్టులు - ప్రకాశంపంతులుగారి సమర్థన

మన ప్రధాని ధోరణి సామ్రాజ్యవాదుల కుట్రలకే బలం

మద్దుకూరి చంద్రశేఖరరావు

"కొబ్బరిచెట్టు ఎందుకెక్కావ్?" అని దొంగను ప్రశ్నించితే,

"దూడ గడ్డికోసమండీ!" అన్నాడట.

"ఏముఖం కొబ్బరిచెట్టుమీద దూడగడ్డి ఏమిటోయ్?" అని దబాయించితే

"లేదుకాబట్టే దిగి వస్తున్నానండీ!" అని దొంగ టకీమని సమాధాన మిచ్చాడట.

అలాగే వుంటాయి నిరంకుశాధికారుల రిపోర్టులు. ఉదాహరణకు గోల్డెన్‌రాక్‌లో కాల్పులు, లాఠీఛార్జీలు, అరెస్టులను గురించి తిరుచునాపల్లి జిల్లా కలెక్టరు పంపిన రిపోర్టు చూడండి.

పోలీసుల తప్పుడు రిపోర్టు

గస్తీ తిరుగుతున్న పోలీసు బస్సుమీద ప్రజా సమూహం రాళ్లు వేశారట. వాళ్ళు జోక్యం కలిగించుకోకుండా తిరిగి వచ్చారట. ఈ వార్తవిని 8 మంది మలబార్ స్పెషల్ పోలీసులు. ఒక ఆఫీసరు, జిల్లా సూపరింటెండెంటుకు పర్సనల్ అసిస్టెంటు సంఘటన జరిగిన చోటికి వెళ్ళారట. బస్సు అచటికి చేరగానే విపరీతంగా రాళ్ళవర్షం కురిసిందట 3 లేక 4 వేల గుంపు వారిని చుట్టుముట్టిందట. "రాళ్ళు, సోడాబుడ్లు విసిరారు. పోలీసు ఉద్యోగి లాఠీఛార్జికి ఆర్డరిచ్చాడు. కాని అత డేమీచేయగలుగకముందేపోలీసుపార్టీని జనం చుట్టుముట్టే ప్రమాదం వచ్చింది. 8 మంది కానిస్టేబిల్సులోను ఇద్దరు గాయపడ్డారు. ఒకడు స్పృహలేకుండా పడిపోయాడు. పోలీసులవద్ద 2 తుపాకులే వున్నాయి. అవి తీసికొని సూపరింటెండెంటు పర్సనల్ అసిస్టెంటు, మలబార్ స్పెషల్ పోలీసు ఉద్యోగి కాల్చారు." (సెప్టెంబరు 9 హిందూపత్రిక)

ఇది జిల్లా కలెక్టరు పంపిన రిపోర్టు. పోలీసు చర్యలను సమర్థించటానికి అల్లిన కథ అని, దాని ముఖం చూడగానే తెలుస్తోంది. 3 లేక 4 వేల ప్రజలు చుట్టుముట్టి 'సోడాబుడ్లు, రాళ్ళ'తోకొడుతూంటే 8 మంది పోలీసులు ఎలా నిలువగలుగుతారు? అందులో 2 పోలీసులు దెబ్బలుతిన్నారట. ఇద్దరు ఉద్యోగులు తుపాకులు పేల్చారట! ఇది కూడ ఎంత అసంబద్ధమో చూడండి. లాఠీచార్జీ చేయడానికి వీలులేకుండా జనం చుట్టుముట్టారని ఒక వైపున రిపోర్టే చెపుతోంది. రెండోవైపున ఆ జనంపైనే ఇద్దరు ఉద్యోగులు రెండు తుపాకులతో కాల్చారంటూంది. ఇంగితజ్ఞానంగల ప్రతివాడికి ఒక విషయం తెలుసు, దగ్గరవున్న జనంపై లాఠీఛార్జి చేయవచ్చు. తుపాకులు పేల్చడానికి మధ్య కొంతఎడంతప్పకుండావుండాలి లాఠీఛార్జిచేయడానికే వీలులేనంత దగ్గరగా జనమూగితే తుపాకులు పేల్చడం ఎలా సాధ్యమవుతుంది. సోడాబుడ్లు, రాళ్ళతో దౌర్జన్యానికి పూనుకున్న జనం 3 లేక 4 వేలమంది వుంటే 8 మంది పోలీసులను, యిద్దరు ఉద్యోగులను బ్రతుకనిస్తారా?

ఇంకోవైపున ప్రభుత్వ రిపోర్టుల ప్రకారమే 4 గురు కార్మికులు చనిపోయారు. 150 మంది గాయపడ్డారు. 400 మంది అరెస్టు చేయబడ్డారు. ఇది అంతాచూస్తే పైనచెప్పిన కలెక్టరు రిపోర్టుఅంతా శుద్ధ అబద్ధమని తేలడంలేదా? 3 లేక 4 వేలజనం చుట్టుముట్టినపుడు 8 మంది పోలీసులు ఏమీ చేయలేరు. 2 రు ఉద్యోగులు తుపాకులు పేల్చడం సాధ్యమూకాదు. ఇంతమంది మరణించడం, గాయపడటం జరుగదు. ఇదంతా బ్రిటిషు సామ్రాజ్యవాదుల ఏజెంటు జిల్లా కలెక్టరు పోలీసుల నిర్బంధవిధానాన్ని సమర్థించుకోడానికి యిలాంటి కథలు అల్లడంలో ఆశ్చర్యంలేదు. స్వాతంత్ర్యోద్యమ చరిత్రను తెలిసినవారు, దరూ ఎరిగినసంగతులే యివి. కాని యీ పచ్చి అబద్ధాల రిపోర్టునే కాంగ్రెసు ప్రధాని ప్రకాశం పంతులుగారు అసెంబ్లీలో వల్లించారు. పోలీసు చర్యలను సమర్థించుతూ ఉపన్యసించారు. ఇదే దేశభక్తులందరికి ఆశ్చర్యం, విషాదంకూడ కలిగించుతుంది.

హారిసన్ ఎవరు?

గోల్డెన్‌రాక్‌లో నిర్బంధవిధానం సాగించుతూన్న జిల్లాపోలీసు సూపరింటెండెంటు పేరు హారిసన్. ఇతను ఎవరో వెనుకటి చరిత్ర ఒకసారి చూదాం.

క్రిందటిసారి 1938-39 లో కాంగ్రెసు మంత్రులు అధికారంలో వున్నప్పుడు ఈ హారిసనే సేలం జిల్లాలో ఉద్యోగిగా వుండేవాడు. ఈ పచ్చి సామ్రాజ్యవాది కాంగ్రెసు అధికారాన్ని లెక్కచేయలేదు. కాంగ్రెసు జెండాను అవమానపరచి తగులబెట్టాడు. ఇది పై అధికారుల నోటీసుకు వెళ్ళినంతటి యుక్తి ఆదిగారు. తప్పు ఒప్పుకోడానికి ఈ సామ్రాజ్యవాది తొత్తుకు మొఖం చెల్లలేదు. శలవుపెట్టి ఇగ్లాండు వెంచేసాడు. కాంగ్రెసు మంత్రులు రాజీనామా యిచ్చాక అధ్వయిజర్ల పాలనలో మళ్ళీ వచ్చాడు. సూపరింటెండెంటు 'హారిసన్' అంటే అంతటి ప్రబుద్ధుడు.

ఈయన చర్యలనే ప్రకాశం పంతులుగారు అసెంబ్లీలోపడబెట్టిసమర్థించారు. హారిసన్ పంపించిన కల్పితరిపోర్టులనే ప్రకాశంగారు అసెంబ్లీలో పాఠాలు అప్పచెప్పినట్లు వల్లించారు.

బ్రిటిషు సామ్రాజ్యవాదుల ప్లాను

నేడు బ్రిటిషు సామ్రాజ్యవాదులు తమ బలంద్వారా భారతదేశాన్ని బానిసత్వంలో అణచిపెట్టివుంచలేరు. అందుచేతవాళ్ల భారత ప్రజలలో చీలికలుపెట్టి తమ పరిపాలనను సాగించుకోవాలనుకుంటున్నారు. జాతీయ సంస్థ అయిన కాంగ్రెసుతో రాజీబేరాలు సాగించుతున్నారు. కేంద్రంలోకూడ కార్యనిర్వాహకవర్గంలోకి కాంగ్రెసు నాయకులను లాలించగలిగారు. హిందూ-ముస్లిం తగాదాలను రెచ్చగొడుతున్నారు. క్రమంగాలీగును కూడ పంగదీయడానికి కృషిచేస్తున్నారు. రెండోవైపున సమ్మెలు వగైరా ప్రజాపోరాటాలను అణచడానికి తీవ్రనిర్బంధ విధానాన్ని అధికారులు ప్రయోగించుతున్నారు. సామ్రాజ్యవాదుల కుట్రకు లొంగిపోయిన కాంగ్రెసు నాయకులు పోలీసు దౌర్జన్యాలను సమర్థించుతున్నారు. ప్రజాపక్షాన నిలబడి వారి పోరాటాలను బలపరుస్తున్న కమ్యూనిస్టులను కాంగ్రెసు మంత్రివర్గాలపైకి ప్రజలను రెచ్చగొడుతున్నారని నిందించుతున్నారు.

ఉదాహరణకు ప్రకాశంపంతులు గారిని చూడండి. వారు అసెంబ్లీలో వరుసగా పోలీసుల హింసాకాండను సమర్థించుతున్నారు.

అభూత కల్పనలు

కామ్రేడు అనంతనంబియార్‌పై పోలీసులు అనేక నిందలువేశారు "ప్రకాశంగారు పోలీసులను తొలగించకపోతే వారి బుర్ర పగులుతుంది." అన్నాడట. "నన్ను అరెస్టుచేస్తే 1942 లాంటిఘటనలున్నూ జరుగుతాయి." అసెంబ్లీలో నేను ప్రకాశంగారిని బూట్సుతో కొడతాను." అని కామ్రేడ్ నంబియార్ ఎం. ఎల్. ఏ. ఉపన్యాసాలలో చెప్పాడని పోలీసుల రిపోర్టులు. వాటి ముఖం చూస్తేనే శుద్ధ అబద్ధాలని తేలుతాయి. రైల్వే కార్మిక ప్రజానాయకుడు యిలాంటి బాధ్యతలేని మాటలంటాడనడంలో అర్థం లేదు.

కాని విచిత్ర మేమంటే ప్రకాశంగారు పోలీసుల తప్పుడు రిపోర్టులను నమ్ముతున్నారు. అసెంబ్లీచర్చలో అనధికార విచారణ జరుపమని ప్రతిపక్షంవారు కోరారు. కాని ప్రకాశంగారు అంగీకరించలేదు సరేమి వీలులేదన్నారు.

అన్నమడిగితే తుపాకిగుండ్లు

అంటే బ్రిటిష్ సామ్రాజ్యవాదుల పాలనకే ప్రకాశంగారిలాంటివారు వినియోగపడుతున్నారు. 1938 లో కాంగ్రెసు జెండాను అవమానపరచిన హారిసన్‌లాంటి పోలీసువారి రిపోర్టులనే ఆయన నమ్ముతున్నాడు. ప్రజా మంత్రివర్గాలు వచ్చాయిగదా అని ప్రజలు తమ కష్టాలు చెప్పుకొని అన్నంపెట్టమంటున్నారు. కోర్కెలు నెరవేర్చకపోతే సమ్మెలు చేస్తున్నారు. కాని వారిని పోలీసుల లాఠీ చార్జీలు, తుపాకిగుండ్లు ఎదుర్కొంటున్నాయి. ప్రజలను, వారి పోరాటాలను బలపరుస్తున్న కమ్యూనిస్టులపైన పోలీసులు తప్పుడు రిపోర్టులు చేస్తున్నారు, దీనిని కాంగ్రెసు మంత్రివర్గంమీద కమ్యూనిస్టులు నడుపుతున్న పోరాటంగా పోలీసులు బ్రిటిష్ సామ్రాజ్య వాదుల ఏజెంట్లు చిత్రించుతున్నారు.

పోలీసులపై ప్రకాశంగారి విశ్వాసం

ఈదుష్ప్రచారానికి ప్రకాశంగారుపూర్తిగా చెవియొగ్గారు. వారెంత దిగజారారో వారి అసెంబ్లీ వుపన్యాసంలోని ఒకవాక్యం చూస్తే తెలుస్తుంది. "కమ్యూనిస్టులు దేశమంతటాతగాదాలు తెచ్చి పెడుతున్నారు. ఈదేశంలోని ప్రభుత్వాన్ని అధికార పదవులను కొద్ది కాలంలో పట్టుకోవచ్చుననే కుర్రతనపు భ్రమ వారికివుంది." అందువల్లనే వారు సమ్మెలు వగైరా అన్నీ తమ మంత్రివర్గాన్ని పడగొట్టడానికి కమ్యూనిస్టులు రెచ్చగొడుతున్నారని పదే పదేచెప్పుకొంటున్నారు. పోలీసుగ్రాంటుపై చర్చలో "పోలీసే ప్రభుత్వం-ప్రభుత్వమే పోలీసు" అని చెప్పేటంత వరకు దిగజారారు.

ప్రకాశంగారు ఎంతగా పోలీసులను విశ్వసించుతున్నారో వారి రిపోర్టులపై ఆధారపడుతున్నారో చూపడానికిఇంకొకఉదాహరణ యిస్తాను.

కాంగ్రెసు సభ్యులైన వి. కందస్వామిపిళ్ళె గారు పోలీసు జులుంను గురించి ప్రశ్నించారు. 'సేలంలో ఎస్ ఎస్. రామస్వామి అనే మర్యాదస్తులైన లాయరును జిల్లాపోలీసు సూపరింటెండెంటు పర్సనల్ అసిస్టెంటు కొట్టి అవమానపరచారు. ఆ వుద్యోగిపై చర్య తీసుకుంటారా అనే ప్రశ్నకు ప్రకాశంగారు తమకు ఉద్యోగుల నుండి రిపోర్టు రాలేదని సమాధానం చెప్పారు. పోలీసు ఇన్‌స్పెక్టరు జనరల్ విచారణ చేస్తున్నాడనీ రిపోర్టు వచ్చాక ప్రభుత్వం ఆలోచించుతుందన్నారు. ఇలాంటి కేసులలో అనధికారులనుండి రిపోర్టులను ప్రధానమంత్రి ఎందుకు తెప్పించుకోరాదని కామ్రేడ్ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు ప్రశ్నించాడు. ప్రధానిగారు అనధికార రిపోర్టులలో చాల ప్రమాదాలు వుండవచ్చునని తప్పుకో చూసారు

అంటే ప్రకాశంగారికి పోలీసు రిపోర్టులపై వున్నంత విశ్వాసం, అనధికార రిపోర్టులపైన లేదన్నమాటేగా! జిల్లా పోలీసు వుద్యోగి మర్యాదస్తుడైన లాయరును అవమాన పరచాడని అసెంబ్లీ సభ్యుడు రిపోర్టు చేస్తే దానిపై చర్య తీసికోడానికి ప్రకాశం మంత్రివర్గం సిద్ధంగా లేదు. పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్‌గారి రిపోర్టు రావాలట. అవమానపరచిన వుద్యోగి, విచారించే ఉద్యోగి యిద్దరూ బ్రిటిషు సామ్రాజ్యవాదుల బంట్లే. ఒకరు నేరం చేస్తే రెండోవారి రిపోర్టుకోసం మంత్రివర్గంవేచివుండటం ఏమి సబబు? అనధికారుల, కాంగ్రెసు సభ్యుల రిపోర్టులను ఎందుకు నమ్మకపోవాలి? పోనీ తామే స్వయంగా విచారించరాదా?

ప్రకాశం పంతులుగారు యీ విధంగా పోలీసు రిపోర్టులపై ఆధారపడటంవల్ల క్రమంగా దిగజారి పోతున్నారు. ప్రజాపోరాటాలను అపార్థము చేసికొంటున్నారు. ప్రజలకే దూరమవుతున్నారు.

ఎపుడో 1848 లో మార్క్సు "కమ్యూనిజం అనే పెనుభూతం యూరపునంతమూ ఆవహించింది." అన్నాడు. ఇపుడు ప్రకాశంగారికి యిది పూర్తిగా అనువర్తించుతోంది. రైల్వే కార్మికుల సమ్మె, మ్యునిసిపల్ కార్మికుల సమ్మె చివరకు నాన్‌గెజిటెడ్ ఆఫీసర్ల సమ్మె నోటీసు వెనకాల కమ్యూనిస్టుల హస్తం ప్రకాశంగారికి నీడవలె వెన్నంటుతూంది. అంతా తమ మంత్రివర్గాన్ని పడగొట్టడానికే జరుగుతోందని. పోలీసు రిపోర్టులు చదివి ప్రకాశంగారు పలవరించుతున్నారు. కరూర్, పల్లవరంలలో కమ్యూనిస్టు లెవరూలేరు. అచటి ఉద్యమాలను కాంగ్రెసువాదులే నడిపారు. ముస్లింలీగుపార్టీలోని లబ్బీ ఫ్యాక్టరీ యజమానులను తమ వైపు త్రిప్పుకోడానికి కరూర్, పల్లవరం తగాదాలక్కూడా కమ్యూనిస్టులే కారకులని బుకాయించడానికి ప్రకాశంగారు జంకలేదు.

కాంగ్రెసు వారిపై పోలీసుదాడి

మంత్రివర్గం ఆశీస్సులు పొందాక కాంగ్రెసు వాదులపైనకూడ పోలీసుల నిర్బంధ విధానం ఎలా ప్రారంభమవుతూందో చూడండి:

"పల్లావరం తోళ్ళపనివారి సమ్మె సందర్భంలో అందోళీవిళ్లే, కె. కన్నియప్పన్ (ఎం. యల్. ఎ) పలువిధాలాయుధం,

తాత్కాలిక ప్రభుత్వంలో ఒక వారం

ప్రజలకు నెహ్రూ చేసిన వాగ్దానాలేమైనాయి?

కమ్యూనిస్టులను దూషించడం — పోలీసు దురంతాలను సమర్థించడం — జమీందారీ పెట్టుబడిదారీ వర్గాలను బలపరచడం

కార్మికోద్యమాన్ని విచ్ఛిన్నం చేయడం స్వతంత్ర పోరాటాన్ని నడపడం కాదు

తాత్కాలిక ప్రభుత్వానికి ఉపాధ్యక్షుడైన పండిత నెహ్రూ రేడియోలో ప్రసంగించాడు. ఈ దేశంలోను, విదేశాలలోను ఉన్న భారతీయులు చాలమంది. ఆ ప్రసంగాన్ని విని పులకితులై ఉంటారు. నెహ్రూ తన ప్రత్యేక ధోరణిలో ఇలా అన్నాడు. "జీవితానికి ముఖ్యమైన విషయాలన్నిటా సమాన అవకాశాలు, సమాన భాగస్వామ్యం సమకూర్చే సహకార సమాఖ్య (కామన్వెల్తు)ను ఏర్పరచడమే మా లక్ష్యం"

శాంతి స్వతంత్ర ప్రాతిపదికమీద ఆధారపడి, అంతర్జాతీయ ధర్మసూత్రాలను అనుసరిస్తామని నెహ్రూ వాగ్దానం చేశాడు. అలా అయితే ఒకవర్గంగాని, ఒక గుంపుగాని మరొకరిని పీడించే అవకాశంలేకుండా చేయవీలవుతుందన్నాడు. మనదేశ సమస్యలపై తమ విధానాన్ని తర్వాత ప్రకటిస్తానన్నాడు. అయినా ఇలా చెప్పాడు.

"భారతదేశంలోని సామాన్య ప్రజలవైపు అడుగున అణిపోయిన ప్రజలవైపు మా దృష్టి పెడతాము. ఆ సామాన్య మానవునికి సహాయం కల్పించి, అతని జీవిత ప్రమాణం పెంపొందేట్టు చేస్తాము"

ప్రథమ పరీక్ష

మొదటివారంలోనే - ఈ ఉత్సాహవంతమైన నెహ్రూ ప్రసంగం జరిగిన కొన్ని గంటలలోనే. సామాన్య ప్రజ యెడల తాత్కాలిక ప్రభుత్వం తన విధిని నెరవేర్చవలసి [illegible]

తర్వాత రెండు రోజులకే మలబారు స్పెషల్ పోలీసులు గోల్డెన్‌రాక్‌లోని కార్మికులపై దండయాత్ర నడిపారు. నలుగురు కార్మికులనిండు ప్రాణాలు పొట్టబెట్టుకున్నారు. నూరుమంది గాయపడ్డారు. యూనియన్ కార్యదర్శి మదరాసు శాసనసభ సభ్యుడైన అనంత నంబియారుకు బలమైన గాయాలు తగిలాయి; సాయపడమని కార్మికులు కోరిన కోర్కె విషయమై తాత్కాలిక ప్రభుత్వం ఎలా వైముఖ్యం చూపిందో రైల్వే యజమానులతో ఎలాకలిసిపోయిందో పరిశీలిస్తే ఆశ్చర్యం కలుగుతుంది.

ప్రకాశంగారి మలబారు స్పెషల్ పోలీసులు

ప్రకాశంగారి, కాంగ్రెసు మంత్రివర్గం, కార్మికుల యెడ చూపుతున్న వైఖరి మరీ దారుణం. మదరాసు అసెంబ్లీలో, కమ్యూనిస్టు శాసనసభ్యుడు పిల్లలమర్రి వెంకటేశ్వర్లు నిరసనతీర్మానం ప్రతిపాదించాడు. గోల్డెన్‌రాక్ కార్మికనివాసాల్లో పోలీసుల హింసాతాండవాన్ని వివరించాడు. మంత్రులు, శాసన సభ్యులు స్వయంగా అక్కడికివెళ్ళి, పోలీసుపైశాచిక కృత్యాం గూర్చి తెలుసుకొమ్మని విజ్ఞప్తి చేశాడు.

పూర్వం కాంగ్రెసు వాదులపై చెప్పరాని దౌర్జన్యాలు చేసి పేరుపొందిన మలబారు స్పెషల్ పోలీసుల ఘోరకృత్యాలకు ఆంధ్రకేసరి కోపోద్రిక్తుడు [illegible]

[illegible]

రామరాజ్యం

'వశిష్టు'

సోదరులారా, నేను చెప్పబోయే రెండు ముక్కలూ శ్రద్ధగా ఆలకించండి. మీ రింతకాలమూ ఏ రామరాజ్యం కోసం తహతహలాడారో ఆ రామరాజ్యం వచ్చేసింది. మేము సింహాసనా లధిష్టించాం.

దీనికోసమేకదా మీరిన్ని త్యాగాలు చేశారు. ఇంతకాలమూ నిద్రాహారాలు మానారు. ఇక మీరు నిశ్చింతగా నిద్రపొండి ఇంకా తగులు మిగులు ఏమైనా తేవలసుంటే మేం చెస్తాం.

మాతో ఇంకా పని ఉన్నమాట వాస్తవమే అవసరమైతే మీరు త్యాగాలు చేయాలి — రామరాజ్యం వచ్చేసింది గనక వెనకటికన్నా హెచ్చు త్యాగాలు చెయ్యాలి. కాని —

మీ ఆవేశాలతో పని అయిపోయింది. మీ ఉద్రేకాల నిక కట్టిపెట్టండి. దేశంకోసం మీ ఆరాటాలిక చాలించండి. సొంతంగా ఆలోచించటం మానుకోండి. అనుమానాలన్నీ అవతలికి తోలండి. ఇక ముందునుంచీ మేం చెప్పినట్టు చెయ్యటంతప్ప మీకు మరో [illegible]

వెనకటికీ, ఇప్పటికీ మన దృష్టిపథంలో జరిగిన పరివర్తన ఒక్కసారి గమనించినట్లయితే మీ అపోహలన్నీ తొలగిపోతాయి.

వెనక శైత్రసాయి ఎవరు? మన వైరి. ఇప్పుడో? జాతీయ ప్రభుత్వానికధినాయకుడు!

వెనక పోలీసులెవరు? మనకు విద్రోహులు. ఇప్పుడో? మనమే పోలీసు!

వెనక జమీందార్లు, కోటీశ్వరులు, దొరలు ఎవరు? దేశద్రోహులు. ఇప్పుడో? మన వాళ్ళే!

శ్రామికులకొక హెచ్చరిక —

మీ వైఖరి ఇటీవల ఏమీ బాగాలేదు. మమ్మల్ని పదవుల్లో కూచోపెట్టడంలో మీరు డెమోక్రసీ చూపారు. కాని, కొద్దిమంది దేశద్రోహుల ప్రేరణకు గురిఅయి మీరు సమ్మెలు, అవీ సాగిస్తున్నారంటే మీరు రాజకీయంగా వొట్టి మూఢులనీ, అందుచేతనే కొద్దిమంది మిమ్మల్ని ఆడించగలుగుతున్నారనీ [illegible]

[illegible]

తెల్లవాడు తగడు. ఇటువంటి దేశద్రోహులను చూడండి. ఈ రామరాజ్యాన్ని విమర్శించే వాళ్ళని గమనించండి. ప్రజలకు రామరాజ్యం గురించి చెప్పక, "మీ హక్కులు, మీ జీవితం" అని బోధించే ఈ జరాసంధులకేసి దృష్టి మరల్చండి.

[illegible] వచ్చునే.

ఈనాడు జరిగే అనేక సమ్మెలకు దోహదం మేం అధికారంలోకి రాకపూర్వమే జరిగిందంటారా? దానికి మేం ఉత్తరవాదులం కాము. మా పరిపాలనలో మీరు సమ్మెలు చేయటం మాకు తీరనిఅవమానం. మీసమ్మెలు [illegible]

మేం తప్పక విఘ్నం చేస్తాం. మా పరిపాలనలో మీ సమ్మెలు జయప్రదంగా అంతం కావటం మాకు తీరని అవమానం.

మా బడ్జెటులను మీ నాయకులు విమర్శిస్తున్నారు, మేం విమర్శనను సహించం పైపెచ్చు ఈ విమర్శన సరిఅయినదికాదు.

మా బడ్జెటులు ఎత్వంబరి ప్రభుత్వ బడ్జెటుల్లాగే ఉన్నాయంటున్నారు. అంతేగాని బడ్జెటులు తయారుచేసిన ప్రభుత్వాలలో తేడా ఏమీ గ్రహించటంలేదు. అత్త తేవనటమూ కోడలు తేవనటమూ ఒకటే? మంచిమాట:

పాతప్రభుత్వం ఏ జమీందారీ, ధనిక వర్గాల మైత్రితో వ్యవహరించిందో ఇప్పుడా జమీందారీ ధనికవర్గాలే మన పక్షం కూడా అయాయి. అంచేత మనం ఇప్పుడు పాత ప్రభుత్వ పంథాను అంటిపెట్టుకొని వెళ్ళటమే కాక వీలయినచోట వారిని మించికూడా వెళుతూ వారు పూర్వం చేసిన అనేకపనులను సమర్థిస్తున్నాం కూడాను.

ఈ రాజకీయాలన్నీ మీ మొహాలుమండా, మీకేం తెలుసేస్తాయి?

నిరక్షరాస్యతను నిర్మూలించమనీ, కాలువలు త్రవ్వించమనీ, ప్రాజెక్టులు కట్టమనీ, శ్రామికుల కనీస వేతనాలు పెంచమనీ, అధికాహారోత్పత్తి చేయించమనీ ఏవేవో గొంతెమ్మకోరికలు కోరతాడు. పూర్వపు ప్రభుత్వం ఇవన్నీ చేయలేదంటే అభిమానం లేక చేయలేదు. మన విషయం అట్లా కాదే. ఇవన్నీ చేయటం మాటలుకాదు. [illegible]

[illegible] ప్రత్యేకించాలి గనక పాకీవాళ్ళ జీతాలు పెంచవీలుండదు. ఈ విధంగానే అంతులేని చిక్కులు.

అమాయకులు కళ్ళు తెరవండి!
అనుమానస్తులు నిబ్బరంగా ఉండండి!
మా విమర్శకులు కాచుకోండి!

మలబార్ లాఠీ

"షణ్ముఖ"

మిడిసిపడపోబోకు లాఠీ ఓలాఠీ
మతిలేని మలబారు లాఠీ ఓలాఠీ
ఎన్నాళ్లు మాపై నీ ధాటి ॥మిడి॥
అగస్టు ఘటనల్లో
ఆంధ్రదేశామంత
అందె బొందెయులేక
అదరిపడి తిరిగావు ॥మి॥
నిన్నగాక మొన్న
గన్నవరములోన
రక్తాన్ని చిందించి
రంకెలను వేశావు ॥మి॥
యెండు డొక్కలతోటి
బండచాకిరిచేసి
తెల్లా నల్లా దొరల
పెట్టెలను నింపేసి
పట్టెడన్నకొరకు
ప్రార్థింపగా నేడు
కాట్ల కుక్కవోలె
పైనబడవస్తావు ॥మి॥
పట్నవాసపు సౌఖ్య
దాతలుగ పేర్గన్న
మున్సిపల్ వర్కర్ల
వీరరక్తము త్రాగి ॥మి॥
న్యాయమైన రైల్వే
సమ్మెను చెరుపంగ
తెల్లదొరలా పెంపు
బిడ్డవై వెలిగావు
ఐక్య కార్మికశక్తి
అణగారిపోబోదు
అంతువెతకి నీదు
గొంతుకోయునుగాని ॥మి॥

బొంబాయి కల్లోలం • • • • • [కిటికీలో నుంచి]

సాయంత్రం నాలుగు గంటలయింది. మాఆయన ఆఫీసునుంచి వచ్చేవేళఅయింది. పొయ్యిమీద టీ కెటిల్‌లో నీళ్ళు సలాసలా కాగుతున్నాయి.

మాయిల్లు కెట్వాడీ రోడ్డు మీద వుంది. నాలుగోఅంతస్తుమీద రెండుగదులకు రు100 అద్దె తగలేసి ఎల్లాగో కాలంగడుపుతున్నాం. మావారు సంపాయించే మూడువందల్లోనూ యీపాడు అద్దే ఎక్కువ మింగుతోంది. మరి ఏమిచేస్తాం! ఆ మాత్రం అద్దెకొంప దొరక్క ఎంతమంది అవస్థ పడటంలేదు?

మా ఆయన వస్తున్నారేమో దారిచూదా [illegible]

[illegible] రట. ఆస్వామిగారికి గాయాలు తగిలాయట. గాంధీటోపీవాలా ఆచటప్రోగయిన హిందూ ప్రజలను రెచ్చగొడుతున్నాడు. ఆమాటలు నిజమో, అబద్ధమో అని అడిగినదిక్కేలేదు.

అగుప్రవుటండి నెమ్మదిగాకదిలిపోయింది బసం అటూయిటూ పరుగెత్తుతున్నారు. ఏం కొంప మునిగిందో! మాయదారి దెబ్బలాట యిక్కడకూడ ప్రారంభ [illegible]

ఒక ఆంధ్ర గృహిణి

చూస్తున్న పోలీసులు కిమిన్నాస్తి; ఏమీ మాట్లాడలేదు.

కాలేజీ నుంచివస్తున్న బడిపిల్లలు పడిపోయిన వృద్ధుని లేవదీసారు. రక్తం జేబురుమాళ్ళతో తుడిచారు. దగ్గరేవున్న అద్దె కారును పిలిచి ఆయన్ని ఆస్పత్రికి తీసుకుపోయారు. అంతమంది జనంలో ఆ నలుగురు బడి పిల్లలలో మాత్రం [illegible]

[illegible]

ఆపలేవోయ్

"శిరి."

గుహలోన నిదురించు
కొదమ సింగంబు
ఆకలి మంటలతో
ఆవులించిందోయ్
పాతాళ గర్భంబు
పగుల నహిరాజు
కోటి పడగలనెత్తి
కస్సుమన్నాదోయ్
క్రుంగియుండినకడలి
పొంగి బుస్సనుచు
చెలియలికట్టనే
చెదరదాటిందోయ్
యినుప పాదముక్రింద
కనలుకార్మికుడు
ఆకలి మంటలతో
అదిరిలేచాడోయ్
విశ్వవ్యాపితమైన
వెలుగు రేఖలను
అరచేతి మూతతో
ఆపలేవోయ్

విజ్ఞానం - వికాసం

సూక్ష్మజీవుల కథ

టి. జి. కోథర్ ననుసరించి

వెనుక తాతలు కొన్ని కొన్ని గమ్మత్తు కథలు చెప్పేవాళ్ళు. అట్లాగే మనమూ కొన్ని గమ్మత్తు కథలు చెప్పవచ్చు. (సైన్సు) శాస్త్ర జ్ఞానం అభివృద్ధి నొందిన కొద్దీ దాని కథలు మనకు నిజంగా విడ్డూరం గా కన్పడతాయి. వీటిలో సూక్ష్మజీవుల కథ చాల వింతగా ఉంటుంది. ఆ సూక్ష్మ జీవులు మనలో ఉంటాయి. మనచుట్టూ ఉంటాయి. వాటిని ప్రపంచంలోకల్లా పనిలో మొనగాళ్ళనవచ్చు. కాని అదృష్టవశాత్తు అవి మనకంటి కగు పించవు. ఇవి ఎప్పుడూ నీళ్ళలో, గాలిలో, మరి ఎక్కడబడితే అక్కడ కన్పడుతూ హానికరంగా ఉన్నప్పుడు, మనం, జీవితాన్ని పెద్ద భయంతో గడపవలసి వచ్చేవాళ్ళం. అవి మనలను చంపటానికి ఎన్ని ఎత్తులు వేస్తాయో అన్నివిధాలుగా మన కుపయోగ పడతాయి. సరిగ్గా వాటి విశేషాలేమిటో తెలిసి కొందాం....

ఈ చిన్న ప్రాణుల పరిమాణం తెలుసు కొంటే మనం ఆశ్చర్యపడతాం. ఇవి అంగుళంలో ఇరువై ఐదు వ వంతు లావు ఉంటాయి. లావుకు ఆరురెట్లుబారు ఉంటాయి. అవి అనేక రూపాలు కలిగి వుంటాయి. కొన్ని తిన్నటి కడ్డీల్లాగాను, కొన్ని గుండ్రం గాను, కొన్ని వంకరగాను ఉంటాయి.

సంతానోత్పత్తి

వీటిలో ఆడవి, మగవి అనేభేదం లేదు. అప్పుడొక సందేహం కలుగవచ్చు సంతానోత్పత్తి ఎలాగా అని ; ఒక్కొక్క సూక్ష్మ జీవి కొంత సైజువరకు పెరిగి తరువాత రెండుగా చీలుతుంది. సామాన్యంగా అర గంట కొకసారి ఆ విధంగా జరుగుతుంది. ఈ విధంగా ప్రొద్దుట 6 గంటలకు ఒకే ఒక సూక్ష్మజీవి యున్నయెడల, మరల మరునటి రోజు 6 గంటలయ్యేసరికి దాదాపు మూడు లక్షల కోట్లు సంతానం బయలుదేరుతుంది. అరగంట క్రితం ఏర్పడిన సూక్ష్మజీవి అర గంట అయ్యేటప్పటికి రెండుగా చీలుతుంది. కాని ఇవన్నీ బ్రతకవు. ఎందువలననగా అవి కొన్నికొన్ని పరిస్థితులలోనే వృద్ధి పొంద గలవు. అట్లు వాటికి తగిన పరిస్థితులు లేనప్పుడు అవి నిజంగా చచ్చిపోతాయి.

నిజంగా ఈ సూక్ష్మజీవులు సలసల కాగే నీళ్ళలోకూడ కొన్ని గంటలు నివసించ గలవు. మరి మంచుకంటె 190 రెట్లు చలిలో గూడ నివసించగలవు. వీటికి తమచుట్టూ కవచమేర్పరచుకునే గుణముంది ఇంత జరిగినా కొన్ని సూక్ష్మజీవులు వెలుతురు కిరణాలకు తట్టుకోలేక పాపం చచ్చిపోతాయి.

మేలు, కీడు

ఈ సూక్ష్మజీవుల్లో కొన్ని ఇంతింతనరాని హాని మనకు కలుగజేస్తాయి. కాని కొన్ని మనకు నిత్యకృత్యములలో తోడ్పడతాయి. కాబట్టి వాటిలో మనలను చంపే శక్తి ఉంది; మనలను జీవింపచేసే శక్తికూడా ఉంది.

ఈ సూక్ష్మజీవులు నీళ్ళలో తేలియాడుతు గాలిలో తిరుగుతు, రాళ్ళ రప్పలలో నివసించుతుంటాయి. ఇవి మురుగునీళ్ళలో కొట్టుకుంటూ కలరా, మన రక్తంలో ఉండి 'యాన్‌థ్రాక్సు' అనే జబ్బును, గొంతుకలోకి ప్రవేశించి గొంతుక జబ్బును కలిగిస్తాయి. ఇవి పై వాతావరణ పరిస్థితులలో బాగా అనువుగా పెరుగుతాయి.

చిత్రవిచిత్రమైన శక్తి

మరికొన్ని సూక్ష్మజీవులు పంచదారసాన్ని సారాయిగాను, పాలను పెరుగుగాను మీగడగాను, నేలను వలవంతంగా మార్చుటలోను చాల ఉపయోగపడుతున్నాయి. పాలనుండి వెన్న తీయుటకు ఈ సూక్ష్మజీవులే కారణం. ముఖ్యంగా మనకు టీకాలు మొదలగువాటిలో పనిచేసేవికూడా సూక్ష్మజీవులే.

మరి ఇంకొక విచిత్ర మేమంటే మనకు

(మిగతా 11 వ పేజీలో)

బాలబాలికలకు

రెండో మజిలీ

(సెప్టెంబరు 1 'ప్రజాశక్తి' తరువాయి)

"ఏవేళలోనైన, ఎచ్చోటనైన
వాదేశ మిత్తారి తావ వాదనచు
ఏరాంధ్ర తేజమ్ము వెల్లివిరియంగ
పాలగొంతులువిప్పిపాడరావదము!!"

మర్నాటి పొద్దున్నే బయల్దేరాం. పూరీలు తయారుచేసి మూట కట్టాం. కొంతమంది కోయలుగూడా మాతో వచ్చారు. తోవలో—

'ఏమండీ! ఈ కోటలన్నీ ఊరూ పేరు లేకుండా పోయినై! ఇవన్నీ ఏనాటి రాజుల కాలంనాటివండీ?' అని అడిగింది సుహాసిని

'ఇవన్నీ ఈనాటివటమ్మా! 2200 ఏళ్ళ నాటివి. ఆనాటి శాతవాహన రాజుల కాలం నాటివి!' అన్నారు, గురువుగారు.

'మరి, మెగస్తనీస్ మన ఆంధ్రదేశానికి వచ్చే నాటికి ఇవి లేవన్నమాట!"

"లేవు—ఏ కోటల్నిగురించి మెగస్తనీస్ రాశాడో వాటినిగురించి మనకింకా తెలీసం లేదు. తెలిసినంతలో ఆంధ్రరాజుల్లో మొదటి వాళ్ళు ఈ శాతవాహన రాజులే!"

"ఐతే—శాతవాహనులెన్నేళ్లు పాలించా రండీ?" పూర్ణ అడిగారు.

గురువుగారిలా సమాధానం చెప్పారు.

"—అదే చెప్పబోతున్నాను. మనకి అమల్లోవున్న లెక్క క్రీస్తుశకం. ఈ శకం ప్రారంభమై ఇప్పటికి 1948 ఏళ్ళు. క్రీస్తు శకం ముందు 200 ఏళ్ళు. తర్వాత 200 ఏళ్ళు ఈ శాతవాహనరాజులే పాలించారు. ఈనాలుగొందల ఏళ్ళల్లోను 30 మంది శాత వాహనరాజులు పాలించారు."

"అబ్బా! శాతవాహనరాజులది పెద్దచరిత్రన్న మాట!" "కాదామరి! తూర్పు బంగాళాఖాతం మొదలు, పడమట అరేబియాదాకా, కృష్ణ గోదావరుల మధ్యమున్న దేశమంతా పాలించాడు." అన్నారు గురూజీ.

రాత్రి కోయలు పాడినపాట మాకిప్పుడు అర్థమౌతోంది. మేం క్రమేణా ఎత్తయిన మెల్లాలో ప్రవేశించాం. చిన్నచిన్న పొదల్లో కీసరబాసరగా ఒకపాడుబడ్డదిబ్బలాగావుంది. పరిశోధనకోసం అక్కడక్కడ తవ్వినగోతు లున్నాయి. కాస్త ఎత్తంగావున్న వాగునుంచి కోటలోకి వచ్చిన కాల్వలు చూచాయగా అన వాళ్ళు కన్పిస్తున్నాయి. గురువుగారవన్నీ చూపిస్తూ అన్నారు. 'ఇదుగో మనకు ముందున్న యీవల్లం ఏమైవుంటుందిచెప్పండి!—మాకేం బోధపడలేదు. నవ్వుతూ అయన "చుట్టూ మెరక కనిపిస్తోంది. ఇంత వల్లం వుండడానికి కారణం. ఇది పెద్దచెరువై వుండాలి. మనప్రక్కనేవున్న యీ కాలవ లాలుకూడా చెరువులో కలుస్తోందిచూడండి! అనిచూపించారు.

మరికొన్ని విగ్రహాలూ, కోటకు తూర్పు మిట్టమీదనున్న సింహద్వారపు గుర్తులూ, మరోదిబ్బమీదనున్న బురుజుల అనవాళ్ళు, గుర్రాలు, ఏనుగుల్ని కట్టిన కట్టడాలు, గురువుగారు చూపించారు.

మధ్యాహ్నం విశ్రాంతి సమయంలో ఆయన చెప్పిన విషయాలు ఇవి "ఆనాటి రాజులు మన దేశంమీదికి దండెత్తివచ్చిన విదేశీయుల్ని ఎదిరించి గెలిచారు. ఉత్తర హిందూస్థానంలోని మగధరాజ్యాన్ని జయించారు. రాజపుటానాలోని ఉజ్జయినీవరకు తెలుగు రాజ్యాన్ని స్థాపించారు. ఈ రాజుల్లో 'హాలు'నే రాజు 'సప్తశతి' అనే పుస్తకం రాశాడు. ఇతని కాలంలోనే 'బృహత్కథ' అనే పెద్ద గ్రంథం రాయబడింది. ఇప్పుడు మనం చెప్పుకొనే 'కాశీమజిలీ' లాంటి కథ లన్నీ అందులోవే! ఈ రాజుల కాలంలోనే బౌద్ధమతం మన తెలుగు దేశంలో ప్రచారం జరిగింది. గొప్పగొప్ప కళలన్నీ అభివృద్ధి చెందాయి. లేపాక్షిలోండిలో మనంచూడబోయే 'అమరావతి' స్థూపం ఆనాడు కట్టించిందే!

మేమిలా మాటాడుతుండగానే ఒక కోయ దొర తనకిది దొరకిందని ఒక నాణాన్ని మా గురువుగారి కిచ్చాడు. వెంటనే మకిలంతా తుడిచి దాన్ని గురువుగారు పరీక్షించారు. వెంటనే సంచిలోనుంచి ఒక ఫొటోతీసి చూపించి ఇలా చెప్పారు.

'ఈ ఫొటోలోవున్న నాణెం ఉజ్జయినిలో దొరికింది. సరిగ్గా ఈ నాణెంకూడా దానికి మల్లేనే వుంది. ఈ నాణెంమీద ఓడ గుర్తు కన్పిస్తోంది. చూడండి" అని నాణాన్ని మా చేతికిచ్చారు.

'నాణెంమీద ఓడగుర్తువుంది ఏమిటండీ!అని అడిగింది సుహాసిని. గురువుగారిలాఅన్నారు.

"ఈ గుర్తునుబట్టి శాతవాహన రాజులు ఓడవర్తకం చేసేవారన్నమాట! ఆ నాటి రాజులకు కృష్ణానది వొడ్డునేవున్న ధరణికోట (గుంటూరుజిల్లా) రాజధానిగా వుండేది. ఓడ వ్యాపారం ఆ రోజుల్లో బహుళంగా జరిగేదని యీ ఆధారాలవల్ల మనకు తెలుస్తోంది."

ఆనాటి ప్రజల ఆచార వ్యవహారాలు ఎలా వుండేవండీ?" చంద్రం అడిగాడు. రాజులే మతానికి చెందిన వాళ్ళయితే ప్రజలుకూడా ఆ మతస్థులయి వుండేవారు. యజ్ఞాలు, యాగాలు జోరుగా జరిగేయి. మూఢాచారాలతో అనేక హింసా కృత్యాలు జరుగుతుండేవి ఇక్కడున్నవిగ్రహాన్ని చూచారుగా పాములు, చెట్లు. దేవతలు అన్నింటినీ పూజించేవాళ్లు! కుల మత ద్వేషాలు బాగా పెచ్చుపెరిగి పోయేవి తరచు యుద్ధాలు జరుగుతుండేవి? ఆ సమయంలో ఉత్తర హిందూదేశంలో బుద్ధుడు జన్మించాడు. అతని 'అహింసా' 'సర్వసమానత్వమూ' తీవ్రంగా ప్రచారం జరిగింది."

ఇది మన తెలుగుదేశానికిఎప్పుడువచ్చింది?

'బహుశా క్రీ. శ మొదటి రెండువందల ఏళ్ళల్లోనే మనతెలుగు దేశం వచ్చినట్టుంది. శాతవాహనులరోజుల్లోచివరివారుబౌద్ధమతస్థు లయివుండాలి. ఎందుకంటే 'అమరావతి' 'నాగార్జునకొండ' ఇవి బౌద్ధప్రచారానికిసంబంధించినవే అవి ఆరోజుల్లోనే నిర్మించారు." అన్నారు గురువుగారు.

బుద్ధునికథ మేం చదివాం. కాని అతనొక మహాయోగిగానే తెలుసుకున్నాం. ప్రజల్లో ఇంతమార్పెలా వచ్చిందా? అనే సంశయం పుట్టి గురువుగారినడిగాం. ఆయనిలాచెప్పారు బుద్ధుడు మహాయోగి కాదు. ఇప్పటి మన విప్లవకారులకు మల్లేనే ఆయనా ఒక విప్లవకారి. పైకులాలవాళ్ళు క్రింది కులాలవాళ్ళని యజ్ఞాలని, యాగాలని పేర్లుబెట్టి లక్షలాది డబ్బుదోచుకునిపీడించేవాళ్ళు. అధికారం, పరిపాలనా,వాళ్ళచేతిలోనిరంకుశత్వంగాఉండేది.

అమాయికులయిన ప్రజల్ని నిర్దయగా హింసించేవాళ్లు. ఆసమయంలో ప్రజల్లోని అసంతృప్తిని బుద్ధుడు అర్థం చేసుకున్నాడు. అన్నిరకాల హింసలకి ఎదురొడ్డి నిలిచి ప్రచారంచేశాడు. కులమతాల్లేవు. అందరూ సమానమన్నారు. దేవుడి పేరుతో హింస చేయవద్దన్నారు. పేదలకు సాయం చేయాలన్నారు. ఆ మహత్తరమైన ప్రచారం దేశ విదేశాల్లో ప్రాకిపోయింది. ప్రజలు తమ శక్తిని గుర్తించారు. ... వెల్లువలా దేశంలో తిరుగుబాటొచ్చింది. ప్రజలకుమేలు చేసింది గనకనే ఆనాడు బౌద్ధమతం విరివిగా ప్రచారం జరిగింది' ; అన్నారు గురువుగారు.

నిజం! అవాలేం కర్మ! పదేళ్ళకింద మావూరి బ్రాహ్మలబజారున మాలవాళ్ల నడవడానికి అస్కారం వుండేదికాదట! బ్రాహ్మల అగ్రహారాలన్నీ వండించి ఇచ్చేది మళ్ళీ మాలవాళ్లే! కూలిసంఘాలు, రైతు సంఘాలు వొచ్చాక ఎంత మార్పొచ్చింది! 'ఓరేయ్' 'గిరేయ్' అనికూడా ఇప్పుడు వాళ్ళని పిలవరు. మర్యాదగా పలకరిస్తారు. ఇలాగే ఆనాడింకా ఘోరంగా వుండివుండేది. అప్పటి సంఘాలకి మల్లేనే బౌద్ధమతంవచ్చి వుంటుందని మాలో మేమనుకున్నాం!

పొద్దు పడివాలకముందే గురువుగారు కొన్ని ఫొటోలు తీశారు. సింహద్వారం పక్కనేవున్న పాతశెండాని పూడదీసి కొత్త శెండాన్ని గురువుగారు తగిలించారు. కోయ గూడెం చేరే సరికల్లా మహా కోలాహలంగా వుంది. ఎవరికో దెయ్యంపట్టిందంట. అంతా హడావుడి. కొంతమందికి 'గణం' పూనింది. మేం కంగారు పడతామేమోనని గురువుగారు మమ్మల్ని మా గుడిసెలోనే వుండిపొమ్మని, ఆయ వొక్కరే వెళ్ళారు.

చాలా పేపటికిగాని ఆ అలజడి తగ్గలేదు. గురువుగారొచ్చారు. 'ఈ దయ్యాలగొడవ ఏంటని?' అడిగాం. "దయ్యాల్నిగురించి వివరంగా రేపు వెళ్లేటప్పుడు చెబుతాను. 'అమరావతికి,చీకటితో బయల్దేరాలి'అన్నారు గురువుగారు.

— చిరంజీవి

ఆంధ్రరాష్ట్ర రైతుసంఘ తీర్మానాలు

నష్టపరిహారంలేకుండా జమీందారీపద్ధతిని రద్దుచేయాలి

సాకులుచెప్పడం ప్రజామంత్రులు చేయవలసిన పనికాదు

సెప్టెంబరు 8, 9, 10 తేదీలలో బెజవాడలో ఆంధ్రరాష్ట్ర రైతుసంఘం జనరల్‌బాడీ అత్యవసర సమావేశంజరి గింది. సంఘాధ్యక్షులగు శ్రీ ముక్కామల నాగభూషణంగారు సమావేశము నకు అధ్యక్షత వహించారు. వివిధ జిల్లాలనుండి 67 గురు సభ్యులు, ప్రత్యే కాహ్వానంపై 8 గురూ హాజరయినారు.

ప్రథమంలో రాష్ట్రరైతు సంఘప్రధాన కార్యదర్శి నండూరి ప్రసాదరావుగారు సంఘకార్యకలాపమును వివరిస్తూ నేడు రైతాంగము ముందున్న సమస్యలను వివరించారు.

తీర్మానములు

పశ్చిమ గోదావరిజిల్లా రైతునాయకు డగు పేటేటి వెంకటరత్నంగారి మృతికి సానుభూతిని దెల్పుతూ అధ్యక్షుడు ప్రతిపాదించగా, సభ్యులెల్లరూ నిలబడి ఆమోదమును తెల్పారు.

జమీందారీ విధానం రద్దుకావాలి

పిమ్మట జమీందారీ విధానమును గూర్చిన తీర్మానమును నండూరి ప్రసాదరావుగారు ప్రతిపాదించగా చింతం సత్యనారాయణదాసుగారు బలపర్చారు, తీర్మాన సంగ్రహ రూపం ఇది :

జమీందారీ విధానమును రద్దుచేయుటకు చాలా టెక్నికల్ అడ్డంకులు కల వనీ, ఇండియామంత్రి అనుమతి కావలసివుండుననీ, అందుచే రద్దుచేయు విషయం వాయిదావేసి, ప్రకాశం కమిటీ నివేదిక ననుసరించి బిల్లు ప్రవేశపెట్టబడుననీ ప్రధానమంత్రి చేసిన ప్రకటన ఆశాభంగమును కల్గిస్తున్నది. నేటి వ్యావసాయిక దుస్థితికి ప్రధాన కారణాలలో ముఖ్యమైనది ఈ జమీందారీ విధానము. దీనిని తక్షణంరద్దుచేయనిదే ఎట్టి వ్యావసాయిక పునర్నిర్మాణం సాధ్యంకాదు. ప్రకాశం బిల్లు ప్రకారం కొన్ని ఎస్టేట్లలో శిస్తులు తగ్గగలవేగాని ఇతర జమీందారీబాధలు అట్లే వుండగలవు. జలాధారాలు, అడవులు, బీళ్ళు సాముదాయిక భూములు మున్నగువాటిపై జమీందారుల పెత్తనం ఉన్నంతకాలం రైతులను పీడించే ఆయుధాలను వీరి చేతులలో వుంచటమే అవుతుంది. అంతేగాక, 2360 సంఖ్యలోనున్న మేజరు ఈనాము గ్రామాలన్నీ అట్టుమంది తొలగించబడుట వల్ల ఆ గ్రామాలలోని రైతులు జిరాయితీ హక్కును పోగొట్టుకొని అగ్రహారీకుల దయాదాక్షిణ్యాలపై ఆధారపడవలసిన వారౌతారు. కాబట్టి స్వల్పసంస్కరణలను మాత్రం గావించు ప్రకాశం బిల్లు వల్ల రైతులకు ప్రయోజనమేమీ వుండబోదు. తక్షణం జమీందారీ విధానమును రద్దుచేయుట పై మంత్రివర్గం శాసనంగావించాలి. ఇండియా మంత్రి అడ్డంకినిగూర్చి బ్రిటిషు ప్రభుత్వముతో బ్రహ్మాండమగు పోరాటాలను జరిపిన కాంగ్రెసు నాయకులు భయపడవలసిన పనిలేదు. లోగడ ప్రధాన మంత్రిగా రాజగోపాలాచార్యులుగారు శాసనసభలో జమీందార్లు ప్రభుత్వోద్యోగులలో నున్న వారేననీ ఎట్టి నష్టపరిహారం లేకుండా, వీరు తొలగింపబడవచ్చుననీ చెప్పియున్నారు. ఇంతసులభమైన సమస్యపై మంత్రివర్గం సాకులు చెపుతూ కాలయాపన చేయుట భావ్యంకాదు. వెంటనే ఎట్టి నష్టపరిహారం లేకుండా జమీందారీ పద్ధతిని రద్దుచేయాలి.

బిర్లాకు డాల్డా ఫ్యాక్టరీ ఇవ్వడం అన్యాయం

నంద్యాలలో వనస్పతి ఫ్యాక్టరీని పెట్టుటకు బిర్లాకు లైసెన్సు నిచ్చుటను నిరసిస్తూ ఐ. సదాశివన్‌గారు తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. బిర్లాకిచ్చిన లైసెన్సును రద్దుచేయవలసినదనీ, లైసెన్సుకు దరఖాస్తులు పెట్టిన స్థానిక పెట్టుబడిదార్లకు అనుమతీయవలసినదని ఈ తీర్మానంలో కోరబడింది. మద్రాసు మంత్రివర్గం బిర్లాకు లైసెన్సు నివ్వబడటమును సమర్థించుటను తీర్మానంలో ఖండించబడింది.

చలసాని వాసుదేవరావుగారు ఒక సవరణను ప్రతిపాదించారు. స్థానిక ప్రజల, రైతుల, వర్తకుల పెట్టుబడి, సహాయాలతో ప్రభుత్వయాజమాన్యమున సహకార పద్ధతులపై పరిశ్రమలను నడపాలని ఈ సవరణ సారాంశం. వాసుదేవరావుగారి సవరణనెగ్గింది. సవరించబడిన తీర్మానం ఏకగ్రీవంగాఅంగీకరించబడింది.

పోలీసు నిర్బంధాలపై నిరసన

రాష్ట్రం నలుమూలలా రైతులూ, కార్మికులు తమహక్కులనుసంపాదించుకొనుటకై ఆందోళనచేస్తూ వుంటే మంత్రివర్గం పోలీసులను, మలబారు స్పెషల్ పోలీసులను వినియోగించిదారుణ నిర్బంధ విధానానికి పూనుకొనుటను గర్హిస్తూ గారపాటి సత్యనారాయణగారు ఒక తీర్మానాన్ని ప్రతిపాదించారు. పోలీసు దౌర్జన్యాలకు గురియై గోల్డెన్ రాక్‌లో మరణించిన రైల్వేకార్మికుల యొక్క, మద్రాసు కార్పొరేషన్ కార్మికులు అంకమ్మగారి యొక్క కుటుంబములకు సానుభూతి తెల్పబడింది. బొంబాయి రాష్ట్రంలోని అమల్నేరులో గూడా పోలీసుల కాల్పులకు గురియై మరణించిన కార్మికనాయకుడు శ్రీపతి పటేల్ కుటుంబమునకూ, ఇతరులకుటుంబములకూ సానుభూతినందజేస్తూమరొక తీర్మానం ప్రతిపాదించబడినది. రెండు తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదింపబడినవి.

- సాగుచేసేవారికే భూమిపై హక్కుండాలి
- ధాన్యానికి కనీసధర నిర్ణయించాలి
- పోలీసు దౌర్జన్యాలకు స్వస్తిచెప్పాలి

భూస్వామ్య సంబంధాలు— కౌలుదార్ల సమస్య

పిమ్మట నండూరి ప్రసాదరావుగారు కౌలుదార్ల సమస్యనుగూర్చి తీర్మానాన్ని వుపపాదించారు. చలసాని వాసుదేవరావుగారు దానిని బలపర్చారు.

ప్రభుత్వం ఏర్పరచిన భూస్వామ్య సంబంధాలవల్ల భూమి రైతులచేతులలో నుండి క్రమక్రమంగా వ్యవసాయేతరులగు వారి చేతులలోనికి పోతున్నదనీ, కౌలుదార్లు వ్యవసాయ కూలీల సంఖ్య హెచ్చుతూ వున్నదనీ, ఇటీవల ఈ మార్పు మరింత వేగంతో జరుగుతున్నదనీ, కౌలుదార్ల కెట్టి రక్షణలు లేక, విపరీతమగు మక్తాలు చెల్లిస్తూ వుండటంవల్ల, భూమిని అభివృద్ధిచేయలేక పోతున్నారనీ, ఇందువల్ల భూములు నిస్సారమై, పంటలు తగ్గి కరువుకాటకాలు వచ్చుటకు హేతువగుచున్నదనీ, తీర్మానంలో వివరించబడింది. కాబట్టి, ఇట్టి వినాశకరమగు ప్రస్తుత భూస్వామ్య విధానమునుగూర్చి, రైతుచేతులలోనుండి భూమిపోతుండాను ప్రస్తుతంఉన్న కవులుదార్లకు కవుల హక్కులను కల్గజేస్తూనూ తక్షణం శాసనంచేయాలని కోరబడింది. ఇందుకై ఈ క్రింది సూచనలు చేయబడ్డవి.

(1) జమీందారీ విధానం రద్దు చేయబడాలి.

(2) 50 ఎ॥లకు పైన మాగాణి, లేక 100 ఎ॥లకు పైన మెట్టభూమినికల్గియున్న భూస్వాముల భూమిని 1-1-46 నాటికి కౌలుకు చేస్తున్న కౌలుదార్లకు శాశ్వత కవులు హక్కులు కల్గజేయాలి.

(3) 50 ఎ॥ల లోపు మాగాణిగాని, లేక 100 ఎ॥లలోపు మెట్టగాని కల్గివున్న భూస్వాములు స్వయంగా సాగుచేసుకోవాలి. 1-1-46 నాటికి వీరు భూములను కౌలుదార్లు కౌలుకు చేస్తుంటే అట్టి భూముల కవుళ్ళను శాశ్వత కవుళ్ళుగా మార్చాలా, లేక భూస్వామికి స్వయంగా సాగుచేసుకొనుటకీయాలా అని నిర్ణయించుటకు ఆర్బిట్రేషన్ బోర్డులేర్పడాలి.

(4) కౌలుకు చేసే వారిక్రింద 50ఎ॥ పైన మాగాణిగాని 100 ఎ॥ల పైన మెట్టగాని, కౌలుభూమిగాని, స్వంతభూమి కౌలుభూమి కలిపిగాని వుండరాదు. ఉన్నచో ప్రభుత్వం హెచ్చు భూమిని ఇతరులకు కవులకు ఇప్పించవలెను.

పండిన పంటలో ¼ వంతును న్యాయమైన మక్తారేటుగా నిర్ణయించాలి.

ధాన్యం ధరలు

పిమ్మట ధాన్యంధరలను... తీర్మానమును చలసాని వాసు... గారు ప్రతిపాదించగా చింతం సత్యనారాయణదాసుగారు బలపర్చారు. తీర్మానంలో ఈ క్రిందివిధంగా వుంది.

ఈనాడు జీవితావసర వస్తువుల ధరలన్నీ నామమాత్రముగా కంట్రోలు చేయబడి విపరీతమగు ధరలకు అమ్మబడుతూ వున్నవి. ధాన్యానికి కనీస ధరలు నిర్ణయింపబడనేలేదు. నిలకడలేని ఈ ధరలవల్ల రైతు విపరీతంగా నష్టపోతున్నాడు. ప్రభుత్వం కొనుటకై నిర్ణయించిన ధాన్యం ధరకూడా రైతుకు ముట్టడంలేదు. దాదాపువ్వేచ్ఛావ్యాపారం సాగేబజార్లో రైతుఅమ్ముకొనే ధాన్యమునకు తక్కువధరలు రావటం. కొనే జీవితావసర వస్తువులకు హెచ్చు ధరలు ఇవ్వవలసిరావటం. ఈ జీవితావసర వస్తువుల సప్లయి యైనా గ్యారంటీ లేకపోవడంవల్ల దొంగమార్కెటులో కొనవలసిరావటంజరుగుచున్నది రైతు నడిబజారులోనే దోచుకోబడుచున్నాడు. ఈ పరిస్థితులనే గనుక సాగనిస్తే ఆర్థిక క్షోభయేర్పడు తరుణంలో పారిశ్రామిక వస్తువుల ధరలకన్న వ్యవసాయపంటల సరుకులు త్వరగా పడిపోయి రైతుసర్వనాశనం కాగలదు. కాబట్టి ఇన్ల్ఫేషన్ ధరల వెనక ధాన్యం ధరలు పరుగెత్తాలని కోరటంవల్ల ధరలు తీగచుట్టవలె పైకి ఎక్కుతూనే వుండటం, ధాన్యం ధరలు ఎప్పుడూ చాలా వెనకబడివుండటంజరుగుతుంది. అందుచే ధరలన్నీ నిలకడగావుండునట్లు కంట్రోలు చేయబడాలనీ, ధాన్యమునకు కనిష్ఠ ధరలను నిర్ణయించి, అంతకు తగ్గకుండునట్లు చేయాలనీ, జీవితావసర వస్తువులగు ఎరువులు, పనిముట్లు, బట్టలు మున్నగువాటిధరలను రైతుల కందుబాటులో నుండునట్లు తగ్గించి, వీటిని ప్రభుత్వమే కోటాపద్ధతిపై రైతులకందీయవలెనని, కూలీలకు కనీస వేతనములను నిర్ణయించవలెనని కోరబడింది. మెరకవడ్లకు బస్తా 15 రు 12 రు కనిష్ట ధరగా నిర్ణయించవలెనని కోరబడింది

• ధరలను గురించిన భాగమునకు

(మిగతా 10 వ పేజీలో)

ఆంధ్రమహాసభ పిలిచింది!

తెలంగాణ ప్రజలలో వస

దేశముఖులు, వారి రౌడీబ

క్రదవెండిలో కొమరయ్య మరణించిన తర్వాత ప్రజలు, విసునూరు దేశముఖ్ రౌడీల తుపాకి గుండ్లకు ఎదురు నిలచి పోరాడారు. వారి వీరోచిత ప్రతిఘటన తక్కిన గ్రామాల ప్రజలలోకూడ, ఉత్సాహాన్ని కలిగించింది. వీరిలో పాలకుర్తి ఒకటి.

పాలకుర్తి పోలీసుపటేలు విసునూరు దేశముఖు సహాయంతో, ప్రజలను దోచుకోవడమేగాక, స్త్రీలను చెరిచే రాక్షస కృత్యాలుకూడ చేస్తూవుండేవాడు. గత సంవత్సరంనుంచి, ఇక్కడి రైతులపై పోలీసులు నడిపిన ఖూనీకేసులో దొంగసాక్ష్యమిచ్చి, ప్రజలను హింసించడంలో ప్రధాన పాత్రవహించాడు. ఇతడు ఎన్ని దొమ్మీలు చేయించినా ప్రభుత్వం చర్య తీసుకోకపోవడం వలన, ప్రజలే తమ ఆత్మరక్షణకు పూనుకున్నారు.

కడవెండిలో, దేశముఖు వ్యవసాయాన్ని పాలేరులు బహిష్కరించారు. కొన్నిరోజుల తర్వాత కూలిని నెలకు 40 శేర్లనుంచి 60 శేర్ల ధాన్యం వరకు పెంచగా పనిలో ప్రవేశించినారు. వ్యవసాయకూలీలు (రోజువారిగా పనిచేసేవారు) పూర్తిగా బహిష్కరించారు.

ధర్మాపురంలో అక్కడి మక్తాదారు వ్యవసాయాన్ని కూలీలు, పాలేరులు బహిష్కరిస్తే, 4-5 రోజులవరకు దొడ్డిలోని ఆవులనుగూడ విడిచిపెట్టే దిక్కులేకుండా పోయింది.

ఇతర గ్రామాలలోగూడా వారి ఏజెంటులకు ఇదే గతి పట్టింది. పనిపాటలవారు. వీరికిచేసే పనులన్నిటినీ మానివేశారు.

ఈ పోరాటంలో పాల్గొన్న 10-12 గ్రామాల ప్రజలు, ప్రతిఘోషా, తమ తమ గ్రామాలలో ఊరేగింపులు, బహిరంగ సభలు జరుపుతూవచ్చినారు. ప్రతి యువకుని చేతిలో ఎర్రజెండా ఎగిరింది. ప్రతి పౌరునినోట "ఆంధ్ర మహాసభకు జై" అనే నినాదాలురాసాగినవి. ఎక్కడవిన్నా కొమరయ్య స్మరణమే. కొమరయ్య త్యాగం వృధా గాకూడదనే దీక్ష ప్రజల్లో బాగా నాటుకుపోయింది.

వ్యతిరేకుల పలాయనం

వినునూరు దేశముఖు అంతకు పూర్వం, ఎన్నడు ఇల్లువిడిచి వెళ్లాడో గాని, ఈనాటికి ఇల్లు చేరుకోలేదు. హైద్రాబాదులో కాలం గడుపుతున్నాడు. కడవెండిలో నివసిస్తూవున్న ఇతనితల్లి ఎవరికితెలియకుండా, ఒకరాత్రిగ్రామాన్ని వదిలి వినునూరు చేరుతున్నది. ఇంట్లో ఏమీసామానులేకుండా, డబ్బుతో సహా సర్దుకొని వెళ్ళింది అక్కడ ప్రస్తుతము రిజర్వుపోలీసులు కాపురం చేస్తున్నారు.

హంతకులకు నాయకత్వం వహించిన మెహ్కెల్అలీ జాడలేదు. అన్ని గ్రామాలలోని ఏజంట్లు బ్రతికివుంటే బలుసాకు తినిఅయినా జీవించవచ్చుని తమతమ బంధువుల ఇండ్లకు వెళ్ళిపోయారు, ఈనాటికి వారు తమఇండ్లకు చేరుకోలేదు. చిన్న ఏజెంట్లు తమ తమ గ్రామప్రజల కాళ్ళపైనబడి రక్షించండని బ్రతిమాలుకుంటున్నారు. కొందరు

ఆంధ్రమహాసభ లేని గ్రామాలకు వెళ్ళి తలదాచుకున్నారు.

కలలోగూడా ప్రత్యక్షమవుతూ వుండే రౌడీలు, వెతికినా దొరకడం లేదు. దేశముఖుకు రిజర్వుదళాలుగా పనిచేసే వినునూరు హరిజనులు, పద్దెల్లు ప్రజల జోలికి పోమని చెంపలు వేసుకున్నారు.

ఇక పోలీసు అధికారులో ?

ఇంతవరకు, దొంగసాక్షులనుతెచ్చి, కోర్టులో కేసులు నడిపించి. ప్రజలను కార్యకర్తలను అరెస్టుచేసి గ్రామాలలో ప్రజలపైన హింసాకాండనుసాగించడం తేలికని భావించుతూవచ్చిన పోలీసు అధికారులకు, దొంగసాక్ష్యాలు దుర్లభమైనవి. పోలీసులు గ్రామానికి వస్తే, గ్రామసంఘం అనుమతిలేనిదే వారికి మంచినీళ్ళుకూడా దొరకడం అసాధ్యమయింది. దొంగసాక్ష్యాలద్వారా కేసులు నడుపడం మునుపటంత తేలికగాదని తేలింది.

ఆంధ్రమహాసభ పిలిచింది ప్రజలు కదిలారు.

ప్రజలు అసమ్మతి ప్రదర్శనాలు, బహిరంగసభలు జరిపి, జమీందారుల రాక్షసచర్యలను, ప్రభుత్వపు ప్రమాదకర నిర్లక్ష్యపు వైఖరిని ఖండివాలనీ, హైద్రాబాదు కమ్యూనిస్టుపార్టీ, ఆంధ్రమహాసభ పిలుపు ఇచ్చినాయి. 25 వ జూలై "కడవెండి దినోత్సవం"గా ప్రకటించబడింది.

జిల్లాలలో ఒకరాజకీయ సమస్యపై, అసమ్మతి ప్రదర్శనాలు జరుపుటకు ఇదే మొదటిసారి. పట్టణాలలో ఈ ప్రదర్శనాలపై లాఠీ ఛార్జీలు జరుగుతాయని వదంతులు బయలుదేరాయి. అయినా గ్రామ, పట్టణ ప్రజలు ధైర్య సాహసాలతో ముందుకు వచ్చారు.

సూర్యాపేటలో లాఠీఛార్జీ జరుగుతుందని పట్టణంలోనేగాక గ్రామాలలో కూడా వదంతులు వ్యాపించాయి. గ్రామపెత్తందారులు, దేశముఖులు, ఒకవైపు వదంతులను వ్యాపింపజేస్తూ, రెండవవైపున, స్వయంగా బండ్లుకట్టుకొని లాఠీఛార్జి జరుగుతుండగా వినోదం చూడాలని సూర్యాపేటకు వచ్చినారు. అయినా ప్రజలుభయపడలేదు. ఆరోజుపట్టణంలో సర్వవ్యాపిత సమ్మె జరిగింది. గుమాస్తాలు, హమాలీలు, మిల్లు కూలీలు, విద్యార్థులు అంతా 800 మంది తమ తమ సంఘాల నాయకత్వాన, జండాలను తీసుకొని, కమ్యూనిస్టుపార్టీ కార్యాలయం నుంచి, వినాదాలిస్తూ బయలుదేరారు మొత్తం 1500 మంది పాల్గొన్నారు. పోలీసులులేరు, లాఠీఛార్జీలేదు. ఊరేగింపు జయప్రదంగా సాగిపోయింది.

హుజూరునగరంలో, ఆరోజు రైతులంతా ఒకపూట పనిమానివేసి, ప్రదర్శనంజరిపారు. 1000 మంది పాల్గొన్నారు.

కాని నల్లగొండజిల్లాలో ఎక్కడా బహిరంగసభలకు ప్రభుత్వం అనుమతి ఇవ్వలేదు.

గ్రామాలలో వారంరోజులదాకా ప్రదర్శనాలు, బహిరంగసభలు సాగినవి. వీటిలో చాలా ప్రజల చొరవతోనే జరిగాయి.

ఖమ్మంలో జరిగిన పెద్ద బహిరంగ సభలో, కాల్పులకు నిరసన తెలుపుతూ తీర్మానాలు చేశారు. హైద్రాబాదులో జరుగవలసిన సభను ప్రభుత్వం నిషేధించింది.

ఈప్రదర్శనాలలో, సభలలోమొత్తం 15000 మందికిపైగా ప్రజలు పాల్గొన్నారు.

పోలీసు అధికారుల కుట్రలు

తెలంగాణా అంతటా ప్రజలు కదిలి ముందుకు వస్తూవుంటే. పోలీసు అధికారులు మాత్రం తమ కుట్రలను సాగిస్తూనే వున్నారు. కొమరయ్యను కాల్చిచంపిన కేసులో, ఆంధ్రమహాసభవైపునుంచి ఇచ్చిన సాక్ష్యానికి వ్యతిరేకంగా మరికొంత సాక్ష్యాన్ని తయారుచేసి, కేసును బలహీనంగాచేసి, కొట్టివేయించడానికి ఇప్పటినుంచే ప్రయత్నాలు సాగుతున్నాయి, దీనికి పోలీసుశాఖ. ఉన్నతాధికారులుకూడా తోడ్పడుతున్నారు. హంతకులను పోలీసులు అరెస్టుచేయలేదు. సరికదా, 4 గురు, కోర్టుకువచ్చి, తమను జామీన్పైన విడుదలచేయమని కోరితే, మేజిస్ట్రేటు నిరాకరించాడు. అప్పుడు ఆ నలుగురిలో ఒకరయిన జీవంజి నర్సయ్యను, అతని మీద నేరం రుజువు కాలేదని, విడుదల చేయించారు. తర్వాత, తక్కిన ముగ్గురినికూడా, వారినుంచి ఏమీ ప్రమాదం లేదని, విడుదల చేయించినారు. ఈ విధంగా హంతకులకు పోలీసులు బహిరంగంగా రక్షణ ఇస్తున్నారు.

మరొకవైపు ప్రజలపైన, కార్యకర్తలపైన ఇప్పటికి సుమారు 9 కేసులు తెచ్చారు. వీటిలో దొమ్మీ, దొంగతనము మొదలగునవికూడావున్నాయి. ఒక్కొక్క కేసులో 30-40 మందిని చేర్చారు: దొంగసాక్ష్యాలుతేవడానికివిశ్వప్రయత్నం చేసినా, లాభంలేకుంటే, దూరపుగ్రామాలనుంచైనా తేవాలని చూస్తున్నారు.

ఈ కేసులు ఎంత బూటకపువో ఒక్క ఉదాహరణచాలు. కామ్రేడ్ యాదగిరిరావు ఆ ప్రాంతపు ముఖ్యకార్యకర్తలలో ఒకరు, వేరే పనులవల్ల అతడు పోరాట సమయంలో అక్కడలేడు. మహా

హైద్రాబాద్ సంస్థాన ప్రజాఉ

తాలూకాలోవున్నా, అతనిపైనకూడా కేసును తెచ్చారు.

ఈ న్యాయవంలో కేసులు తేవడానికి కారణం లేకపోలేదు.

పోలీసులు వెనుకటి మాదిరిగా, కేసులు, దెబ్బలతో, ఉద్యమాన్ని అణవలేమనే నిశ్చయానికి వచ్చారు. ఆంధ్ర మహాసభ నిర్మాణయుక్తంగా దొమ్మీలకు ప్రోత్సహించుతున్నదనీ, గ్రామాలలో సాక్షులు వచ్చే వారెవ్వరూలేరని, 'శాంతి భద్రత'లకు ప్రమాదమున్నదని కారణాలను చూపెట్టుతూ, తాము స్థాపించదలచిన్న పోలీసు రాజ్యాన్ని సమర్థించుకొన చూస్తున్నారు



★

దేవుల
వెంకటేశ

ఇంత ఆందోళన
నిష్పాక్షిక విచారణ

గోల్డెన్‌రాక్‌లో
హారిసన్‌దొర చే
ప్రకాశంగారు సమర్థించన

- సైమన్ కమీషన్‌ను దేశం అంతా ధిక్కరి... గుండెలెచ్చి నిలిచిన వీరుడు ప్రకాశం, నేడు ...
- సేలంలో కాంగ్రెస్ జండాను చింపి, తగలబె... భయపడి పారిపోయిన పికెటపంద హారిసన్ నే...
- రెండూ రెండు భిన్నప్రకృతులు అయినా, ... చేస్తున్న అత్యాచారాలను మన ప్రధానమంత్రి స...

సెప్టెంబరు 5 వ తేదీ, గోల్డెన్‌రాక్‌లోని రైల్వే వర్కర్సుయూనియన్ ఆఫీసులో ఎస్. ఐ. ఆర్. సమ్మెకమిటీ సమావేశం అవుతుంది. కవివించిన కార్మికుడినల్లా పోలీసుస్టేషనుకు ఈడ్చుకుపోయి కొట్టి, రైల్వే మానేజరుకు క్షమార్పణ పత్రాలు వ్రాయమని నిర్బంధిస్తూన్న పోలీసు చర్యలపై లోపల చర్చ జరుగుతుంది. 500 మంది కార్మికులు ఆఫీసు ఆవరణలో కూర్చుని ఆతురతతో సంగతులు తెలుసుకుంటున్నారు.

మలబారు పోలీసుల విజృంభణ

సెప్టెంబరు 1 వ తేదీ నాటినుంచి గోల్డెన్‌రాక్‌లోని కార్మిక పేటలలో మలబారు స్పెషల్ పోలీసులను విచ్చలవిడిగా వదిలిపెట్టారు. ఇళ్ళలో, దారి కార్మిక నాయకుల్ని తీవ్రంగాకొట్టి, పోలీసుస్టేషన్లకు తీసుకుపోవడం, లుపుస్టేవరకు కొట్టి లేకుండా శిక్షలు వేయ 1930-32,-42 ల... కాలు వీనిముందర ... ఈ దురంతాలకునిలవ... కుటుంబాలు యూనియ... వచ్చారు. సమ్మెచేస్తు... ఆంగ్లో - ఇండియన్ల కుటుంబాలు యూనియ... వచ్చారంటే ఆలోచిం...


కామ్రేడ్ ఇస్మాయి... నుంచి ఆఫీసుకి వస్తూ... వుండా మలబారు పోలీ... నను కొట్టి లార్రీల్లోకి ప్రక్కనేవున్న పదిపది... ర్థులు, కార్మికులు అది...

నిజామాంధ్రులు లేచారు!!

...న్న చైతన్యాన్ని చూచి

...గం తోక ముడుస్తున్నారు

...వ్యమంలో నూతన ఘట్టం



★

...పల్లి
...శ్వరరావు

...తర్వాత, ప్రభుత్వం ...అవేక్షమనీ, పోలీ...

...సులు విచారణ సాగించుతూనే ఉన్నారనీ చట్టాన్ని వ్యతిరేకించినవారిపైన చర్య తీసుకుంటామని, ఆగస్టు 5 న ఒక ప్రకటన చేసింది. దీనిఅర్థం దేశముఖు దుండగాలను విచారణ చేయమనీ ఎదురు ప్రజలపైనే చర్య తీసుకోబోతున్నామనీ, కాక మరేమిటి ?

అయితే ప్రజలు భయపడటంలేదు. పోరాటం జరుగుతున్నప్పటినుంచీ, ప్రభుత్వం తమపై ఏమిచర్యతీసుకో నున్నదో వారికితెలుసు హంతకులకు ప్రభుత్వం రక్షణఇవ్వడం ఇదిమొదటిసారి గాదు. ఇంటింటికి ప్రచారంసాగించి, ప్రజలంతా ఎంతటి త్యాగానికైనా సిద్ధపడుతున్నారు.

కార్మికులపై
...న దురంతాలు
...చర్యలేమిటో చూడండి

...స్తున్నరోజుల్లో పోలీసు తుపాకులకు ఎదురుగా ...ద్రాసులో ప్రధాని
...ట్టినందుకై రాజాజీ సంజాయిషీ అడుగుతాడని ...పతిర్లున్నపల్లిలో పోలీసు నూపరింటెండెంటు.
...నేడు గోల్డెన్‌రాక్‌లో ఆ హారిసన్ ప్రజలపై ...సర్దించాడు ! చిత్రంగాలేదూ ?

...మళ్ళీచేతులునెప్పు... విచారణ యేమీ ...డం సాగించారు, ...గో జరిపినదురం ...ందుకూకొరగావు. ...కీక 50-60 కార్మిక ...న్ ఆఫీసుకు లేచి ...న్న 89 మంది ...లో 40 మంది ...న్ ఆఫీసుకు లేచి ...వండి ! ...లీఖాన్ తవయింటి ...ండగా ఒక లారీ ...నుంచివచ్చి ఆయ ...తోసేశారు, ఆ ...హేసుమంది విద్యా... ...మూచి వెంటనేవచ్చి అల్లాకొట్టడానికి వీలులేదనీ, ఇస్మాయిల్ ఖానును విడిచిపెట్టమనీ అడిగారు. సార్జంటు వెంటనే లాఠీఛార్జీకి ఆజ్ఞ యిచ్చాడు కృష్ణాజిల్లా గన్నవరంలో చూశాముగా వాళ్ళపద్ధతి, అదేమాదిరిగా వెనకముందు చూడకుండా లాఠీఛార్జీ ప్రారంభించారు. కార్మికులు ఒక్క నిముషముకంటె వోపిక పట్టలేకపోయారు. పోలీసుల చేతులలోని లాఠీనే లాగివేశారు. దానితో మలబారు పోలీసులు లాఠీతిప్పి పారిపోయారు. తమకారులోనే పడివున్న కామ్రేడ్ యిస్మాయిల్‌ఖాన్‌మీద తమకసిఅంతా తీర్చుకున్నారు.

కొద్ది నిముషాలలో సర్కిల్‌ఇన్‌స్పెక్టరు ఖాదరు ఒక లారీనిండుగా తుపా

(మిగతా 10 వ పేజీలో)

జమీందారుల కుట్రలు.

దేవరుప్పుల ప్రజా ఉద్యమానికి ఒక ముఖ్య కేంద్రం. మొదట్నించి ఈ గ్రామంలో చీలికలు లేకుండా, చుట్టుపట్టు గ్రామాలకు ఆదర్శంగా, ఆయువుపట్టుగా వుంటూవచ్చింది. ఇక్కడ జమీందారీ వ్యతిరేకపోరాటంలో ధనిక రైతులుగూడా ప్రజలతో కలిసి వచ్చారు. వీరిని ప్రజలనుంచి విడదీయడానికి మొదటినుంచి విశ్వప్రయత్నాలు జరిగాయి. పోరాటం తర్వాత, దేశముఖు ఒక ఏజెంటును, వీరిదగ్గరకు శాంతి దూతగాపంపి, దేవరుప్పుల గ్రామాధికారమంతా, ధనిక రైతులకే కట్టిపెడుతాననీ, పోరాటంలో ప్రజలవైపున వుండవద్దనీచెప్పి పంపాడు. ఈ ఏజెంటు మంతనాలు జరుపుతున్న సమయంలో, 100 మంది యువకులు, ప్రజలు, రాజీ బేరాలకు అసమ్మతి తెలుపుతూ ప్రదర్శనంచేశారు. దానిని చూచి ఆ రాయబారి భయపడి పలాయనం చిత్తగించాడు. తర్వాత రైతులు, ఏవిషయమైనా ఆంధ్రమహాసభ ద్వారానే పరిష్కారం కావాలిగాని, వ్యక్తిగతంగా సంప్రదింపులు జరపడం సాధ్యం కాదని ప్రత్యుత్తరమిచ్చారు.

ముంద్రాయిగ్రామంలో కడారు నర్సింహారావు, (పెత్తందారు) గ్రామంలో కొందరు తటస్థంగావున్న రైతులతో, ఆంధ్రమహాసభ వలన తమ ధనమాన ప్రాణాలకు ప్రమాదమున్నదని వ్రాసిన కాగితంపైన, తాము సంఘంలో చేరడం లేదని వ్రాసియిచ్చినట్లుచెప్పి, సంతకాలు తీసుకోడానికి ప్రయత్నించాడు. ఈ సంగతి అక్కడ అర్గనైజరుకు తెలిసి, 150 మంది ప్రజలతో గ్రామంలో ఒక ప్రదర్శనంజరిపి, ఇటువంటి పనులు జరుపకూడదని హెచ్చరించాడు. అంతటితో, కడారు వారు నోరుమూసుకున్నారు.

గ్రామాలలో జరుగుతున్న ప్రదర్శనాలను, సభలను, జమీందారులపై దాడి చేయడానికి సన్నాహాలుగా చిత్రించి, పోలీసులు రిపోర్టులు తయారు చేస్తున్నారు. ఇటీవల జనగామకు దౌరాపైన (టూరు) వచ్చిన పోలీసుశాఖ మంత్రి తెల్లదొర, గ్రిగ్సన్‌గారి కాళ్ళపైన దేశముఖులంతా పడి తమకు రక్షణ ఇవ్వాలని ఏడ్చారట. 'మేము మీ కొరకుగాకుంటే మరెవ్వరికొరక'ని ఆ తెల్లదొర ఈ నల్లదొరలకు హామీఇచ్చాడట. వెంటనే 100 మంది రిజర్వు పోలీసులు విసునూరు చేరారు.

ప్రజలు తమరక్షణకు తామే పూనుకున్నారు

పాలకుర్తిలో చాకలి అయిలమ్మ పొలాన్ని విసునూరు దేశముఖు స్వాధీనంచేసుకుంటే. అయిలమ్మ పోలీసుశాఖామంత్రి అయిన ఈ గ్రిగ్సన్‌గారి వరకూ మొరపెట్టుకుంది. కాని జమీందారుల అక్రమాలను సమర్థించ పూనుకున్న అధికారవర్గం ఈ మాటను పెడచెవిని పెట్టింది. పైగా పంటను రక్షించడానికి వచ్చిన ఆంధ్రమహాసభ కార్యకర్తలపై దొంగతనం కేసు నడిపించింది. కడవెండి పోరాటం తర్వాత, అయిలమ్మ, స్వయంగా పొలాన్ని స్వాధీనం చేసుకున్నది. దేశముఖు. అతని ఏజంట్లు ఏమి చేయలేక గుడ్లు మిటకరిస్తూ చూస్తున్నారు.

జీవంజి నర్సయ్య, రౌడీ : ప్రజలపైన దేశముఖు జరిపిన ప్రతి దౌర్జన్యములో వీడికిభాగముంది. కొమరయ్యను చంపినవారిలో వీడొకడు. అయితే పోలీసులు వీనిని వదలివేశారు ఇంటికి వచ్చిన నరసయ్య గ్రామంలో ప్రజా ఉద్యమం యెదుట నిలబడలేకపోయాడు, ప్రజలు పరాభవం చేశారు. అతను గ్రామం విడిచి పారిపోయాడు,

ధర్మాపురం రైతులు తమగ్రామంలోగూడ పోరాట కార్యక్రమాన్ని సాగించారు. రైతులు తాము అడవి కొట్టిన నాటినుండీ సేద్యం చేస్తూవచ్చిన, ఒక చెలక (వరిపొలం) ను ఇటీవలనే, అక్కడి జమీందారు పూసుకూరు రామవరావు అక్రమంగా స్వాధీనం చేసుకున్నాడు. రైతులు ఆ భూమిని తిరిగి స్వాధీనం చేసుకొని, దున్నుతూవుండగా, పోలీసులు, వచ్చి జమీందారు పక్షంవహించి అడ్డగించారు. రైతులువినలేదు. వీరిపైన పోలీసులు దౌర్జన్యంప్రయోగిస్తారేమోనని కడివెండి నుంచి, యువకులదళం ఒకటి వీరికి సహాయంగా వచ్చింది. పోలీసులు ఈ ఐక్యతను చూచి భయపడి పారిపోయినారు.

కొన్ని రోజుల తర్వాత, విసునూరు సబ్ఇన్‌స్పెక్టరు, సుమారు 80 మంది రిజర్వు పోలీసులనుతెచ్చి, జమీందారుకు భూమిని స్వాధీనంచేయ ప్రయత్నించాడు. రైతులు, చుట్టుపట్టు గ్రామ రైతులు సుమారు 800 మంది సహాయంతో, పోలీసులను అడ్డగించారు. అప్పుడు సబ్ఇన్‌స్పెక్టరు, ప్రజలను భయపెట్టించడానికి, పోలీసులను భూమికి ఒక ప్రక్కన పెరేడు చేయించాడు. ప్రజలు, భయపడక మోహన్‌రెడ్డి అనే ఒక 20 సంవత్సరాల యువకుని నాయకత్వాన చేసుకు మరోప్రక్కన వరుసగా నిలుచొని, పోలీసులకు జవాబుగామరొక "పెరేడు" చేశారు. దీనితో పోలీసులు హడలిపోయి, భూమిని ఎవ్వరూదున్నకుండా, పుండేలాగు చూస్తున్నారు.

అప్పుడు ఇరు పక్షాలు వెనకకుతగ్గాయి. తర్వాత ఆ ప్రదేశాన 145 వ సెక్షన్, (బ్రిటిషు ఇండియాలో 144 వ సెక్షన్) నుప్రయోగించారు, రైతులు ధిక్కరించి భూమిలోకి వెళ్ళారు, పోలీసులు ... నరెడ్డితోసహా 40 మందిని అరెస్టుచేసి కేసుపడుపుతున్నారు.

ఇతర గ్రామాలలో

ఈ పోరాటాల ఫలితాలు ఇతరతాలూకాలలోని గ్రామాలలో కూడ రైతులను కదలించాయి. జమీందారుల, పోలీసుల అక్రమాలను లక్ష్యం చేయకుండా, భోనగిరి, సూర్యాపేట, జనగామ తాలూకాలలో, గ్రామాలనుంచి తండోపతండాలుగా ప్రజలు కార్యకర్తల దగ్గరకు వచ్చి సంఘాలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. ఒకగ్రామ ప్రజలు మరొక గ్రామానికివెళ్ళి, చొరవతో సంఘాలు ఏర్పరుస్తున్నారు. ఈ విధంగా సుమారు 20 గ్రామాల ప్రజలు కొత్తగా ఆంధ్రమహాసభలో చేరుతున్నారు. అక్కడి పెత్తందారులు ఏమీ చేసేదిలేక, ప్రజలతో రాజీపడడానికి సిద్ధపడుతున్నారు.

జాతీయవాదులు,ఇత్తెహాదుల్‌వారి విచ్ఛిన్న చర్యలు

ప్రజలపై, జమీందారులు పోలీసులు ఇన్ని అక్రమాలు జరుపుతూవుంటే తెలంగాణా జాతీయవాదులలో ఎవరూ నోరు మెదపడంలేదు. పైగా వారు ఒక కొత్త సిద్ధాంతాన్ని లేవదీశారు. ఇంతవరకు జమీందారులు, ప్రజలపైన దౌర్జన్యాలు చేస్తూవచ్చారట, ఇప్పుడు ప్రజలు జమీందారులపైన దౌర్జన్యం సాగిస్తున్నారట, అందువలన ఇద్దరూ సమానులేనట. ముందుముల నర్సింగరావు ప్రభృతులు మొదటినుంచి ఈ ఉద్యమాన్ని బహిరంగంగా వ్యతిరేకించుతూ, జమీందారులతో సంబంధాలు బలపరచుకుంటూ వచ్చిన సంగతి అందరికీ విశదమే. పోరాటసమయంలో వారి స్థాయిసంఘ కార్యదర్శి వీములపల్లి భాస్కరరావు, రహస్యంగా, దేశముఖు ఏజెంటుల దగ్గరికి వచ్చి 'విచారణ' చేసుకొని వెళ్లాడు. వారి తాలూకా కారదర్శి, ఇరుపక్షాలవారు దౌర్జన్యాన్ని ప్రయోగించారని ప్రకటన చేశాడు. కొమరయ్య తప్పతాగి, దెబ్బలాడి చచ్చాడని దుష్ప్రచారం చేశారు. సూర్యాపేట ఇత్తెహాదుల్ అధ్యక్షుడు, ఒక కరపత్రంలో కొమరయ్య స్వార్థం కొరకు చచ్చాడని, అందువలన అతన్ని గౌరవించడం, ఇస్లాంకు వ్యతిరేకమని ప్రకటించాడు.

ప్రభుత్వపు కొత్త ఎత్తులు

ప్రజల్లో వచ్చిన ఈ నూతన విప్లవ చైతన్యాన్ని ప్రభుత్వం, పట్టణాల్లో హిందూ-ముస్లిం కొట్లాటలద్వారా గ్రామాలలో పోలీసు రాజ్యంద్వారా అణచాలని ప్లానులు వేస్తున్నది. ప్రజలు నిర్మాణయుక్తంగా పోరాటాలలో పాల్గొనీ, ప్రభుత్వపు ఈ ప్లానులను భగ్నం చేయడానికి సిద్ధపడుతున్నారు.

9 వ పేజీ తరువాయి

గోల్డెన్‌రాక్ దురంతాలు

కులతోపాటు పోలీసుల్ని తీసుకుని తిరిగి వచ్చారు. దూరాన్నుంచే రోడ్డుప్రక్క నిలబడివున్న కార్మికుల, విద్యార్థులమీద కాల్పులు ప్రారంభించారు. ఇద్దరికి గుండుదెబ్బలు తగిలి పడిపోయారు. ఒకరు వెంటనే చచ్చిపోయాడు. కార్మికులు యింత ప్రాణాలకి తెగించారు. రోడ్డు ప్రక్కనే ఉన్న కంకరరాళ్ళతో పోలీసులనెదుర్కొన్నారు. యూనియను ఆవరణలోవున్న ప్రజలు పరెగెత్తుకు వచ్చి పడిపోయినవారిని అక్కడినుంచి తీసుకుపోయారు. మిగిలినవారందరినీ ఆవరణలోకి వచ్చెయ్యమన్నారు. జనం రోడ్డువదిలి ఆవరణలోకి వెళ్ళిపోయి గేట్ మూసివేశారు.

మరో జలియన్‌వాలాబాగ్

కార్మికులు రాళ్ళతో ఎదుర్కొనడంతో భయపడి పోలీసులు కాల్చడం ఆపివేశారు. కాని డి. ఎస్. పి. హారిసన్‌కు, డి.వై.ఎస్.పి. శ్రీనివాసన్‌కు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఖాదర్‌కు రక్త దాహం తీరిందికాదు. ఒక కుర్రవాడిని చంపారు. పదిమందిని గాయపరిచారు. ఐనాతృప్తిలేదు. మరల కబురువెళ్ళింది. మరో 5 లారీలనిండుగా నూరుమందికి పైగా పోలీసుల్ని రప్పించారు. యూనియన్ ఆఫీసుగేటుకు యెదురుగా అర్ధచంద్రాకారంగా వారిని నిలబెట్టి మరల కాల్పులు ప్రారంభించారు. వారుకాలుస్తున్నది నిరాయుధులయిన 500 మంది ప్రజలమీద. వారిలో 150 మంది స్త్రీలూ, శిశువులూను: వారికిపారిపోవడానికికూడా దారిలేదు. అహోజ్జున మరియొక జలియన్‌వాలాబాగ్ ప్రదర్శించబడింది, గోల్డెన్‌రాక్‌లో.

ప్రజలంతా ఆవరణలోనున్న 3ఇండ్లలోకి దూరారు. పోలీసులు గేటు విరగకొట్టి లోన ప్రవేశించారు. హారిసన్ వారిని 3 దళాలుగా విభజించి, మూడు యిళ్ళకీ కాపలా పెట్టాడు. వారు గుమ్మాలవద్ద నిలచి లోనికి ఎవ్వరూ పోకుండా బోయనట్లతో సిద్ధంగావున్నారు.

తంగవేలు వీరమరణం

కొద్దిమంది మాత్రం ఎటూ పారిపోడానికి వీలులేక ఆవరణలో చిక్కుపడిపోయారు. వారిపై మలబారు పోలీసులు బాయినెట్లతో వురికారు. తంగవేలు అనే కార్మికుడు తనని పొడుస్తూన్న ఒక పోలీసువానిచేతిలోని బాయినెట్టును లాగివేసి దానిని విరిచివేశాడు. ఇంతలో మరోయిద్దరు అతనిని చెరియొకవైపు నుంచీ పొడిచివేశారు. అతడు నేలకొరిగాడు. ఆసమయంలో పోలీసుల బాయినెట్లకి చనిపోయిన మరొక కార్మికుడు పెద్దవయస్సువాడు. సమ్మె ప్రారంభం అయ్యేనాటికి అతని ఉద్యోగ-రిటైరుకి 39 రోజులు మాత్రమేవుంది. అయినా అతడు జంకలేదు. "ముష్టియేనా ఎత్తుకు బతుకు తామగాని వాసోదరులకు ద్రోహం చెయ్య" నని సమ్మెలో చేరాడు. ఈ వృద్ధుడుకూడా అక్కడేచచ్చిపోయాడు. తంగవేలుకి చనిపోయేముందు స్మృతి వచ్చింది. అతని మొదటి ప్రశ్న నంబియార్ ఎలావున్నాడు? అని "నేనుచచ్చిపోయినా చింతలేదు. అయన్నిచంపనివ్వకండి. పోరాటం సాగించండి" అంటూ తంగవేలు ప్రాణం విడిచాడు.

ఇద్దర్నిచంపి, మిగిలినవారిని బైనట్లతో పొడుస్తూన్నసమయంలో కామ్రేడ్ నంబియార్ హారిసన్‌కు తన అసమ్మతి తెలపడానికి బయటకు వచ్చాడు. వెంటనే హారిసన్ ఆజ్ఞమీద ఆరుగురు మలబారు పోలీసులు ఆయనను చుట్టుముట్టి, తలమీద, మొగంమీద, గుండెలలో, పొట్టలో లాఠీలతో మోదారు నంబియార్ స్మృహ తప్పిపడిపోయాడు. హారిసన్ 'కాల్చెయ్యండి' అని అరిచాడు. కాని అప్పటికే నంబియార్‌కు స్మృహతప్పింది లారీలో వేసి స్టేషనుకు తీసుకుపోయారు. అక్కడకి వెళ్ళాక హారిసన్ స్వయంగా ఆయనమీద కసి తీర్చుకున్నాడు.

వాకిట చిక్కుకున్న కార్మికులను వేటాడాక పోలీసులు ఒక యింట్లో చొరబడ్డారు. లోన 50 మంది కార్మికులు దాగివున్నారు. కాల్చమన్నారా. బయటకి వస్తారాయని బెదిరించారు. కార్మికులు బయటకువస్తూంటే పోలీసులు బైనట్లతో పొడవడం ప్రారంభించారు. కార్మికులు వెంటనే ఎదురు తిరిగి లాఠీలు బైనట్లు లాగుకొని దెబ్బ తీశారు. కొంతమంది పోలీసులకి గాయాలు తగిలినా నిరాయుధులవడంచేత కార్మికులు అందరూ గాయపడి పడిపోయారు. చాలమందికి స్మృతితప్పింది. పడిపోయిన కార్మికులపై పోలీసులు తమ కసి తీర్చుకున్నారు.

ఆఫీసుపై దాడి

తరువాత ఆఫీసుతలుపులు పగులగొట్టి పోలీసులు లోపల జొరబడ్డారు. సమ్మె కమిటీ సమావేశం అందులోనే జరుగుతూంది. స్త్రీపురుషులు మొత్తం 150 మంది వున్నారు లోపల. పోలీసులు పిచ్చికుక్కలమాదిరిగా వారిపై పడ్డారు.

ఆఫీసు కార్యదర్శి ఖానును వలుగురు పోలీసులు పైబడి కొట్టారు. ఆయన 2 చేతులు విరిగిపోయినాయి.

రహీమ్‌ను ముగ్గురుబాదారు. ఆయన స్మృహతప్పి పడివున్న సమయంలో బూటుకాళ్ళతో తొక్కి లారీవరకు నేలమీదనే యీడ్చారు.

పరమేశ్వరన్‌ను స్మృహతప్పేవరకు కొట్టారు. ఎందరో ఆంగ్లో-ఇండియన్ స్త్రీలకి గాయాలు తగిలాయి.

ప్రెస్‌ను ధ్వంసం చేశారు

మరొక పోలీసుదళం ప్రెస్‌వున్న యింట్లోకి చొరబడింది. అక్కడున్న వారందరినీకొట్టాక ప్రెస్‌అంతా ధ్వంసం చేశారు. మైక్, రేడియో, మొదలయిన సున్నితమైన యంత్రాల్ని నేలబెట్టికొట్టి నాశనం చేశారు. బీరువాలు బద్దలుకొట్టి ఫైళ్ళు తీసుకుపోయారు. ఎర్రజెండాలాగివేసి, చింపి తగులబెట్టారు. "కాంగ్రెస్ ప్రభుత్వం వుండగా ఎర్రజెండా ఎందుకురా" అని పోలీసులు అంతసేపూ, ఉన్న కార్మికుల్ని తీవ్రంగా కొడుతూనే వున్నారు. పొడుగుపాటి మెర్క్యూరీలైటును తుపాకులతో కాల్చి ధ్వంసంచేశారు. అక్కడవున్న 30 సైకిళ్ళను క్రిందవేసి పైన లారీలు నడిపించి విరగగొట్టారు.

స్త్రీలమీద, పిల్లలమీద లాఠీచార్జి

అక్కడనుంచి పోలీసుదళం కమ్యూన్‌మీద దాడిచేశారు. తలుపు పగలకొట్టి లోనవున్న స్త్రీలమీద శిశువుల మీద లాఠిచార్జిప్రారంభించారు. కామ్రేడ్ నంబియార్ తల్లి 60 ఏళ్ళ ముదుసలి. ఆమె చేయిమణికట్టు విరిగిపోయింది. నంబియార్ భార్యను స్మృహతప్పేవరకు కొట్టారు. చాలమందికి తీవ్రమైన గాయాలు తగిలాయి. తరువాత వారిదాడి వంటగదిమీద. ఉడుకుతూన్న అన్నం బయటపారపోశారు. సామాన్లు చిందరవందరచేశారు. సరుకులు చిమ్మివేశారు.

పోలీసుల కాల్పులనుంచి, లాఠీ దెబ్బలనుంచి కార్మికులను తప్పించి ప్రజలు దాచారు. కనక సరియైన సంఖ్య ఇంకాబయటకు రాలేదు ఇప్పటికి చనిపోయిన వారిపేర్లు ఇవి.

(1) రాజు : వయస్సు 30 ప్రెస్ పనివాడు ఒక వారంక్రితమే సమ్మెనిధి వసూలు చేస్తూండగా ఈయన భార్యని అరెస్టు చేసి ఒకవారం శిక్షవేశారు. నేడే ఆమె విడుదల అయింది. విడుదల రోజునే భర్తమరణం

(2) రామచంద్రన్ : ఫౌండరీ పనివాడు. వలంటీరుదళంలోనివాడు.

(3) త్యాగరాజన్ : ఎలక్ట్రికల్ పనివాడు. వలంటీరు నాయకుడు.

(4) తంగవేలు : స్టోర్సు పనివాడు. పోలీసులతో వీరోచితంగా పోరాడి బాయినెట్ పోట్లుకు చనిపోయాడు.

ఆ ప్రదేశంలోవున్న 400 మందిని అరెస్టుచేసి స్టేషనుకు తీసుకుపోయారు. కార్మికసంఘం ఆఫీసును నాశనంచేసి మలబారు పోలీసులు స్వాధీనపర్చుకున్నారు.

హారిసన్ రాజ్యమేలుతున్నాడు

నేడు గోల్డెన్‌రాక్‌లో 1500 మందికి పైగా మలబార్ స్పెషల్ పోలీసుల సహాయంతో హారిసన్ పరిపాలన చేస్తున్నాడు. కర్ఫ్యూ ప్రకటించాడు. హింసాకాండ యధేచ్ఛగా సాగిస్తూన్నాడు.

కామ్రేడ్ పిల్లలమర్రి ఈ పోలీసు దురంతాలపై విచారణ జరిగించాలని మద్రాసు అసెంబ్లీలో కోరితే ప్రధాని నిరాకరించారు.

ఆఫీసులు వెంటనే యూనియన్ ప్రతినిధులకు వొప్పజెప్పాలని అఖిలభారత రైల్వేమెన్స్ ఫెడరేషన్ కార్యదర్శి శ్రీ గురుస్వామిగారి కోరికనుకూడా ప్రధాని నిరాకరించారు.

పోలీసు చర్యలను విచారించడానికై గోల్డెన్‌రాక్ వెళ్ళేటందుకై రాష్ట్ర ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ప్రతినిధులకు అనుమతి ఇవ్వలేదు ప్రధాని.

పోలీసు అత్యాచారాలకి అనమ్మతిగా హర్తాళ్ జరపడానికి వ్యతిరేకంగా తిరుచునాపల్లిలోని కాంగ్రెస్ - లీగు నాయకులు సిగ్గువిడచి ప్రచారం చేశారు.

(7 వ పేజీ తరువాయి)

"బస్తా1కి రు 11 లు కనిష్టశిఖరగావుండాలి" అని కంఠంనేని వెంకటసుబ్బయ్యగారు సవరణను ప్రతిపాదించారు. ధరలన్నిటినీ నిలకడ చేయుటకూ, హెచ్చుగాపెరిగిన జీవితావసర వస్తువుల ధరలను తగ్గించుటకు పూనుకొనుటయే అత్యుత్తమ పద్ధతియనీ, అందుచేధాన్యం ధరను రు 12 లకుపెంచనవసరంలేదనీ, పెంచినచో పేదరైతుల కూలీలఖర్చులు పెరిగి నష్టపడటం, ధాన్యం ధరలు పెరిగినందువల్ల ఇతర సరుకుల ధరలామరల పెరిగి ధాన్యం ధరల పెరుగుదల నిరుపయోగమే కాగలదనీ సవరణ ప్రతిపాదకులు వాదించారు.

చర్చ అనంతరం సవరణ నెగ్గింది. సవరించబడిన తీర్మానము ఆమోదింపబడినది.

సూక్ష్మజీవుల కధ

(6 వ పేజీ తరువాయి)

మానిపాట్లు వచ్చి నిద్రరావడంకూడ ఒక రకమైన సూక్ష్మజీవులవల్లనేనని ఈ మధ్యనే శాస్త్రజ్ఞులు చెప్పియున్నారు. కొన్ని సూక్ష్మజీవులకు ఇటుకరాళ్ళను తిని పొడిగా చేసే గుణముంది. రాళ్ళలో ఉండి వాటిని సన్నని మన్నుగా మార్చే మహత్తర గుణంకూడ వీటిల్లో ఉంది.

పంటలకుపకారం

ఈ సూక్ష్మజీవులు రైతులకెంతో ఉపకారం చేస్తాయి. ఒక్క చిక్కుడు మొక్కను నేలనుంచి పైకితీసి చూడండి. దాని వేళ్ళమీద అన్నీ బుడిపెలు కన్పడతాయి. ఈ బుడిపెలలోనే ఈ సూక్ష్మజీవులు గాలిలోవున్న నత్రజనిని తినికొని, నిలువజేసి మొక్కలకు ఆహారంగా యిస్తాయి. నత్రజనిని నేలలోనిలువజేస్తాయి. జనుమును పీకకుండా కోస్తారెందుకు? వాటివ్రేళ్ళలో నత్రజని పోగుజేయబడి వుంటుంది. భూమిని ఆవేళ్ళతో దున్ని, పీరెట్టినపుడు ఆ నత్రజని మరుసటి పంటకు మంచి ఆహారాన్నిస్తుంది. చెట్లకు ముఖ్యంగా నత్రజనిఅవసరం. 15 ఏండ్లు ఈవిధంగా బఠానీలు, చిక్కుడు జనుము (నత్రజనిని నిలువజేసేవి) వరుసగా వేసి, ఆ తరువాత ఆ నేల బలాన్ని కనిపెట్టినట్లయితే, అది 15 ఏండ్లక్రితంకన్న 3 రెట్లు బలంగావుంటుంది. అందుకనే వరి, మొదలగు పంటలమధ్య పిల్లిపెసర, జనుము, పెసర మొదలగు పంటలు పండించుట — పుగాకుకు మంచి వాసన కలుగజేయుటలో నేలలోవున్న సూక్ష్మజీవులు తోడ్పడుతాయి.

లోహాల నిర్మాణం

ఈ జీవులు పారిశ్రామికంగా యినుము, మాంగనీసు మొదలగు లోహ ద్రవ్యమును భూమియందేర్పడుటకు పనిజేయుచున్నవి.

ప్రతి సంవత్సరము భూమిమీద అనేకమైన జంతుజాలములు, పుట్టి పెరిగి చచ్చుచున్నాయిగదా? ఇవి భూమిమీద పెద్దఎత్తున కుప్పలుగా వీటి కుళ్ళుచదార మొందులకు ఏర్పడుటలేదు?

దానికి కారణముంది. ఈ కుళ్ళుచదారాన్ని ఎప్పటికప్పుడు సన్నని పరమాణువులుగా మార్చి, నేలలో కలిసిపోయేటట్లు చేయుచున్నవి. అట్టి పదార్థములు నేలలో యుండుటచేతనే వృక్షములు బ్రతుకుచున్నవి.

ఈ సూక్ష్మజీవులు మన ఆహారములోని కొన్ని పదార్థములు జీర్ణమగుటకు మిక్కిలి ఉపయోగపడుచున్నవి.

రసాయినిక శక్తి

అన్నిటికంటె వింత ఏమనిన ఈ సూక్ష్మజీవులు తమయొక్క రసాయినిక మార్పులవల్ల ఎవరికి తెలియకుండా వేడిని పుట్టిస్తాయి. కాబట్టి ఈ నడమంత్రపు సూక్ష్మజీవులు గడ్డివాములయందు, గడ్డి పరకలను చిన్నచిన్న అణువులుగా మార్చి రసాయినిక మార్పులందు వేడిని పుట్టించి, వాటిని అకస్మాత్తుగా తగులబెట్టే గుణంకూడావుంది. అప్పుడప్పుడు దూది బేళ్ళు ఈవిధంగానే తగులబడిపోతూ వుంటాయి.

కొన్ని కొన్ని చేపలు చీకట్లో మెరుస్తూ వుంటాయి. దీనికి కారణము ఈ సూక్ష్మజీవులవని కొంత అయివుంటుందని శాస్త్రజ్ఞులభిప్రాయం. అల్లే మాంసాన్ని చల్లటి గదిలో 2 రోజులుంచిన తరువాత అది చీకటిలో మెరుస్తుంది.

ఈ సూక్ష్మజీవులు ప్రపంచంలో ప్రతి వస్తువులోను వుండటానికి అవకాశం కల్గించుకుంటూ మనుష్యులకుగాని, జంతువులకుగాని, చెట్లకుగాని-లాభనష్టాలనుచేకూర్చి పెడతాయి. వెన్న, మీగడ, సారాయం తయారుచేయుటలో సువాసనలు; పుగాకు మంచి వాసన-కల్పించుటలో చాలా పనిచేస్తున్నాయి. వెన్న మొదలగునవి బూజపట్టటానికి, కుళ్ళుకంపు కొట్టటానికి పాలువిరగటానికి, కొన్ని కొన్ని పదార్థములకు, సువాసలుగాని, చెడువాసనలుగాని కల్గించుటలో ఇవి చాలా పని చేయుచున్నవి.

కాబట్టి ఈ సూక్ష్మజీవులలో నిజంగా పరమాణువును విడదీసినపుడుకల్గు శక్తియున్నది. వీటిని సరియైన మార్గములో వుంచి మానవులకుపయోగకరంగా చేసికోగలము. కాని, మానవ వినాశనానికి దారితీయుటకు 'పరమాణువు శక్తి'ని బాంబులలో ఇముడ్చుట యెంత బుద్ధిహీనతయో, అల్లే ఈ సూక్ష్మజీవులను హానికరంగా తయారుచేసికొనుట చాల తప్పిదము........

— టి. రామచంద్రరావు.

కంబునాగడా

త్రమ రహస్యాలు తెలిసిపోతున్నాయని, న్యూఢిల్లీ మిలటరీ కేంద్ర కార్యాలయంలో అధికార్లు గాభరా పడుతున్నారు.

డాక్యుమెంట్లలోని రహస్యాలు బైట పడకుండా జాగ్రత వహించాలంటూ మరొక రహస్య సర్క్యులరు పంపారు. అందులో ఏముందో చూడండి.

"ఈమధ్య బొంబాయి, పత్రికలు కొన్ని మన రహస్య "రక్షణ సమాచారాలను" ప్రకటించడం జరిగింది, కమ్యూనిస్టుపార్టీ పత్రిక "పీపుల్సువేజ్" వాటినివరుసగా ప్రకటించింది. మనరహస్యాలు ఇలా బైటపడిపోవడం చాలా ప్రమాదకరమైన విషయమని గుర్తించాలి."

పాపం! ఈ సర్క్యులరు కూడా బైట పడుతుందని తెలియను కాబోలు!

ఈదేశంనుంచి బ్రిటిష్ సైనికులు ఒక్కడు కూడా లేకుండా మూటా ముల్లె కట్టుకుని ఓడలెక్కేవరకూ వారి "రహస్యాలు" బైట పడుతూనే వుంటాయి!

భారత దాసిసత్వాన్ని ఇంకా సాగించడానికి కుట్రలు సాగించినంతకాలమూ తమ "రహస్యాలు" దాగవని ఈ అధికార్లు ఎంత త్వరగా తెలుసుకుంటే అంతమంచిది!!

రంగుభేదం

చింత చచ్చినా పులుపు చావదన్నారు! ఓపక్క తమ కుట్రలు బయటపడిపోతున్నాయని ఏడుస్తూనే మరోపక్క సైనికులలో తెలుపు — నలుపు రంగుభేదం చూపడం మానలేదు.

అగస్టు 27 తేదీని ఢ విమానకేంద్రంలోని రికార్డు ఆఫీసులో పనిచేసె వైమానికులందరినీ ఇనాక్యులేషన్ (కలరా, టైఫాయిడ్ మొదలైన అంటువ్యాధులు రాకుండా ఇంజెక్షను) చేయించుకోడానికి క్యాంపు ఆసుపత్రికి వెళ్ళమని ఆజ్ఞాపించారు. ఆజ్ఞ ప్రకారం 4 వందలమంది భారత వైమానికులు ఆసుపత్రికి వెళ్ళారు

తీరా వెళ్లేసరికి అక్కడ వీరిసంగతి చూచేవారెవరూలేరు. ఒక అరగంటకు పైగా చూచారు. అప్పుడు మెడికల్ అధికార్లవద్దకు వెళ్ళి "ఇంకా ఎంతసేపు వుండాలి బాబూ" అని వైమానికులడిగారు.

దానిమీద ఒక బ్రిటిష్ డాక్టరు చర్రుమని లేచాడు. "బ్రిటిష్ వైమానికులవని ముందు చూడాలనే విషయం మీకు తెలియదా? మాట్లాడకుండా పిలిచేదాకా 'పడివుండండి'" అన్నాడు.

"పోనీ మరొకప్పుడు రమ్మనకూడదా? పనిమానుకుని ఇక్కడ పడివుండమనడం దేనికి?" అని ఒక వైమానికుడు సూచించేసరికి ఆ తెల్లదొర మరీ ఉగ్రుడై పోయాడు.

"అది అర్డరు. నోరుమూసుకొని పడివుండు." అని గద్దించాడు.

భారత వైమానికులు కొంతసేపు పూరుకున్నారు. "అదిఆర్డరే అయితే మాకూ పంచెయ్యాలో తెలుసు. నిరసన తెల్పుతూ ఇళ్ళకువెళ్లి కూర్చుంటాం" అని 4 వందల మందీ వెనక్కు తిరిగి వెళ్లిపోయారు.

దొరలు దిగివాక తప్పలేదు, వీరికోసం ప్రత్యేకంగా 20 తేదీ నిర్ణయించి ఇనాక్యులేషన్ చేయించారు.

ఆకస్మిక ప్రేమ


రాయల్ విమానదళంలో అధికార్లకు, వైమానికుల జ్ఞానాభివృద్ధిమీద ఆకస్మిక ప్రేమ ఉద్భవించింది. అందుకు ఇంగ్లడునుంచి ఉపన్యాసకులను తీసుకువచ్చి ఉపన్యాసాలు ఏర్పాటుచేయాలని నిశ్చయించారు. ఇందులో ఇంకో తమాషా వుంది. ఈ ఉపన్యాసాలు ఇష్టమైనవారే వినాలనే అవకాశం లేదు. ప్రతి వైమానికుడూ నిర్బంధంగా వినితీరాలి!

ఆ ప్లాను ప్రకారమే ఒక ఉపన్యాసం అగస్టు 28 వ మద్రాసు సెంట్ థామస్ మౌంటులో ఏర్పాటుచేయబడింది. ఇంగ్లండు నుంచి వచ్చిన ఎడ్వర్డ్ స్మాంలర్ అనే దొర ఉపన్యాసకుడు. ఆయన "రష్యా విదేశాంగ నీతి" అనే విషయంమీద మాట్లాడాడు. రష్యన్లు స్వార్థపరులనీ, వారిలో ప్రజా స్వాతంత్ర్యంలేదనీ, స్వాతంత్ర్య కాముకులైన మనం అలాంటివి సాగనీయకూడదనీ ఆయన చెక్పారు.

అంతటితో ఆగలేదు ఆ దొర! అమాంతంగా భారత రాజకీయాల్లోకి దూకాడు. బ్రిటిష్‌వాళ్ళు భారతీయులకుచేసిన "ఉపకారా"లన్నీ ఏకరువు పెట్టాడు. బ్రిటన్ ఇండియాకు స్వాతంత్రం ఇచ్చేస్తున్నదన్నాడు. స్పెయిన్ మొదలైన దేశాల ప్రజలవల్ల నెరవేర్చినట్లే భారత దేశీయుల యెడల కూడా బ్రిటన్ తన బాధ్యతను నెరవేరుస్తోందట!

ఈ దొరీ ప్రచారాన్ని చూచి యువక వైమానికులు నవ్వుకున్నారు.

కొత్తగాఏర్పడిన మనకాంగ్రెస్ తాత్కాలిక ప్రభుత్వం ఈ సామ్రాజ్యవాద ప్రచారానికి తొందరగా స్వస్తి చెబుతుందని వారు ఆశిస్తున్నారు!



గ్రంధావలోకనం

తెలుగుపూలు

కవి: నార్ల చిరంజీవి.
వెల 0-3-0.
ప్రచురణకర్తలు : ఆంధ్ర అభ్యుదయ రచయితల సంఘం, బెజవాడ.

ఇంతవరకు, బాల బాలికలకు సులభంగా అభ్యుదయ భావాలను బోధించె పుస్తకాలు తక్కువ. ఆకొరతను ఈ చిన్న పుస్తకం తీరుస్తుంది.

సరళమైన గీతపద్యాలలో, పిల్లలకు దేశాన్ని గూర్చి, జాతీయతను గూర్చి, సమాజ అభ్యుదయాన్నిగూర్చి చక్కగా ఉపదేశించారు కవి. కేవలం పాతకాలం నాటి పాఠ్యపుస్తకాలనే పిల్లల నెత్తిన వేయడంకన్న, ఇలాటి నూతనభావాలను నేర్పడం యెంతో అవసరం. ఇలాగే చిన్న కధలనుకూడ ప్రచురించి బాల సాహిత్యాన్ని పెంపొందించడం అభ్యుదయ రచయితల విధి.

●

ఇది ప్రజాబడ్జటా?

రచన : చలసాని వాసుదేవరావు
వెల : పావలా

మద్రాసు కాంగ్రెసు మంత్రివర్గం తయారు చేసిన 1946—1947 బడ్జెటు ప్రజావసరాలకు తిలోదకాలిచ్చి, పోలీసులకు అదనపు సౌకర్యాల నెలా సమకూరుస్తోందో, అడ్వైజర్ల అడుగుజాడల్లో పోతూ పేదలపై పన్నులభారాన్ని ఎలా విధిస్తోందో యీపుస్తకంలో కామ్రేడ్ వాసుదేవరావుగారు వివరించారు.

ఈనాడు మన రాష్ట్రంలో ప్రజాజీవితం ఎట్టి ఒడుదుడుకుల్లో వుందో చూపిస్తూ, గ్రామోద్ధరణకూ, ప్రజాజీవనాన్ని చక్కబర్చుటకూ కాంగ్రెసు మంత్రివర్గం అవలంబించవలసిన కార్యక్రమ విధానాన్నికూడ యిందులో వాసుదేవరావుగారు చక్కగా వివరించారు.

పేదలపై పన్నుభారం తగ్గించుటకు గాను ఆదాయాన్నిబట్టి పన్ను విధించవలసిన అవసరాన్ని గురించీ, జమీందారీ విధానాన్నిరద్దుపర్చాల్సిన అవశ్యకతనూ, వ్యవసాయాభివృద్ధికి ముఖ్యమైన ప్రాజెక్టుల నిర్మాణాన్ని గురించీ పరిశ్రమల పెంపుదల, విద్యాభివృద్ధి, గ్రామోద్ధరణ మొదలైన వాటిని గురించి ఆచరణ యోగ్యమైన నిర్మాణాత్మకమైన సూచనలు కూడ ఇవ్వబడ్డాయి.

●

దక్షిణాఫ్రికా భారతీయుల పోరాటం

రచయిత : మహీధర రామమోహన్
వెల : నాలుగణాలు

నేడు దక్షిణాఫ్రికాలో తెల్లదొరల ఫాసిస్టు రాజ్యం ఎలాసాగుతూవుందో, యీపుస్తకంలో సూక్ష్మంగా తెలియజేయబడింది. బానిసదేశమైన తమ మాతృదేశంలో బ్రతుకుతెరువులేక దక్షిణాఫ్రికావెళ్ళిన 2½ లక్షల భారతీయులూ దేశీయు-యిన లక్షలాది ఆఫ్రికనులూ, గడుపుతూన్న అవమానకరమైన, దుర్భరమైన జీవితం. అర్థశతాబ్దం క్రిందట ప్రారంభింపబడిన నాటినుండి యిప్పటివరకూ సాగుతూన్న పోరాటాన్ని యీపుస్తకం వివరంగా తెలియజేసింది. మిత్రరాజ్యసమితిలో దక్షిణాఫ్రికాసమస్య చర్చించబడనున్నది. ఆఫ్రికనులుకూడా తెల్లఫాసిజంపై బ్రహ్మాండమైన పోరాటము సాగిస్తూన్నారు. ఈపరిస్థితులలో యీసమస్యను అందరు తెలుసుకోవలసిన అవశ్యకత యెంతైనావుంది. అందుకు యీపుస్తకం బాగా తోడ్పడుతుంది.

దొరకుచోటు—

ప్రజాశక్తి ప్రచురణాలయం
మొగల్‌రాజపురం—బెజవాడ.

సోవియట్ రష్యా ★ ★ ఎప్పుడూ శాంతినే కోరుతోంది

విలేఖరుల ప్రశ్నలకు లండన్‌లోని భారతీయసంస్థ కార్యదర్శి ★ ★ కృష్ణమీనన్ సమాధానాలు

(కృష్ణమీనన్ మొదటినుంచి పక్కా-జాతీయవాది. ఎన్నో సంవత్సరాలనుంచి ఇంగ్లండులోనేఉండి భారతస్వాతంత్ర్యం కోసం తీవ్రమైన ఆందోళనసాగిస్తున్నాడు 'ఇండియా లీగ్' (బ్రిటన్‌లోఉన్న భారతీయులందరికిప్రతినిధిసంస్థ)కికార్యదర్శి జవహర్‌లాల్ నెహ్రూకి పరమ మిత్రుడు. ఇటీవలనే భారత దేశానికివచ్చాడు. ఆగష్టు 9 దినోత్సవ సందర్భంలో కేరళ రాష్ట్ర కాంగ్రెసు కమిటీ ఆధ్వర్యాన కాలికట్‌లో జరిగిన బహిరంగసభలోఉపన్యసించాడు. బహిరంగసభకుపూర్వం పత్రికా విలేఖరుల సమావేశం జరిగింది. ఆ సమావేశంలో జరిగిన ప్రశ్నలు—సమాధానాలు ఈ దిగువ నుదహరిస్తున్నాం:)

"బ్రిటిష్‌సామ్రాజ్యవాదమే మన భారతీయులందరికి ప్రధాన శత్రువు. మన శక్తులన్నిటినీ కేంద్రీకరించి బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ధ్వంసం చేయడానికే వినియోగించాలి. మనలోమనం దెబ్బలాడుకొని అనవసరంగా మన శక్తిని వృధాచేయగూడదు" అని కృష్ణమీనన్ ఉపన్యసించాడు.

రష్యా విదేశాంగనీతి

రష్యా విదేశాంగవిధానాన్ని గురించి ఒక పత్రికావిలేఖరి అడిగిన ప్రశ్నకు కృష్ణమీనన్ ఇలా సమాధానం ఇచ్చాడు:

"శాంతి కాపాడడమే సోవియట్ రష్యా ప్రధానోద్దేశం. ఇందుకోసమే రష్యా తన సర్వశక్తులు వినియోగించి కృషిచేస్తూఉంది. పడమటనుంచి మరో దండయాత్ర జరగడం రష్యా యే మాత్రం సహించదు."

రష్యా కూడా సామ్రాజ్యవాదుల పంథానే అనుసరిస్తుంది అనేవిషయాన్ని కృష్ణమీనన్ తీవ్రంగా ఖండించాడు. బ్రిటిష్ సామ్రాజ్యవాదులే నేడుయుద్ధాన్ని రెచ్చగొడుతున్నారు. గ్రీసు, పాలస్తీనా, ఇండియా, ఇండోనేషియాల నుంచి బ్రిటిష్ ప్రభుత్వం ఇంతవరకు తన సైన్యాల్ని ఉపసంహరించుకోవడానికి బ్రిటిష్ ప్రభువుల సామ్రాజ్య కాంక్షయే ఇందుకు కారణం. భారతీయసైన్యాన్ని ఇరానుకు పంపించడంలో బ్రిటను ఉద్దేశమేమిటి? సామ్రాజ్య కాంక్ష మినహా బ్రిటిష్ ప్రభుత్వానికి మరోదృష్టిలేదు.

నేడురష్యాలోఉన్నది సోషలిస్టు విధానం. సోవియట్ ప్రభుత్వానికి పరదేశాలు అసలు అవసరమేలేదు.

సామ్రాజ్యవాద విధానానికి సోషలిస్టు విధానానికి ఏమీ సంబంధం లేదు. ఈ రెండూ పరస్పర విరుద్ధవిషయాలు. ఎన్నో సంవత్సరాలనుంచి రష్యాప్రజలు తమ రక్తాన్ని ధారవోసి నిర్మించిన ఆ మహత్తర సోషలిస్టు విధానాన్ని రక్షించుకోవడమే రష్యాకు కావలిసింది. కాబట్టి రష్యా ఎప్పుడూశాంతినే అపేక్షిస్తుంది. అందుకోసమే పని చేస్తుంది.

సరిహద్దుల్లో ఇతరదేశా లన్నిటితో సుహృద్భావపూరితములైన సంబంధాల్ని పెట్టుకోవడంకోసం రష్యా యెప్పుడూ ప్రయత్నిస్తూనే ఉంది. ఇరుగు పొరుగు దేశాలు తమతో మైత్రిని పాటించేవిగా ఉండాలని రష్యా ప్రయత్నిస్తూ ఉన్నమాట నిజమే. ఇందులో ఆశ్చర్యమేముంది?

భారత సంస్థానాల్లో కూడా బాధ్యతాయుత ప్రభుత్వాలు ఏర్పడాలని నెహ్రూ ప్రయత్నించడం లేదా?

పర్షియాలో బ్రిటిష్ కుట్ర

"పర్షియాలో రష్యా ఎందుకుజోక్యం కలిగించుకుంది? రష్యాకు కూడా సామ్రాజ్యకాంక్ష ఉంది అని ఇందువల్ల స్పష్టం కావడల్లేదా?" అని ఒక విలేఖరి ప్రశ్నించాడు.

ఇది బ్రిటిష్ సామ్రాజ్యవాదులు చేసే ప్రచారం. ఇండోనేషియాలో ఇంగ్లీషు వాళ్ళు చేసే అమానుషాల్ని గురించి మిత్రరాజ్యసమితిలో రష్యా ఖండించి నప్పుడు ఇందుకు బదులుగా బ్రిటిష్ ప్రభుత్వం రష్యామీద ఈ నేరం ఆరోపించింది. అసలుపర్షియన్ ప్రభుత్వం ఈసమస్యను మిత్రరాజ్యాల సమితిలో తీసుకురాదలచుకోలేదు. పర్షియా ప్రభుత్వంమీద ఇంగ్లీషువాళ్ళకి యీసపాటి ప్రేమ, ఎన్నాళ్ళనుంచి కలిగింది? రష్యామీద పర్షియన్ ప్రభుత్వానికి అసలు సందేహంలేదు. పర్షియా రాయబారి ఫిరోజ్ కూడా బ్రిటిష్ పాలసీని ఖండించి సోవియట్ పాలసీనిబలపరుస్తూన్నాడంటే ఇదంతా బ్రిటిష్ కపట నాటకమే అని స్పష్టంగా తెలియడల్లేదా?

పర్షియానూనె గనుల మీద గుత్తవ్యాపారం చలాయించే ఆంగ్లో-ఇరానియన్ కంపెనీ యజమానులే అసలు నిజమైన సామ్రాజ్యవాదులు. ఈ యధార్థ విషయాన్ని గుర్తించకుండానే ఇండియా పత్రికలుకూడా బ్రిటిష్ ప్రభుత్వం వెనుక తాళం వేస్తున్నాయి.

(మిగతా 13 వ పేజీలో)

సోవియట్ యూనియన్‌తో పోల్చిచూడండి – మనదేశం ఎంత వెనకబడివుందో!

బ్రిటిష్ సామ్రాజ్యవాదుల పరిపాలనలో భారతదేశం ఎలానానాటికి క్షీణించిపోయిందో సోషలిస్టు ప్రభుత్వంలో రష్యా ఏవిధంగా దినదినాభివృద్ధి నందుతూ ఉందో ఈదిగువ నుదహరించిన అంకెల్ని ఒక్కసారిచూస్తే స్పష్టం అవుతుంది.

సోషలిస్టు ప్రభుత్వం రాకపూర్వం జారు చక్రవర్తి పరిపాలనలో రష్యాకూడా - ముఖ్యంగా సెంట్రల్ ఏషియా వగైరా ప్రాంతాలు - నేటి భారతదేశంలాగే ఎంతో వెనకబడిఉండేవి. సోషలిస్టు ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆప్రాంతాలు అపారంగ అభివృద్ధి చెందాయి.

29 సంవత్సరాల పూర్వం భారతదేశంలాగే వెనకబడిఉన్న రష్యానేడు అనేక విషయాల్లో ప్రధాన పారిశ్రామిక దేశాలకంటె కూడా ఎంతో ముందంజ వేసింది. ఇండియా పరిస్థితిమాత్రం 'ఎక్కడ ఉన్నావే గొంగళీ అంటే వేసినచోటనే ఉన్నాను' అన్నట్లు ఉంది. కొన్ని విషయాల్లో ముందంజవేయక పోగా మనదేశ పరిస్థితి నానాటికి తీసికట్టు అయింది

(1) మన పారిశ్రామికాభివద్ధి నానాటికి దిగజారిపోయి, వ్యవసాయంమీదనే ఎక్కువ మంది ఆధారపడవలసి వస్తూఉంది. క్రమక్రమంగా వ్యావసాయికులసంఖ్య ఎలా పెరిగిపోతూ ఉందో చూడండి.

	నూటికి
1891	61.1
1901	66.5
1911	72.2
1921	73

2. శిశుమరణాలు

	ఇండియా	జారిస్టురష్యా	సోవియట్ రష్యా
1890	....	260	....
1895	....	270	....
1905	....	250	....
1915	195	300	....
1920	224	....	224
1930	180	....	120
1935	187	....	77
1940	160	....	58

3. ప్రసూతిసమయంలో చనిపోయేవారి సంఖ్య

	ఇండియా	బొంబాయి	సోవియట్
1931	24.5	8	....
1939	22.5	4.2	1.5
1941	20.0	4.0	....

4. వైద్యకళాశాలలు విద్యార్థులు

ఇండియా	41	12,141
సోవియటు యూనియన్	61	80,000

(సోవియటు యూనియన్ జనాభా ఇండియాలో సగం మాత్రమే)

5. వైద్యశాలల్లో రోగులకు వసతి సౌకర్యాలు (1936)

ఉజ్‌బెక్ సోవియట్‌రాష్ట్రంలో 262 మందికి 1 బెడ్

ఇండియా 4800 మందికి 1 బెడ్

6. వైద్యులు

ఇండియాలో	10000 మందికి	1	వైద్యుడు
కాశ్మీరులో	38000 ,,	1	,,
సోవియట్ యూనియన్‌లో	1500 ,,	1	,,

7. వ్యవసాయాభివృద్ధి

(1911 నుంచి 1937)

	పత్తి	గోధుమ
సోవియట్ టర్క్‌మన్	120% అభివృద్ధి	27% అభివృద్ధి
ఇండియా	7% ,,	5% ,,

8. పారిశ్రామికాభివృద్ధి

	ఇండియా	సోవియట్
1910 -	100	—
1913	—	100
1933	156	800

9. బొగ్గు

పది లక్షల టన్నుల్లో

	ఇండియా	సోవియట్
1913	—	29.0
1914	16.4	—
1937	22.0	128.0

10. విద్యార్థుల సంఖ్య

వెయ్యికి

	1914	1939
టర్క్‌మన్‌స్తాన్	7	117
ఉజ్బెకిస్తాన్	4	188
తజికిస్తాన్	0.4	178
కిర్గీజియా	7	201
కజాక్‌స్తాన్	19	187
ఇండియా	40	31.2

11. సోవియట్ సెంట్రల్ ఏషియాలో చదువుకున్న వారిసంఖ్య

నూటికి

	పురుషులు	స్త్రీలు
1913	1.5	
1926	16.5	7.7
1936	73.3	70.6
1940	81.0	72.0

పై అంకెల్నిబట్టి పరమవృద్ధులు పసిపిల్లలుదప్ప అందరూ చదువుకున్నవారే అని స్పష్టమవుతుంది.

ఇండియాలోచదువుకున్న వారిసంఖ్య

	పురుషులు	స్త్రీలు
1911	6.1	0.6
1921	6.6	0.8
1931	7.1	1.3
1941	10.0	2.0

కాశ్మీర్‌లో చదువుకున్న వారి సంఖ్య

	పురుషులు	స్త్రీలు
1911	1.5	0.09
1921	2.05	0.12
1931	3.1	0.24
1941	3.9	2.7

కాశ్మీరు సోవియట్ సరిహద్దులకు పది మైళ్ళ దూరంలోనేఉంది. దాదాపు సరిహద్దుల్లోనే ఉన్న కాశ్మీరుకు సోవియట్ యూనియన్‌కు విద్యాభివృద్ధిలో ఎంత బ్రహ్మాండమైన వ్యత్యాసం ఉందో ప్రతి ఒకరు గమనించదగిన విషయం.

(ఇండో సోవియట్ జర్నల్‌నుండి)

సోవియట్‌కు వ్యతిరేకంగా మరో ప్రపంచ యుద్ధానికి జర్మనీని వేదికగా చేయాలని చూస్తున్నారు

బైరన్సు ఉపన్యాసంలోని అంతరార్థం

మోహన్ కుమారమంగళం

అమెరికా విదేశాంగమంత్రి జేమ్సు బైరన్సు సెప్టెంబరు 6 వ తేదీన జర్మనీవిషయం అమెరికా అవలంబించే వైఖరిని స్పష్టపరుస్తూ స్టట్‌గార్ట్ (జర్మనీ) లో ఉపన్యసించాడు.

ముఖ్యాంశాలు

ఈ ఉపన్యాసంలోని ముఖ్యాంశాలేమిటి? గత యుద్ధానంతర కాలంలోలాగ అమెరికా యూరప్ వ్యవహారాలలోగాని ప్రపంచ వ్యవహారాల్లోగాని, కలగజేసుకోకుండా దూరంగా కూర్చోదంటూ బైరన్సు ఇలా అన్నాడు.

1. పోట్స్‌డంలో అంగీకరించినట్లు జర్మనీని అంతా ఒకే ఆర్థిక యూనిట్‌గా చేయాలి. ఇది జరక్కపోతే జర్మనీ చాలా నష్టపడుతుంది. ఉత్పత్తిపరిమాణాన్ని అందుచే అమెరికా హెచ్చించ గోరుతోంది.

2. తాత్కాలికంగా ఒక కేంద్రప్రభుత్వం ఏర్పరచాలి. జర్మన్ ఫెడరేషన్‌కు (వివిధ రాష్ట్రాలతోకూడిన) కొత్త రాజ్యాంగచట్టాన్ని ఏర్పరచాలి.

3. జర్మనీయొక్క ముఖ్య పారిశ్రామిక కేంద్రాలయిన రూర్, రైన్‌లాండ్‌లనుజర్మనీ క్రిందనేవుంచాలి.

పోట్స్‌డం ఆశయాలు

అసలు బైరన్సు ఉపన్యాసంలోని అంతరార్థం ఏమిటి? బైరన్సు ఉపన్యాసం, జర్మను ప్రజల ఉద్ధరింపుకు ఉపయోగపడదు. జర్మనీలోని అభివృద్ధినిరోధకశక్తులను బలపరచడానికే ఉపయోగపడుతుంది.

నాజీ జర్మనీ సైనికంగా ఓడింపబడినంతనే పని పూర్తిగాలేదు. రాజకీయ ఆర్థికరంగాలలోకూడ దాని చిహ్నాలు లేకుండా రూపుమాపాలి. పెద్ద పెద్ద జమీందార్ల గుత్త వ్యాపారంచేసే మిల్లు యజమానుల పలుకుబడిని నాశనంచేయాలి. ఇదే పోట్స్‌డంలో అగ్రరాజ్యాల ఉద్-బదిక ఆశయం కూడా. యుద్ధోన్మాదం నిర్మూలించి పోవాలని, ప్రజాతంత్ర ఉద్యమం బలపడాలని, పోట్స్‌డం ఆశయం. అలా జరిగినపుడు సంయుక్త జర్మనీని ఏర్పరచవచ్చు. జర్మనీలో అభివృద్ధి నిరోధక నాజీ శక్తులు నశించాక, మొదట జర్మనీ ఒకే ఆర్థిక యూనిట్‌గా పనిచేయాలని, ఆతర్వాత స్వతంత్రశాంతికాముక రాజ్యంగా జర్మనీ పెంపొందాలని పోట్స్‌డంనిర్ణయం నాజీఅభివృద్ధినిరోధకశక్తులను సమూలంగానాశనంచేయనిపక్షంలోఐక్య స్వతంత్ర జర్మనీ ఏర్పడితేదానిపై పెత్తనం చేసేవాళ్ళు అభివృద్ధినిరోధకులే అవుతారు. వారు తిరిగి ప్రపంచాధిపత్యంకోసం మరో యుద్ధానికి తయారుకాగల్గుతారు.

బైరన్సు తన ఉపన్యాసంలో ఐక్యజర్మనీకి "పోట్స్‌డం నిర్ణయం" అంటూ పదేపదే చెప్పారుగాని నాజీ అభివృద్ధినిరోధకశక్తులను మొదట నాశనం చేయాలనే పోట్స్‌డం కార్యక్రమంమాట ఎత్తలేదు

తూర్పు - పడమట జర్మనీలలో తారతమ్యం

తూర్పున సోవియట్ అధీనంలోవున్న జర్మనీకి, పడమట బ్రిటన్ అమెరికాల అధీనంలోవున్న జర్మనీకి తూర్పుపడమటలకు ఉన్నంత విభేదంవుంది.

బ్రిటన్ అమెరికాలు తమ అధీన జర్మన్ మండలాలలో యుద్ధోన్మాదులయిన జమీందారుల గుత్తవ్యాపారస్థుల కోరలు ఊడబెరుకలేదు.

పెద్ద పెద్ద జమీందారులు, మిల్లుయజమానులు అలాగేఉన్నారు. ఉదాహరణకు 20వేల ఎకరాలుగల కౌంట్ వెన్ ఎర్‌బాక్ వర్‌స్టైనాన్ అనే జమీందారు మునుపటిలాగే హాయిగా కాలక్షేపం చేస్తున్నాడు పెట్టుబడిదారుల విషయం కూడాఇంతే. హిట్లర్ ప్రభుత్వానికి ఒకప్పుడు ఆర్థిక మంత్రిగా పనిచేసిన హూగెన్‌బర్గ్ ఇవాళ బ్రిటిషువారికి దాదాపు ఆర్థిక సలహాదారుడు. జర్మనీ ఉక్కు ఉత్పత్తిలో 100 కి 40 పాళ్ళను గుత్తకొన్న వెరినిగ్టే స్టాల్‌వర్కే అనే వ్యాపారసంస్థ ఇంకా ఉక్కు వ్యాపారసంస్థలు (ఇవికూడా 100 కి 60 వరకు జర్మనీ ఉక్కు ఉత్పత్తిని స్వాధీన పరచుకొన్నాయి.) నేడు బ్రిటన్ అమెరికాల అధీన జర్మనీలో ఇంకా పని చేస్తూనే వున్నాయి.

కాని సోవియటు అధీన జర్మనీలో దీనికి పూర్తిగా వ్యతిరేకంగా జరిగింది

కాని సోవియటు అధీనమండలంలో దీనికి పూర్తిగా భిన్నంగా జరిగింది. యుద్ధకారకులైన జమీందారీ సైన్యాధికారుల వర్గాన్ని - "జంకర్ల"ను - సోవియటు తుడిచిపెట్టింది. 9600 మంది ధనికజంకర్లకుచెందిన 45 లక్షల ఎకరాలభూమిని రైతుల కుటుంబాలకు పంచిపెట్టబడింది, మొత్తం చిన్నాపెద్దలు కలిసి ఈరైతు కుటుంబాలలో 33 లక్షల మంది వున్నారు.

అలాగే, ముఖ్యపరిశ్రమలన్నిటినీ ప్రభుత్వం వశపరచుకొంది. నాజీ జర్మనీ యుద్ధ ఆర్థిక విధానానికి కారకులయిన కోటీశ్వరుల ఆస్తిని లాగివేసింది.

ఆవిధంగా తూర్పు జర్మనీలో యుద్ధోన్మాదుల వెన్నెముక విరగ గొట్టబడింది.

సోవియటు అధీన మండలంలో ఉద్యోగాలనుండి నాజీలను తొలగించారు. కాని పశ్చిమ జర్మనీలో వారింకా ప్రధానమైన వుద్యోగాలను ఆక్రమించుతూనే వున్నారు. ప్రపంచ ట్రేడ్‌యూనియన్ ఫెడరేషన్ ఈవిషయమై ప్రశ్నించారు. దీనికి జవాబు — నాజీలకు అనుభవమూ పరిపాలనా నైపుణ్యమూ ఉన్నాయని సాకు.

కార్మికోద్యమం

సోవియటు, తనఅధీన జర్మనీలో ప్రజాతంత్ర వుద్యమాలకు — కార్మికోద్యమానికి బాగా దోహద మిచ్చింది కాని పశ్చిమ జర్మనీలో, దాని అభివృద్ధిని అరికడుతూ వచ్చాయి బ్రిటన్ అమెరికాలు.

1945 అక్టోబరులోగాని బ్రిటన్ కార్మిక సంఘాలను ఏర్పరచుకోడానికి అనుమతిని ఈయలేదు. జర్మనీ ఓడిపోయిన 9 నెలలకు కూడా ప్రతి పట్టణంలో కార్మికసంఘాలు లేవు. ఒకేఒక కార్మిక పత్రిక హాంబర్గునుండి వెలువడేది. మొత్తం బ్రిటిష్ అధీన మండలంలో కంతటికీ ఇది ఒక్కటే పత్రిక.

అమెరికా అధీన జర్మనీలో వార్టెన్‌బర్గ ప్రాంతంలో 35 కార్మికసంఘాల స్థాపనకు అనుమతి కోరితే 8 కి అనుమతినిచ్చారు. బవేరియాలో 87 కార్మిక సంఘాలకు అనుమతి కోరితే 68 కి ఇచ్చారు.

సోవియటు అధీన జర్మనీలో 30 లక్షల సభ్యత్వంగల కార్మికసంఘా లున్నాయి. పట్టణ, జిల్లా, రాష్ట్ర కార్మిక మహాసభలు అనేకం జరిగాయి. ఫ్యాక్టరీ కమిటీలకు సోవియటు అధీనమండలమంతటా ఎన్నికలు జరిగాయి.

ఇక పశ్చిమ జర్మనీలో కన్సర్వేటివ్ పార్టీలు తలయెత్తాయి. వీటిని నాజీలు ముసుగుగా ఉపయోగించుకుంటున్నారు. కమ్యూనిస్టులకు వ్యతిరేకంగా సోషల్-డెమాక్రేట్లను రెచ్చగొట్టారు. తూర్పు జర్మనీలో సోషలిస్టు-కమ్యూనిస్టు ఐక్యత ఏర్పడి, ఒకే పార్టీగా మారాయి ఇక్కడ ఈ ఐక్య కార్మికవర్గం మంచిబలమైన రాజకీయ శక్తిగా తయారయింది.

ఆర్థిక తారతమ్యాలు

జర్మను ప్రజల ఆర్థిక దురవస్థకు జర్మనీ అంతా ఒకే ఆర్థికయూనిట్‌గా లేకపోవడమే కారణమని బైరన్సు అంటున్నాడు. కాని, బ్రిటన్ - అమెరికా అధీన జర్మనీలలో ఇంకా అధికారంలో వున్న జమీందార్లు, పెట్టుబడిదారులే కారణం. జర్మనీ ఆర్థికంగా కోలుకోకుండా చేస్తున్నది వీరే.

సోవియటును వ్యతిరేకించే "ఈవెనింగ్ స్టాండర్డ్" పత్రిక సైతం ఇలా వ్రాసింది.

"రష్యా అధీన జర్మనీలో ప్రతివాడికి పని బాగా వుంది. పంటలు బాగా వున్నాయి. పట్టణాలు పరిశుభ్రంగా ఉన్నాయి. బ్లాక్ మార్కెట్ లేనేలేదు. ఇతరమండలాలన్నిటికంటె సోవియటు అధీన మండలంలో, ఆహార ఉత్పత్తి, రేషన్లు హెచ్చుగా ఉన్నాయి"

పారిశ్రామికంగా కోలుకోడంలో గూడ సోవియటు అధీన మండలమే, ముందుకు పోతున్న దని "న్యూయార్కు టైమ్సు" వ్రాసింది.

అందుచే సోవియటుకు దాదాపుగా ఆక్రమణ ఖర్చులనేవి లేకుండా పోతున్నాయి. కాని బ్రిటనుకు 104 కోట్ల రూపాయల్ని, అమెరికాకు 60 కోట్ల రూపాయలు సంవత్సరానికి అవుతున్నాయి.

బైరన్సు ఉపన్యాసం ఆంతర్యం

ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని బైరన్సు ఉపన్యాసాన్ని పరిశీలించాలి.

నిజంగా అమెరికా ఉద్దేశం జర్మను ప్రజలను బాగుపరచడమే అయితే, అక్కడ అభివృద్ధి నిరోధక నాజీశక్తులను నాశనంచేసి, ప్రజాతంత్ర ఉద్యమాలకుదోహదంకీయాలి అలా జరిగినప్పుడే జర్మనీని రాజకీయంగా ఆర్థికంగా ఐక్యపరచడం వీలవుతుంది.

కాని బైరన్సు దీనిసంగతి ఎత్తుకోడంలేదు కాబట్టి అతని అసలు ఉద్దేశం ఏమిటో స్పష్టపడుతోంది.

పోట్స్‌డం నిర్ణయాలలోని మొదటికర్తవ్యమైన దీనిని బ్రిటన్ అమెరికాలు అవలంబించే పక్షంలో, సోవియటు జర్మనీని ఐక్యపరచడానికి సిద్ధమవుతుంది.

బైరన్సు ఉపన్యాసమంతటిలోనూ "ఐక్యజర్మనీ" "ఏకజర్మనీ" అంటూఅంటున్నాడు. కాని అతని ఉద్దేశ్యం పశ్చిమ జర్మనీనంతటినీ కల్పడమే. ఈ పరిస్థితులలో అలా కలపడం అంటే, ఈప్రాంతంలో యుద్ధప్రేరేపకులను, పెట్టుబడిదారులను, జమీందార్లను, సోవియట్ యూనియన్ ద్వేషించేవారి నాయకత్వంక్రింద పడమటి జర్మనీని ఉంచడం అన్నమాట.

జర్మనీలో ఉత్పత్తి స్థాయిని పెంచాలని బైరన్సు అంటున్నాడు. కాని, నిజంగా అతను పెంచదలచిన పరిశ్రమలు ఏమిటి? ఇనుము, ఉక్కు పరిశ్రమలను (యుద్ధానికి మూలపరిశ్రమ లివే) పెంచాలని చూస్తున్నాడు. సోవియటు వ్యతిరేక వేదికగా రూర్‌ను తయారుచేయాలని ప్రయత్నించు తున్నాడు.

జర్మనీలో అంతటా దొరికే ఇనుము ఉక్కులో 100 కి 70 పాళ్ళు ఇక్కడే దొరుకుతుంది. ప్రపంచమందలి పెద్ద కోటీశ్వరులకు చెందిన జర్మనీ బొగ్గులో 100 కి 80 పాళ్ళు ఇక్కడే దొరుకుతుంది.

సామ్రాజ్యవాదుల పాతధోరణి

బైరన్సు ఉపన్యాసానికి అంతర్యం ఓడిపోయిన జర్మను సామ్రాజ్యవాదులతోకలిసి అంటే పూర్వం హిట్లరుకు మద్దతునిచ్చిన పారిశ్రామిక నేతలతోను, సైన్యాధికారులతోనుకలిసి, సోవియటు వ్యతిరేక యుద్ధానికి అమెరికా బాహాటంగా సిద్ధ పడుతోందన్న మాట.

ఇది బైరన్సు వుపన్యాసానికి అంతరార్థం జర్మనీని సోవియట్‌కు వ్యతిరేకంగా వేదికగా చేసుకోవాలని ఇదివరలో సామ్రాజ్యవాదులు తలిచే పంథానే బైరన్సుకూడా అవలంబించుతున్నాడు.

(12 వ పేజీ తరువాయి)

సామ్రాజ్యవాదుల ప్రచారానికి లొంగిపోయాయి.

అమూలై గనులు తమ చేతుల్లోనుంచి జారిపోకుండా అట్టిపెట్టుకోడానికి భారత సైన్యాల్ని ప్రభుత్వం ఇరానుకుపంపింది.

బ్రిటిష్ కమ్యూనిస్టుపార్టీ బలం

బ్రిటన్‌కమ్యూనిస్టుపార్టీకి ఎంత పలుకుబడిఉందిఅని ఒకవిలేఖరిప్రశ్నించాడు.

ఇందుకు సమాధానంగా కృష్ణమీనన్ ఇలా చెప్పాడు.

"బ్రిటిష్ కమ్యూనిస్టుపార్టీకి బ్రిటన్‌లో - ముఖ్యంగా పరిశ్రమల్లో చాలా పలుకుబడిఉంది. పార్లమెంటులోఉన్న కమ్యూనిస్టుపార్టీ సభ్యులు ఇద్దరేఅయినా లేబరుపార్టీలో కమ్యూనిస్టు సానుభూతిపరులు చాలామంది ఉన్నారు. భారతస్వాతంత్ర్య విషయంలోను, లేబర్ విదేశాంగనీతిని ఖండించడంలోను అనేకమంది లేబరుపార్టీ సభ్యులు కమ్యూనిస్టుపార్టీతో కలిసి పనిచేస్తున్నారు.

భారత స్వాతంత్ర్య విషయంలో బ్రిటిష్ కమ్యూనిస్టులు తీవ్రంగా కృషిచేస్తున్నారు. ఏ ఒక పార్టీని ఏ ఒక గ్రూపుని కాకుండా మొత్తం భారతజాతీయోద్యమాన్ని పూర్తిగా బలపరుస్తున్నారు.

చైనాలో అమెరికా జోక్యానికి వ్యతిరేకత నానాటికి ఎక్కువ అవుతోంది

చైనా అం[illegible] అమెరికా కల్పించుకుని, కొమింటాంగ్ షా[illegible] ఆయుధాలు సప్లయిచేయడాన్ని చాలమంది చైనా ప్రజలు వ్యతిరేకిస్తున్నారు. కమ్యూనిస్టుల పరిపాలనక్రింద వున్న ప్రాంతా లోనే కాదు. కొమింటాంగ్ ప్రభుత్వంక్రింద వున్న ప్రాంత లోని ప్రజలు, విద్యావంతులుకూడా అమెరికాజోక్యాన్ని నిరసిస్త న్నారు. అమెరికన్ వస్తువులు ఎక్కువగా తెచ్చి [illegible] వల్ల, చిన్న చిన్న పెట్టుబడిదార్లుకూడా అమెరికా పెత్త[illegible] వ్యతిరేకిస్తున్నారు.

లండన్ "మాంచెస్టర్ గార్డియన్" పత్రిక విలేఖరి చైనా ఆర్థిక పరిస్థితులను గురించి కొన్నిసంగతులు బైటపెట్టాడు. ఆగస్టు 11 వ తేదీన అతడిలా వ్రాశాడు.

"అమెరికన్ సరుకు ఎక్కువగా దిగుమతి అవుతుండడంవల్ల షాంఘై లోను, చుట్టుపట్లా దాదాపు 600 చైనా ఫ్యాక్టరీలు పనిలేక మూసివేయవలసి వచ్చింది.

"1936 నాటికి ఇప్పటికీ పోల్చిచూస్తే చైనా ప్రజల జీవిత పరిమాణం 4 వేల 40 రెట్లు పెరిగింది."

కార్మికులలో అసంతృప్తి

ఈపరిస్థితిపై కార్మికులలో తీవ్రఅసంతృప్తివ్యాపిస్తోంది. ఈఅసంతృప్తి ఎంత ఎక్కువగా వుందో తెలుసుకోడానికి, కొమింటాంగ్‌పార్టీ చేతులలోనేవున్న "చైనా లేబర్ అసోసియేషన్" అధ్యక్షుడు, ప్రపంచ ట్రేడ్‌యూనియన్ ఫెడరేషన్ ఉపాధ్యక్షుడు అయిన చు-సు-ఫాన్ అన్న మాటలు చాలు.

ఆగస్టు రెండోవారంలో అతడిలా అన్నాడు.

"కార్మికుల జీవితమే దుర్లభమైపోతూంది. ప్రతిచోటాకార్మికోద్యమంపై దాడిచేయబడుతోంది. దీనికి అనమ్మతి తెల్పడమంటే ఒక పెద్ద ప్రమాదాన్ని ఎదుర్కొన్నంతపని అవుతోంది."

చైనా అంతర్యుద్ధంలో అమెరికా ఆయుధాలు వంపడాన్ని కార్మికులెవరూ సహించరని. అమెరికన్ సైన్యాలు వెంటనే తొలగించవలసిందనికూడాఆయన అన్నారు.

రైతులలో అసంతృప్తి

గ్రామాలలో పరిస్థితి మరీ అధ్వాన్నంగావుంది. కొమింటాంగు పార్టీకి చెందిన పెద్ద పెద్ద భూస్వాములు, ఆఫీసర్ల చేతులలో వున్న గ్రామాలలో లెక్కలేనన్ని రైతులతిరుగుబాట్లు వస్తున్నాయి. ఎక్కువ శిస్తులు, మక్తాలు వసూలుచేయడాన్ని వారు ఎదిరించుతున్నారు.

మేధావులలో అసంతృప్తి

కొమింటాంగు పార్టీ అవలంబించే విధానంపట్ల, అమెరికా జోక్యంపట్ల చాలమంది మధ్యతరగతి మేధావులలోకూడ అసంతృప్తి ఎక్కువగా ఉంది.

ఉదాహరణకు, కొమింటాంగు పార్టీ సభ్యుడూ, చైనా నైరుతి యూనివర్సిటీలో ప్రొఫెసరు, అయిన వాంగ్-సి-జో ఏమన్నాడో చూడండి. కొమింటాంగు ప్రభుత్వమే ఆయనను పీపుల్స్ పొలిటికల్ కౌన్సిల్ అనే సంఘానికి సభ్యుడుగా నియమించిందికూడా. ఏడు వేలమంది విద్యార్థులలో ఉపన్యసిస్తూ వాంగ్-సి-జో ఇలా అన్నాడు.

"చైనాలో అధికారం నేడు వట్టి అభివృద్ధి నిరోధకుల చేతులలో వుంది. స్వార్థపరులు, నీతినియమాలు లేని ఒక ముఠా పెత్తనం చెలాయిస్తోంది. అందుచేతనే చైనాదేశం ఈనా డింతదురవస్థలలో పడివుంది. నైతికంగా చూస్తే కొమింటాంగు ప్రభుత్వం ఒక దొంగల ప్రభుత్వం అని చెప్పాలి దేశాన్ని ప్రేమించే వారెవరూ ఈ సత్యాన్ని చాటడానికి భయపడకూడదు."

ఇలా నిర్భయంగా సత్యాన్ని ప్రకటించుతున్నారని మరో ఇద్దరు ప్రొఫెసర్లను ప్రభుత్వం చంపించింది.

మలయాలోని చైనా ప్రజల నాయకుని అసంతృప్తి

సెప్టెంబరు 10 వ తేదీన మలయాలోని చైనా ప్రజలనాయకుడు టాంగ్-కా-కి. ట్రూమన్‌కు హెచ్చరిక పంపుతూ ఇలా వ్రాశాడు

"చైనాలో 20 ఏళ్ళుగా ఛంగ్-కై-షేక్ ప్రభుత్వంలో లంచగొండి తనం, నిరంకుశత్వం, మోసం ఇవన్నీ కరుడుగట్టిపోయాయి.

"ఛంగ్-కై-షేక్ ప్రభుత్వానికి అమెరికా సాయం చేయడం మానుకోవాలి. చైనాలో అమెరికావిధానం పూర్తిగా మారాలి" అని హెచ్చరించాడు.

కమ్యూనిస్టు ఆక్రమిత ప్రాంతంలో

పోతే, కమ్యూనిస్టు ఆక్రమితప్రాంతములోవున్న పరిస్థితి ఏమిటో కూడ చూద్దాం.

నిజానికి కొమింటాంగ్ ప్రభుత్వం క్రిందవున్న ప్రాంతాలకి దీనికి పోలిక లేదనిచెప్పాలి కమ్యూనిస్టులక్రిందవున్న గ్రామాలలో 13 కోట్ల ప్రజలున్నారు. ఈయుద్ధంవల్ల దెబ్బతిన్న ఆర్థికవిధానాన్ని వారు తొందరగా పునర్నిర్మాణం చేసుకుంటున్నారు. ప్రజలచే ఎన్నుకోబడిన "పీపుల్స్ కౌన్సిల్స్" ఈ పునర్నిర్మాణకార్యక్రమానికి పూనుకొని ఆర్థిక స్థితిని అభివృద్ధిగావించుతున్నాయి.

ప్రాజెక్టులు, రోడ్లు నిర్మిస్తున్నారు

ఈ "పీపుల్స్ కౌన్సిల్" ఆధ్వర్యాన కొన్నివందల మైళ్ళపొడవున కాల్వలు తవ్వారు. ప్రాజెక్టులు నిర్మించి వ్యవసాయాన్ని అభివృద్ధి చేస్తున్నారు. కొత్త రోడ్లు నిర్మిస్తున్నారు. చెడిపోయినరోడ్లు రైలుదారులు బాగుచేయబడుతున్నాయి. గ్రామాలలో చిన్నచిన్న ఫ్యాక్టరీలు, గృహ పరిశ్రమలు కూడ నెలకొల్పబడుతున్నాయి జపాను ఆక్రమణలో వారిచే లాగుకోబడిన ఫ్యాక్టరీలన్నీ ఇప్పుడు తిరిగి వాటి యజమానులకు ఇవ్వబడ్డాయి.

కొత్తపరిశ్రమలకు సబ్సిడీలు

అంతేకాదు. కొత్తగా పరిశ్రమలు పెట్టేవారికి ఈ"పీపుల్సుకౌన్సిల్స్" సబ్సిడీలుకూడా యిచ్చి ప్రోత్సహిస్తున్నాయి వీటిలో కార్మికుల హక్కులు మాత్రము పూర్తిగా రక్షింపబడే గ్యారంటీకూడా చేయబడుతోంది. పరిశ్రమలు నడపడంలో కార్మిక సంఘాలకు ఎక్కువ బాధ్యత యివ్వబడుతోంది.

ఇప్పుడు కమ్యూనిస్టు ఆక్రమిత ప్రాంతంలో కార్మికసంఘాల సభ్యత్వం 13 లక్షలు వుంది.

దీనినిబట్టి అమెరికా ఆర్థిక పెత్తనం సాగుతూన్న, నిరంకుశ ఛంగ్-కై-షేక్ పాలనలోని ప్రాంతాలకు, ప్రజాస్వామ్య సూత్రాలపై, ప్రజలే పరిపాలించుకుంటూన్న కమ్యూనిస్టులక్రింద వున్న ప్రాంతాలకూ గల వ్యత్యాసం బోధపడుతుంది.

అంతర్యుద్ధానికి ఆయుధాలు, సప్లయి చేయడంవల్లనే గాక. అమెరికన్ పెట్టుబడిదార్లు తమ సరకులతో చైనాదేశాన్ని ముంచెత్తుతూండడంవల్లకూడా అక్కడి ఆర్థికవిధానం ఎలా నాశనమైపోతోందో ప్రజాజీవితం ఎంత దుర్భరమౌతుందో మనకి తేటతెల్లమవుతోంది అందుచేత ప్రజానీకంలోను, మేధావులలోను అసంతృప్తి నానాటికి ఎక్కువ అవడంలో ఆశ్చర్యం ఏమీలేదు.

అంతేకాదు - కొమింటాంగ్ పరిపాలనలోవున్న ప్రజల దురవస్థలను చూస్తున్న రెండులక్షల అమెరికన్ నావికులలోకూడా అమెరికాప్రభుత్వ విధానం పట్ల అసంతృప్తి ఎక్కువ అవుతోంది. ఈ విషయం, అమెరికన్ పెద్ద పెట్టుబడిదార్ల పత్రిక అయిన "మాయార్కు టైమ్సు"కూడా అంకీకరించక తప్పలేదు.

ఏజంట్లకు హెచ్చరిక

కాప్రేడ్స్,

ఆగస్టునెల బాకీలు, పాతబాకీలు, డిపాజిట్లు 13 వ తేదీలోగా చెల్లించనియెడల బాకీపడిన ఏజెన్సీలపత్రికలు ఆపుచేయవలసి వస్తుందని తెలియపర్చాం. కొందరు ఏజెంట్లు కోరుటచే పైగడువును, 16వతేదీకి పొడిగించడమైనది. కావున పై తేదీలోగా బాకీలు పంపాలి.

ప్రకాశంగారి సమర్థన

(3 వ పేజీ తరువాయి)

[illegible]. వెల్విరాత్ మరి పదిమందిని వల్లభరావుకి మూడు మైళ్ళ లోపల రాకూడదని పైరా పేట మేజిస్ట్రేటు నిషేధించాడు. [illegible] సెప్టెంబరు 10 వ తేదినుంచి అమలులోకి వస్తుంది.

నిన్నటి రోజున 7 గురు సవివారిని అరెస్టుచేశారు. ఈ సందర్భంలో [illegible] పులు, ఉత్సవాలు చేయరాదని 144 [illegible] ప్రయోగించబడ్డది.

(ఆంధ్రప్రభ – సెప్టెంబరు 13)

అంతే కమ్యూనిస్టులపై నింద [illegible] ప్రారంభమైన పోలీసుదాడి క్రమంగా [illegible] గ్రెసు వాదులు నడుపుతున్న సభావం[illegible] పైకికూడ ప్రాకుతోంది. ఈవిషయాన్ని [illegible] భక్తులు, కాంగ్రెసు ప్రజలు గమనించాలి.

కాంగ్రెసు మంత్రుల పరిపాలన వచ్చి[illegible] 4 నెలలలోనూ వేలకొలది ప్రజల[illegible] కాల్పులు, లాఠీచార్జీలు జరిగాయి. 10 [illegible] నాలు, 2500 పైగా అరెస్టులు జరిగాయి[illegible] సంగతి ఎంతహోరమో ఆలోచించాలి.

కాంగ్రెసు ప్రజల కర్తవ్యం

నేడు జరుగుతున్న పోలీసు దౌర్జన్యాలు, లాఠీచార్జీలు, కాల్పులు, అరెస్టులు కాంగ్రెసు ప్రజలు హర్షించడంలేదు. ఏమంటే బ్రిటిషు సామ్రాజ్యవాదులతో పోరాడిన కాంగ్రెసు వీరసాంప్రదాయాలకే అవి విరుద్ధమైనవి. పోలీసులను సమర్థించుతూ చేసిన ప్రకాశం గారి ఉపన్యాసాలనుకూడ కాంగ్రెసు దేశభక్తులు ఆమోదించరు.

స్వతంత్ర్యంకొరకు కలసి పోరాడేవారంతా కలసి కృషిచేయాలని ప్రజలు కోరుతున్నారు. దేశభక్తులలో చీలిక తేవాలని బ్రిటిషు సామ్రాజ్యవాదులు కోరుతున్నారు. సామ్రాజ్యవాదుల బంటులయిన పోలీసులు 'అన్నం-బట్ట' కావాలని అడుగుతూవున్న ప్రజలపైన లాఠీచార్జీలు, కాల్పులు చేస్తున్నారు. కార్మికుల సమ్మెలకు కమ్యూనిస్టులే కాంగ్రెసు మంత్రివర్గాన్ని [illegible] రెచ్చగొడుతున్నారని [illegible] దుష్ప్రచారం చేస్తున్నారు. ఆ విధంగా కాంగ్రెసు - కమ్యూనిస్టు ప్రజల మధ్య తగవులు పెంచి, బ్రిటిష్ పెత్తనాన్ని కొనసాగించాలని ప్రయత్నించుతున్నారు. ప్రకాశంగారు పోలీసు చర్యలను సమర్థించడం సామ్రాజ్యవాదులవిషబీజానికి దోహదమిస్తుంది.

ఈ సత్యాన్ని గమనించి కాంగ్రెసు ప్రజలంతా పోలీసు దుండగాలను నిరసించాలి. కాంగ్రెసు మంత్రులను పొరపాటు పడకుండా సరిదిద్దాలి. అపుడే ఆంధ్ర ప్రజాజీవితం పెంపొందుతుంది బ్రిటిషుసామ్రాజ్యవాదుల పెత్తనాన్ని తొలగించగలుగుతాము. స్వతంత్ర భారతదేశంలో విశాలాంధ్ర ప్రజారాజ్యాన్ని నిర్మించుకోగలుగుతాము.

పాలస్తీనా సమస్యపై రౌండ్‌టేబుల్‌సభ తతంగం

వెనకటి బ్రిటన్ ఆటలు ఇక సాగవు

పాలస్తీనాసమస్యపై చర్చించడానికంటూ లండన్‌లో ఒక సమావేశాన్ని బ్రిటన్ ఏర్పరచింది. కాని దానికి యూదు ప్రతినిధులు పోలేదు రామని చెప్పారు. పాలస్తీనాను విభజించి, దానిలో యూదు రాజ్యాంగ స్థాపన చర్చకు ప్రాతిపదికగా అంగీకరించితేనే తాము పాల్గొంటామని యూదులన్నారు. అటు పాలస్తీనా అరబ్బులూ పాల్గొనలేదు. ముఫ్తిని ప్రతినిధిగా ఆహ్వానించితేనే తాము పాల్గొంటున్నామని పట్టుపట్టారు. హాజరయిన వల్లా బ్రిటిష్ ప్రభుత్వ అధికారులూ, అరబ్బు లీగ్ (అరబ్బుదేశాలసమితి) సభ్యులూ, సౌదీ అరేబియా, ట్రాన్స్‌జోర్డాన్, సిరియా, లెబనాన్, ఇరాక్, ఈజిప్టు, యేమెన్‌దేశాల ప్రతినిధులు హాజరయ్యారు.

9 వ తేదీన బ్రిటిషు ప్రధాని అట్లీ సమావేశాన్ని ప్రారంభించుతూ, బ్రిటన్ అరబ్బులకెంతో ఉపకారం చేసినట్లు మాట్లాడాడు.

1914—18 నాటి మొదటి ప్రపంచ యుద్ధంలో ఒట్టోమన్ సామ్రాజ్యాన్ని పడగొట్టడం, అరబ్బు జాతీయతను ఉద్ధరించడానికేనని పొగుడుకున్నాడు. గత 25 ఏండ్లనుండి పాలస్తీనాలో తాము అరబ్బు జాతీయ స్థిరత్వద్ధరణకు కృషి చేస్తున్నామని అట్లీ అన్నాడు. కాని, అనేకసార్లు అరబ్బు ఉద్యమాలను రక్తపాతంలో ముంచినసంగతి అరబ్బు ప్రజలు మరచిపోయాననుకొన్నాడు కాబోలు.

తమ చేతిలో కీలుబొమ్మ అయిన ట్రాన్స్‌జోర్డాను మిత్రరాజ్యసమితిలో సభ్యత్వం కోసం [illegible] ఏదో పెద్ద సంగతిలాగ అట్లీ చెప్పాడు. సిరియా లెబనాన్ లకు మిత్రరాజ్య సమితిలో సభ్యత్వానికి బ్రిటన్ కృషి చేసిందని చెప్పుకున్నాడు.

బ్రిటన్ సూచించే ఫెడరల్ స్కీము సవరణలు మార్పులుసూచించుతూ మాట్లాడవచ్చుననిచెప్పి అట్లీ ముగించాడు.

సిరియా ప్రతినిధి జవాబు

అరబ్బుదేశాల తరఫున సిరియా ప్రతినిధి పరిస్‌బే ఎల్‌ఖౌరి 11 వ తేదీన మాట్లాడుతూ అట్లీకి జవాబిచ్చాడు.

"యూదుల సమస్య ప్రపంచ సమస్య. దానిని పరిష్కరించాలంటే ప్రపంచమంతా అందుకు పూనుకోవాలి. పాలస్తీనాకు యూదు సమస్యకు ముడిపెట్టరాదు. పాలస్తీనాలోనే యూదు సమస్యా పరిష్కారానికి మార్గాన్ని వెతకరాదు. యూదుల రాజకీయ ఉద్దేశ్యాలు నెరవేరితే, తమ తమ భూములనుండి బలవంతంగా అరబ్బులు తొలగించబడతారు. వారిస్థానే [illegible] (యూదులు) వచ్చిపడతారు.

"అరబ్బురాజ్యాలన్నీ పాలస్తీనా అరబ్బులకు అండగా నిలుస్తాయి.

"పాలస్తీనా సమస్యను పరిష్కరించడానికి మార్గం ఒక్కటే, అది పాలస్తీనాను అరబ్బుదేశంగా గుర్తించడమే."అని సిరియా ప్రతినిధి ఖౌరి తన ఉపన్యాసం ముగించాడు.

పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ 13వ తేదీన సిరియా ప్రతినిధి ఖౌరి ఇంకా ఇలా అన్నాడు.

"మధ్య అమెరికాలో 5 లక్షలమంది యూదులను సులభంగా ప్రవేశపెట్టవచ్చు.

"పాలస్తీనా స్వాతంత్ర్యానికి తన మాండేట్ పరిపాలనలో బ్రిటన్ ఏమీ చేయలేదు. సిరియా లెబనాన్ లకు ఫ్రాన్సు చేసినసాయైనా [illegible] చేయలేదు." అని ఖౌరి విమర్శించాడు.

"ప్రపంచంలోకల్లా కీలక స్థానంలో ఉన్న 7 కోట్ల అరబ్బులతో బ్రిటన్ స్నేహం కల్గియుండడం మంచిదని" హెచ్చరించాడు

ఒక ప్రక్క లండన్‌లో ఈ సమావేశం జరుగుతోంటే మరొక ప్రక్క పాలస్తీనా యూదులు మునుపటిలాగనే, దౌర్జన్యకృత్యాలు సాగిస్తున్నారు. రైళ్ళను ధ్వంసం చేస్తున్నారు. బ్యాంకులను కొల్లగొడుతున్నారు. బ్రిటిష్ ఉద్యోగుల ప్రాణాలను బలిగొంటున్నారు.

వెనుకటి ఆటలు సాగవు

ఇటీవల "ఎకనమిస్ట్" పత్రిక మొదటి ప్రపంచ యుద్ధానంతరం పడమటి ఆసియా దేశాలలోని వ్యవస్థ మారిపోయిందని దుఃఖిస్తూ ఇలావ్రాసింది.

"1920 ప్రాంతాల బ్రిటన్ పడమటి ఆసియా ఖండంలో నిర్మించిన రాజ్యాలు చాలాకాలం నిలుస్తాయని భావించరాదు. పడమటి ఆసియాపై రష్యా పెత్తనం కోరుతోందని కొందరుచాకచక్యంగాఅనేస్తున్నారు. ఆలా అనేవారికి నిజపరిస్థితులు తెలియవు. పడమటి ఆసియాలో బ్రిటన్‌కన్నా రష్యాయే తక్కువ జోక్యం పెట్టుకొంటున్నది. రాజకీయ చైతన్యమూ, ఉత్సాహమూ, యుద్ధానంతరం యీ దేశాలలో కనపడుతోంది. అరబ్బు దేశాలలో ఆర్థిక, సాంఘిక మార్పులవల్ల ఇదిఏర్పడుతోంది. ఇది అందరినీ ఆశ్చర్యపరుస్తోంది."

అరబ్బు దేశాలలో బ్రిటన్ కుట్రలు

'ఇజ్వెస్టియా' ఖండన

మరోప్రపంచ యుద్ధానికి అరబ్బుదేశాలను ఒక ముఖ్యకేంద్రంగా చేయడానికి బ్రిటన్ సన్నాహాలు చేస్తోందని విమర్శిస్తూ సోవియట్ పత్రిక "ఇజ్వెస్టియా" ఒక వ్యాసం వ్రాసింది.

"బ్రిటన్ మిత్రరాజ్యాలలో మధ్యప్రాచ్య దేశాల స్వాతంత్ర్యాన్ని అపహరించి ఆదేశాలను మరోప్రపంచ యుద్ధానికి వేదికగా చేసుకోవాలని చూస్తోంది

"బ్రిటిష్ సైన్యాలు పాలస్తైయిన్, ఈజిప్టు, ఇరాన్, సిరియా, లెబనాన్, దేశాలలోను, ఇండియాలోను ఇంకా అలాగే వున్నాయి. ఈ సైన్యాలుండడానికి తగిన కారణాలు ఏమీలేవు.

"ముఖ్యంగా అరబ్బు దేశాలలో ఉన్న బ్రిటిష్ సైన్యాల సంఖ్యను ప్రపంచానికి తెలియకుండా రహస్యంగా వుంచుతున్నారు. అరబ్బు దేశాలలో వల అల్లినట్లుగా ఎన్నో విమానాశ్రయాలను నిర్మించుతున్నారు. ఆయా దేశాల సైన్యాలనుకూడా బ్రిటిష్ సైన్యాలకు తాబేదారుగానే ట్రైనింగుయిచ్చి, ఆయుధాలుయిచ్చి తరిఫీదు చేస్తున్నారు."

"బ్రిటిష్‌విదేశాంగమంత్రి బెవిన్ రష్యాకు వ్యతిరేకంగా చర్చిల్, కర్జన్‌లు అవలంబించిన సామ్రాజ్యవాద విధానాన్నే అనుసరిస్తున్నాడు."

మిత్రరాజ్యసమితి కర్తవ్యం

"ఇజ్వెస్టియా" ఇంకా ఇలా వ్రాసింది

"స్వాతంత్ర్య కాముక దేశాల ప్రతిభచే నిర్మింపబడిన మిత్రరాజ్యసమితి ఈ అరబ్బు దేశాల సమస్యను పరిష్కరించాలి.

"ఇది ఒక్క అరబ్బు దేశాలదే కాదు ప్రపంచ ప్రజలందరి వాంఛ.

"అరబ్బు సైన్యాలకు ఆయుధాలివ్వడం యుద్ధానికి తరిఫీదు చేయడం, విమానాశ్రయాలు నిర్మించడం కాదు, ఆ సమస్యను పరిష్కరించే మార్గం.

"బ్రిటన్ చేయవలసినపని అదికాదు. అమెరికా, సోవియట్ మొదలైన దేశాల సహకారంతో అరబ్బుదేశాల ఆర్థిక పరిస్థితిని అభివృద్ధిచేసి, చుట్టుపక్కలవున్న దేశాలతో మైత్రిని పెంపొందింపచేయాలి. దీనికి సమయము ఏమీ మించిపోలేదు. ఈ సమస్యపై అగ్రరాజ్యత్రయం ఒక అంగీకారానికి రావడానికి కావలసినంత అవకాశంవుంది.

"రెండో ప్రపంచ యుద్ధంతో నానాబాధలు పడి వికలమనస్కులైన కోట్లకొలది ప్రజానీకం నేడు, శాంతిని కోరుతోంది. మిత్రరాజ్యసమితిపై పెద్ద ఆశలు పెట్టుకుని వుంది. అందుచే మిత్రరాజ్యసమితి అరబ్బు దేశాల సమస్యను వెంటనే పరిష్కరించి, సుస్థిర ప్రపంచ శాంతికి సోపానాలు నిర్మించాలి."

మరొక యుద్ధం చేయడానికే సోవియటువ్యతిరేకప్రచారం

భద్రతా సంఘంలో మానులిస్కీ

న్యూయార్కు, సెప్టెంబరు, 10

గ్రీకు ఫాసిస్టు ప్రభుత్వ ప్రవర్తన బ్రిటన్ దానికిస్తున్న మద్దతూ శాంతికి భంగకరంగా ఉంటున్నాయని యుక్రైన్ ప్రభుత్వం తెచ్చిన ఫిర్యాదును భద్రతాసంఘ కార్యక్రమంలో చేర్చకుండా చేయడానికి బ్రిటన్ ప్రయత్నిస్తూంది.

నిన్న భద్రతాసంఘ సమావేశంలో, ఈ విషయమై అల్బేనియా అభిప్రాయాన్ని కూడా తీసుకోవాలని ఒక సూచనవచ్చింది. అల్బేనియా ప్రతినిధిని పిలవకూడదని బ్రిటిష్ ప్రతినిధి వాదించాడు. కాని, మిగతా ప్రతినిధులందరూ అనుకూలంగా వోటు చేశారు.

అల్బేనియా తరపున కర్నల్ [illegible] సభలోకివచ్చి, గ్రీకు ప్రభుత్వం అల్బేనియా సరిహద్దు ప్రాంతంలో దురాక్రమణ చర్యలకు పూనుకుంటున్నదనీ, ఈ చర్యలు యుద్ధానికి దారితీయగలవని హెచ్చరించాడు.

ఆస్ట్రేలియా ప్రతినిధి మాట్లాడుతూ యుక్రైన్ ఫిర్యాదుపట్టి ప్రచారంకోసమే చేయబడిందనీ, నిరాధారమైనదనీ వాదించాడు.

అమెరికా ప్రతినిధి జాన్‌సన్, ఆఫిర్యాదును నిరాకరించాలని వాదిస్తూ, గ్రీసులో బ్రిటిష్ సేనలు శాంతిని కాపాడుతున్నాయన్నాడు, గ్రీసు యుద్ధంలో దెబ్బతిని. పస్తులతో మాడిపోతూండటం. అటాంటి దురాక్రమణకు పూనుకుందంటే నమ్మకూడదట.

కమ్యూనిస్టులపై గ్రీకు ఫాసిస్టు ఆరోపణ

ఈవేళ భద్రతా సంఘ సమావేశంలో యుక్రైన్ ప్రతినిధి మాన్విలిస్కీ తనఫిర్యాదును అజెండాలో చేర్చవలసిందని వాదించాడు.

"గ్రీసులో మైనారిటీ జాతులపై హింసాకాండ సాగుతూన్నా, ఇండోనీషియాలో ప్రజలపై విదేశసేనల దురాగతాలు సాగుతూన్నా, దక్షిణాఫ్రికాలో భారతీయులు జాత్యహంకార విధానానికి గురై నానాపాట్లు పడుతున్నా ఆ విషయాన్ని భద్రతా సంఘం ఎదుట పెట్టడం మిత్రరాజ్య సమితి ప్రతి సభ్యుని విధి" అని అన్నారు. గ్రీకు ప్రభుత్వం దేశంలోని అల్బేనియా మొదలైన మైనారిటీ జాతులను హింసిస్తూందన్నారు.

"కాని, గ్రీకు ప్రభుత్వం ఈ నేరాన్ని కమ్యూనిస్టుల నెత్తిన రుద్దబోతూంది. యూరప్‌లో అన్ని దేశాలలోను స్వాతంత్ర్య పోరాటంలో కమ్యూనిస్టులు అగ్రదళంగా పనిచేశారన్నది లోకానికి తెలుసు. అలాంటివారిని బందిపోటు దొంగలనడం ఇక కట్టిపెట్టాలి.

సోవియటుపై బెదరింపు

"ఈ ఫిర్యాదు ప్రచారంకోసం పెట్టిందని ఆస్ట్రేలియా, బ్రిటనుల వాదన, సోవియటు ఏదో అపరాధం చేస్తున్నట్లు చిత్రించడమే ఈ వాదన ఉద్దేశ్యం. యుద్ధానికి పూర్వం ఇలాంటి ప్రచారం చాలా సాగింది, ఇప్పుడూ సాగుతూంది. ఈ ప్రచారం యొక్క అంతరార్థం సోవియటుపై యుద్ధంచేస్తాం సుమా అని బెదరించడమే, ఇలాంటి సోవియటు వ్యతిరేక ప్రచారం ఆయా ప్రభుత్వాల దివాలాకోరుతనానికి నిదర్శనం మాత్రమే. ఇలాంటి ప్రభుత్వాలన్నీ కలిసి. పాసిస్టు శక్తులను పైకి తేవడానికి మరొక మ్యూనిచ్ నాటకం ఆడబోతున్నారు.

"సోవియట్ యూనియన్ ఇరుగు పొరుగు దేశాలతో సత్సంబంధాలు కుదుర్చుకోవడం కూడా వీటికి తప్పుగా కనబడుతూంది.

"పారిసు శాంతి సమావేశం అగ్రరాజ్య నిర్ణయాలను తుచ తప్పకుండా బలపరుస్తున్నది సోవియటు యూనియనే. వాటిని భగ్నం చేయడమే ఆశయంగా పెట్టుకొంది ఆస్ట్రేలియా, అయినప్పటికీ శాంతి సమావేశానికి సోవియటే ఆటంకాలు కల్పిస్తుందంటున్నారు." అని చెప్పి గ్రీకు ప్రభుత్వ దురాగతాలను అరికట్టడానికి వెంటనే తగు చర్యలు తీసుకోవాలని కోరాడు.

మున్సిపల్ వర్కర్ల సమ్మె కేసుల ఉపసంహారణ

బెజవాడ, సెప్టెంబరు 14

మున్సిపల్ కార్మికుల సమ్మెసందర్భంలో [illegible] కేసులలో (1) గుర్రంగోవయ్య మరి [illegible] గల కేసున్నూ (2) కోనపోతరాజు మరి 7 గురి మీద కేసున్నూ, (3) పాదర [illegible] మరి 12 గురిమీదికేసున్నూ (4) [illegible] అప్పలస్వామి మరి 15 మంది మీది కేసున్నూ ఉపసంహరించుకోబడ్డాయి. [illegible] విడుదల చేయబడ్డారు.

పోలీసులు పెట్టిన మరొక 6 కేసులలో [illegible] మాపరించబడెంటు వద్దనుండి అర్డర్లు రావలసివున్న దీ 21—9—46 వ తేదీకి వాయిదా వేశారు.


యీ 6 కేసులలో 45 మంది వున్నారు. వీరందరూకూడా వ్యంత పూచీకత్తులమీద విడుదల చేయబడ్డారు.



మన ప్రధాని దృష్టిలో అంతా కమ్యూనిస్టు మయమే!

అమళ్నేర్ వీరులు

★



గంగాధర విలా

అమళ్నేరు కార్మికసంఘ ఉపాధ్యక్షుడు. పోలీసులచే చంపబడిననాయకులలో ఒకడు.



అమళ్నేరు పోలీసు తుపాకులకు ఎర అయిన మరో కార్మిక వీరుడు.

వీరమాత పార్వతీబాయి




అమళ్నేరు కాల్పులలో ఆమె యిద్దరి కొడుకులలో ఒకడు - శ్రీపతి పాటిల్ - మరణించాడు. మరొకని రెండుకాళ్లు విరిగిపోయాయి.

మరణించిన పాటిల్‌ను గురించి ఆ వీరమాత ఇలా అంది. "శ్రీపత్ ఇకలేడు. ఎర్రజెండాకోసం పనిచేసే యోగం వాడికిలేదు. అయితేనేం, వీరునివలె చచ్చిపోయాడు.



శ్రీపతి పాటిల్

అమళ్నేరు కార్మికసంఘ కార్యదర్శి గత ఎన్నికలలో బొంబాయి శాసనసభకు కమ్యూనిస్టు అభ్యర్థి. ఆగస్టు 27 న సమ్మె సందర్భములో ఇద్దరు పోలీసులు పట్టుకుని నిలబెట్టితే సూపర్నెంటు దేశిర్ స్వయంగా కాల్చిచంపాడు.



అమళ్నేరు పోలీసు తుపాకులకు ఎర అయిన మరో కార్మిక వీరుడు.

Edited, Printed & Published by Katragadda Rajagopalarao at the Prajasakti Press, Moghalarajapuram, Bezwada.

END OF ISSUE